సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com
సంపుటి 17 | సంచిక 207
బుధవారం | 26 జూన్ 2024 | విజయవాడ
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం బహుళ పంచమి రా.10.59, ధనిష్ట సా.3.34, వర్జ్యం రా.10.20 నుంచి 11.50 వరకు
రాహుకాలం మ.12.30 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.34 నుంచి 12.24 వరకు

## స్పీకర్ ఎన్నికలో ఎన్డీఏకు వైసీపీ జై


2 లో

● లోక్‌సభ స్పీకర్ ఎన్నికల వేళ జాతీయ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు ● తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని వైసీపీని కోరిన బీజేపీ ● సానుకూలంగా స్పందించింది వైసీపీ

## స్పీకర్ పదవికి తప్పని పోరు


6 లో

● ఎన్డీయే, విపక్ష ఇండియా కూటమి మధ్య కుదరని ఏకాభిప్రాయం ● ఓం బిర్లాతో మరోసారి స్పీకర్‌గా నామినేషన్ ● తన అభ్యర్థిగా రంగంలోకి కాంగ్రెస్ ఎంపీ కొడికున్నిల్ సురేష్‌ను దించిన ఇండియా ● కూటమి ఏకపక్షంగా ఎంపిక చేసిందని తృణమూల్ కాంగ్రెస్ అలక

సూర్య వెబ్‌సైట్


సూర్య ఈ - పేపర్

## నేడు రాజ్యాంగంపై
# ప్రేమ నాటకాలు



● నాడు ఎమర్జెన్సీ విధించినదెవ్వరు ● కాంగ్రెస్‌పై ప్రధాని మోడీ మరోసారి మండిపాటు ● ఎక్స్ వేదికగా మోడీ సుదీర్ఘ పోస్ట్‌లు ● కాంగ్రెస్ ప్రజాస్వామ్య విధానాలను విస్మరించి దేశం మొత్తాన్ని జైల్లో పెట్టింది

*దేశంలో అత్యయిక స్థితి ఏర్పడి మంగళవారం నాటికి 49 ఏళ్లు పూర్తయి 50వ ఏడాదిలోకి అడుగుపెడుతున్నాం. ఈసందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎక్స్ వేదికగా సుదీర్ఘ పోస్ట్‌లు పెట్టారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు భాజపా ప్రయత్నిస్తోందంటూ కాంగ్రెస్ చేస్తోన్న ఆరోపణలకు ప్రధాని గట్టిగా బదులిచ్చారు.*


2 లో

## అసాంఘిక శక్తులను
# ఉపేక్షించను

● రౌడీయిజం చేస్తే అదే వాళ్లకు ఆఖరి రోజు ● కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన ● జగన్ పాలన ప్రజలకు ఓ పీడకల ● అభివృద్ధిలో ఏపీని పరుగులు పెట్టించాలి ● ఎన్టీఆర్ మెమోరియల్ వద్ద భారీ బహిరంగ సభలో ఏపీ సీఎం

## క్రికెటర్ హనుమ విహారికి
# నారా లోకేష్ అండ

● విహారీ తిరిగొచ్చేయ్... నీకు మా పూర్తి సహకారం ఉంటుంది ● మంత్రి నారా లోకేశ్‌ను కలిసిన టీమిండియా క్రికెటర్ హనుమ విహారి ● లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలిపిన విహారి ● విహారితో భేటీ సంతోషం కలిగించిందన్న మంత్రి లోకేశ్ ● గత ప్రభుత్వ హయాంలో అతడు రాజకీయ దౌర్జన్యానికి గురయ్యాడని వెల్లడి ● విహారి తిరిగి ఆంధ్రాకు వచ్చేయాలని లోకేశ్ సూచన


2 లో

టీమిండియా క్రికెటర్ హనుమ విహారి నేడు ఏపీ మంత్రి నారా లోకేశ్ ను మర్యాదపూర్వకంగా కలిశాడు. పుష్పగుచ్ఛం అందించి మంత్రి లోకేశ్ కు శుభాకాంక్షలు తెలియజేశాడు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందించారు. ఇవాళ భారత క్రికెటర్ హనుమ విహారిని కలవడం సంతోషం కలిగించింది. అతడు రాజకీయ దౌర్జన్యం బారినపడిన వ్యక్తి. గత ప్రభుత్వ హయాంలో వేధింపుల కారణంగా ఆంధ్రా క్రికెట్ ను వదిలి వెళ్లే పరిస్థితులు సృష్టించడం సిగ్గుచేటు. ఆంధ్రప్రదేశ్ కు తిరిగి రావాలని, మరోసారి తెలుగు ప్రజలు గర్వించేలా క్రికెట్లో రాణించాలని నేను హనుమ విహారిని కోరాను. అతడికి మా సంపూర్ణ సహకారం ఉంటుంది అని నారా లోకేశ్ పేర్కొన్నారు.

## ఏపీ టెట్ - 2024 ఫలితాలు విడుదల


2 లో

● మొత్తంగా 58.4 శాతం మంది అభ్యర్థుల ఉత్తీర్ణత ● డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజ్ ● బీఈడీ.. డీఈడీ పూర్తి చేసినవారికి త్వరలో మరోసారి టెట్

## కేంద్రమంత్రి జేపీ నడ్డాతో
# సీఎం రేవంత్ భేటీ

● జాతీయ ఆరోగ్య మిషన్ 2023-24 మూడు.. నాలుగు త్రైమాసికాల నిధులు ● రూ. 323.73 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి ● కేంద్రం నుంచి రావల్సిన నిధులు రాక పోవటంతో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం

కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్హెచ్ఎం) 2023-24 మూడు, నాలుగు త్రైమాసికాల నిధులు రూ.323.73 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా.. ఎన్హెచ్ఎంలో 2024-25 మొదటి త్రైమాసిక గ్రాంట్ రూ.231.40 కోట్లు మంజురు చేయాలని కోరారు.


6 లో

## అంతా ఇంతే!




మరో పది మందిని గెలిపించుకుంటే లేఖల బాధ తప్పేది సార్

## కాలువల శివారు ప్రతి ఎకరానికి నీరందాలి



● రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ● రైతాంగానికి మేలు జరిగేలా అత్యవసర పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టండి ● గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం ● జలవనరుల శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం

వివరాలు-3లో

## విప్లవాత్మక మార్పులు
# తీసుకొచ్చేలా పని చేస్తా

● గత ప్రభుత్వంలో నాశనం అయిన వ్యవస్థలను గాడిలో పెట్టేలా కలిసికట్టుగా పని చేద్దాం ● ఉద్యోగులను చిన్నచూపు చూడను.. వారి నా కుటుంబ సభ్యులుగా పరిగణిస్తాను ● పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులతో సమావేశం అయిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

జాతి మొత్తం ఆంధ్ర ప్రదేశ్ వైపు తిరిగి చూసేంత అద్భుతంగా రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేద్దాం... దీనికి నేను కంకణబద్ధుడినై పని చేస్తాను. నా ఒక్కడి వల్లనే ఈ మహా క్రతువు పూర్తి కాదు.


3 లో

## చేతిలో రాజ్యాంగ ప్రతితో
# రాహుల్ ఎంపీగా ప్రమాణం



● లోక్ సభకు వచ్చిన సోనియా, ప్రియాంకగాంధీ ● ప్రమాణం చివరలో జైహింద్, జై సంవిధాన్ అని రాహుల్ గాంధీ నినాదాలు ● వయనాడ్ స్థానానికి రాహుల్ రాజీనామాను ఆమోదించిన స్పీకర్

వివరాలు-6లో



# కాంగ్రెస్‌లో వైసీపీ విలీనానికి జగన్ చర్చలు

అమరావతి : వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి బెంగళూరు వెళ్లింది ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తో చర్చలకు అని బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అనపర్తిలో మీడియాతో మాట్లాడిన ఆయన .. ప్రజలు ప్రతిపక్ష నేత హోదా కూడా ఇవ్వకుండా ఓడించడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆయన తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు డీకే శివకుమార్ తో చర్చలు జరిపినట్లుగా సమాచారం ఉందన్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి పులివెందుల వెళ్లారు. అక్కడ రెండు రోజులు ఉన్న తరవాత బెంగళూరు చేరుకున్నారు. ప్రస్తుతానికి ఆయన అక్కడే ఉంటారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. మళ్లీ అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పుడు ఏపీకి వచ్చే అవకాశం ఉంది. అయితే ఆయనకు ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే వస్తారని లేకపోతే రారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఒక వేళ అసెంబ్లీకి రాకూడదని నిర్ణయం తీసుకుంటే ఆయన బెంగళూరులోనే ఉండిపోయే అవకాశం ఉంది. అయితే కాంగ్రెస్ తో విలీనానికి చర్చలు అన్నది మాత్రం రాజకీయవర్గాల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చిన సొంత పార్టీ పెట్టుకున్న తర్వాత ఆయన ఇప్పటి వరకూ కాంగ్రెస్ గురించి ఎప్పుడూ సానుకూలంగా మాట్లాడలేదు. పైగా రాహుల్ గాంధీపై పలుమార్లు విమర్శలు చేశారు కూడా. ఇటీవల కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికి అంశాల వారీగా మద్దతు ఉంటుందని చెప్పారు. అంతే కానీ ఇండియా కూటమి వైపు వెళ్తున్నామన్న సంకేతాలు కూడా ఇవ్వలేదు. ఇటీవల ఈవీఎంలపై జగన్మోహన్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బ్యాలెట్ తో ఎన్నికలు నిర్వహించాలంటున్నరు. ఇండియా కూటమి డిమాండ్ కూడా ఇదే . దాంతో మెల్లగా ఇండియా కూటమి దారిలోకి జగన్ వెళ్తున్నారన్న చర్చ జరిగింది. కానీ అలాంటిదేమీ లేదని.. తమ పార్టీ ఓటమిపై ఉన్న అనుమానాల్ని మాత్రం వ్యక్తం చేస్తున్నామని అంటున్నారు. వైఎస్ చనిపోయిన తర్వాత రాహుల్ ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని జగన్ ప్రకటించారు.



# అసాంఘిక శక్తులను ఉపేక్షించను

**● రౌడీయిజం చేస్తే అదే వాళ్లకు ఆఖరి రోజు ● కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన ● జగన్ పాలన ప్రజలకు ఓ పీడకల ● అభివృద్ధిలో ఏపీని పరుగులు పెట్టించాలి ● ఎన్టీఆర్ మెమోరియల్ వద్ద భారీ బహిరంగ సభలో ఏపీ సిఎం**



కుప్పం .. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటించారు. ఇక్కడి ఎన్టీఆర్ మెమోరియల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. కుప్పం ప్రజలపై వరాల జల్లు కురిపించారు. కుప్పంను అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తనదని ప్రకటించారు. అదే సమయంలో కుప్పంలో అసాంఘిక శక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని స్పష్టం చేశారు. కుప్పంలో రౌడీయిజానికి స్థానం లేదని ఉద్ఘాటించారు.

నేను 1989లో మొట్టమొదటిసారిగా కుప్పం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశాను. అప్పట్లో పలమనేరు నుంచి కుప్పంకు నేరుగా రోడ్డు ఉండేది. అది కూడా సింగిల్ రోడ్డు. నాడు టెలిఫోన్లు లేవు, కాలేజీలు లేవు. చిత్తూరు జిల్లాలో వెనుకబడిన ప్రాంతం కుప్పం నుంచే పనిచేయాలని అప్పుడే నిర్ణయించుకున్నాను. కుప్పంను నా నియోజకవర్గంగా ఎంపిక చేసుకోవడానికి కారణం ఇదే. ఇక్కడ జరిగిన ప్రతి అభివృద్ధి వెనుక టీడీపీ ఉంది. ఈ అభివృద్ధి పనులన్నీ మీ ఎమ్మెల్యేగా నేనే చేశానని చెప్పుకోవడానికి గర్వపడుతున్నాను.

2019 నుంచి 2024 వరకు సాగిన పాలనను నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. అదొక పీడకల వంటిది. అరాచకం, అప్రజాస్వామ్యం... దౌర్జన్యాలు, రౌడీయిజంతో రెచ్చిపోయారు. నా జోలికే వచ్చారంటే పరిస్థితి ఎలా తయారైందో చూడండి. ఎక్కడో కేజీఎఫ్ అనుకుంటే... అక్కడ బంగారం గనులు వచ్చాయి... కానీ కేజీఎఫ్ ను మరిపించేలా కుప్పంలో గ్రానైట్ దోపిడీ జరిగింది. అప్పుడు నేను మాజీ ముఖ్యమంత్రిగా, విపక్ష నేతగా, ఎమ్మెల్యేగా ఉన్నాను... నాకే దిక్కులేదు. నాడు నేను కుప్పంకు వస్తుంటే జీవో నెం.1 తీసుకువచ్చారు. మనపైనే దాడులు చేసి, మనవాళ్ల మీదనే కేసులు పెట్టారు. ఇవన్నీ నేను మర్చిపోతానా?

జీవితంలో మొట్టమొదటిసారిగా జైలుకు వెళ్లి మనవాళ్లను పరామర్శించే పరిస్థితి వచ్చింది. ఆ తర్వాత నన్ను కూడా జైల్లో పెట్టారు. బాధ, ఆవేదన ఉంది తప్ప, నాకు ఎవరి మీద కోపం లేదు. ప్రజలపై అభిమానం ఉంది. ఇవాళ ఇక్కడున్న ఎన్టీఆర్ విగ్రహం సాక్షిగా చెబుతున్నా... ఎవరైనా కుప్పంలో రౌడీయిజం చేశారంటే అదే వాళ్లకు చివరి రోజు అవుతుంది... జాగ్రత్త. రౌడీయిజం కానీ, గంజాయి కానీ, అక్రమ వ్యాపారాలు కానీ... ఈ ప్రశాంతమైన కుప్పంలో చేయడానికి వీల్లేదు.

రాబోయే ఐదేళ్లకు నా వద్ద స్పష్టమైన ప్రణాళిక ఉంది. సంక్షేమానికి పెద్దపీట వేస్తాం... అభివృద్ధిని పరిగెత్తిస్తాం. అందుకు కుప్పం నియోజకవర్గాన్ని నమూనాగా మార్చుతాం. కుప్పం మున్సిపాలిటీకి రూ.100 కోట్లు ఇస్తామని మొన్న చెప్పాను... ఇప్పుడు చెబుతున్నా... రూ.100 కోట్లు కాదు, ఎంతైనా సరే ఈ కుప్పం మున్సిపాలిటీని ఒక మోడల్ మున్సిపాలిటీగా చేస్తాం.



కుప్పంకు అవుటర్ రింగ్ రోడ్డు వేస్తాం. టౌన్ లో అన్ని రోడ్లు వేస్తాం. కాలనీలో ప్రతి రోడ్డు సిమెంట్ రోడ్డు వేస్తాం. డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తాను... జంక్షన్ లు కూడా ఏర్పాటు చేసి ఒక పరిశుభ్రమైన నగరంగా కుప్పంను మరింత అభివృద్ధి చేసే బాధ్యత నాది. కుప్పం మాత్రమే కాకుండా నియోజకవర్గంలోని నాలుగు మండలాలను అభివృద్ధి చేస్తాను. ఒక్కో మండల కేంద్రానికి రూ.10 కోట్లు తక్కువ కాకుండా ఖర్చు పెట్టి, వాటిని ఆదర్శ పట్టణాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది.

ఇక, మేజర్ పంచాయతీ అయితే రూ.2 కోట్లు, మైనర్ పంచాయతీ అయితే రూ.1 కోటి ఖర్చు పెడతాం. ఆ పని ఈ రోజు నుంచే ప్రారంభం అవుతుందని హామీ ఇస్తున్నా. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా మినరల్ వాటర్ అందిస్తాం. అన్ని గ్రామాలకు రోడ్లు వేయిస్తాం, పొలాలకు కూడా రోడ్లు వేయించే బాధ్యత తీసుకుంటాం.

ఇప్పుడే హంద్రీనీవా కాలువ పరిశీలించాను. నాడు మన నాయకుడు ఎన్టీఆర్ తీసుకువచ్చారు. నేను ఆ రోజు వి.కోట వరకు నీళ్లు తీసుకువచ్చాను. కానీ ఈ వైసీపీ గత ఐదేళ్లలో ఐదు కిలోమీటర్ల మేర కాలువ పనులు చేయగలిగారు. ఆ రోజు హంద్రీనీవా సినిమా సెట్టింగులు వేశారు... అందరూ చూశారు కదా! ట్యాంకర్లతో నీళ్లు తీసుకువచ్చి, ఆ నీళ్లు కాలవలో పోసి ప్రారంభోత్సవం అంటూ హడావుడి చేశారు. ముఖ్యమంత్రి పర్యటన అయిపోగానే, ఆ గేట్లను కూడా తీసుకుపోయారు. ఈ సంవత్సరం హంద్రీనీవా కాలువలో కృష్ణా నది నీళ్లు వస్తాయి. వైసీపీకి కాంట్రాక్టర్లపై ఉండే ప్రేమ రైతులపై లేదు. త్వరలోనే దీనిపై శ్వేతపత్రం విడుదల చేయబోతున్నాం.

ఇక్కడ మంచి వాతావరణం ఉంది. ఇక్కడ పండని పంట లేదు. పట్టు పరిశ్రమ, పండ్లు, వాణిజ్య పంటలకు చిరునామా కుప్పం. ఈ ఏడాది టమాటా పంట వేశారు... మంచి లాభాలు వచ్చాయి. కుప్పం నియోజకవర్గ పరిధిలోని దేవాలయాలను అభివృద్ధి చేస్తాం. కుప్పంకు త్వరలోనే ఎయిర్ పోర్టు వస్తుంది. ఇక్కడ్నించి పంటలను ఎయిర్ కార్గో ద్వారా విదేశాలకు రవాణా చేస్తాం. మున్ముందు కుప్పం రైల్వే జంక్షన్ లా మారే అవకాశం ఉంది. కుప్పంకు ఎలక్ట్రిక్ బస్సులు తీసుకువస్తాం.

ఈ ఎన్నికల్లో వచ్చిన మా అభ్యర్థులకు వచ్చిన మెజారిటీలు చూసి నాకే ఆశ్చర్యం కలిగింది. గాజువాక, భీమిలి, మంగళగిరిలో 90 వేలకు పైగా మెజారిటీ వచ్చింది. వైసీపీ అరాచకాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. వైసీపీ ఉంటే తమకు భవిష్యత్తు ఉండదని ప్రజలు భయపడ్డారు. ఈ ఎన్నికల్లో ఉద్యోగులు, యువత, మహిళలు పూర్తిగా మనవైపే నిలిచారు.

రాబోయే కాలంలో అన్నీ మంచి రోజులే. కానీ సమస్యలు కూడా అనేకం ఉన్నాయి. నేను మోయలేనంత భారం ఉంది. ఖజానా ఖాళీ అయింది... ఎలా పాలన చేస్తారు అంటున్నారు. అయినప్పటికీ నాకు నమ్మకం ఉంది... నాకు మనోధైర్యం ఉంది... ఎన్ని కష్టాలైనా పడతా... ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తా అని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

## డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్
# వారాహి విజయ దీక్ష



అమరావతి : జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నెల 26 నుంచి వారాహి విజయ దీక్ష చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 26 నుంచి 11 రోజుల పాటు వారాహి విజయ దీక్ష చేపట్టనున్నారు. ఈ సమయంలో ఆయన పాలు, పండ్లు, నీరు మాత్రమే తీసుకుంటారని జనసేన పార్టీ వర్గాలు తెలిపాయి. గత ఏడాది జూన్ మాసంలో పవన్ కళ్యాణ్ గారు వారాహి విజయ యాత్ర చేపట్టారు. ఆ యాత్ర సందర్భంలోనూ వారాహి అమ్మవారికి పూజలు నిర్వహించి దీక్ష చేపట్టారు.పవన్ కళ్యాణ్ ఇలాంటి ఆధ్యాత్మిక ప్రయత్నం చేయడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది జూన్ లో వారాహి విజయయాత్రను ప్రారంభించి వారాహి అమ్మవారికి పూజలు, ఆ తర్వాత దీక్ష చేశారు. రాష్ట్ర, ప్రజల సంక్షేమం కోసం అమ్మవారి ఆశీస్సులు పొందేందుకే పవన్ కళ్యాణ్ ఈ దీక్ష చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 26న ప్రారంభమయ్యే దీక్ష 11 రోజుల పాటు కొనసాగుతుందని, ఈ సమయంలో పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.

## మీకు ప్రతిపక్ష హోదా
# లేకుండా చేసింది ప్రజలే



అమరావతి... ఏపీ అసెంబ్లీలో తమకు విపక్ష హోదా ఎందుకివ్వరంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడికి వైసీపీ అధ్యక్షుడు జగన్ లేఖ రాయడం తెలిసిందే. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇచ్చే ఉద్దేశం లేనందువల్లే... ముఖ్యమంత్రి, మంత్రులు ప్రమాణం చేసిన తర్వాత తనతో ప్రమాణం చేయించారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. జగన్ లేఖపై టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న ఘాటుగా స్పందించారు. జగన్ లేఖకు ఓ బహిరంగ లేఖతో బదులిచ్చారు. జగన్ మోహన్ రెడ్డీ... నాడు టీడీపీకి 23 మంది ఎమ్మెల్యేలు ఉంటే... నలుగురిని లాక్కుని, ఇంకో ఇద్దరిని కూడా లాక్కుందాం అని ప్రయత్నించి చంద్రబాబుకు ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేద్దాం అనుకున్నది నువ్వు కాదా? అని బుద్ధా వెంకన్న సూటిగా ప్రశ్నించారు. నువ్వు ఈ లేఖ రాసే ముందు ఓసారి రాజ్యాంగ నిపుణులను కనుక్కోవాల్సింది. ఇంకా నీ పదవీ కాంక్ష తీరలేదా? మీరు... ప్రస్తుత సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, ప్రస్తుత స్పీకర్ అయ్యన్నపాత్రుడు గురించి మాట్లాడలేదా? వాళ్ల గురించి మీరు మాట్లాడిన మాటలు చూస్తే మీకు ప్రతిపక్ష హోదా కాదు కదా... అసెంబ్లీలో కూర్చునే అర్హత కూడా ఉండదు. మీకు ప్రతి పక్ష హోదా లేకుండా చేసింది చంద్రబాబు కాదు... ప్రజలు. ముందు ఈ విషయాన్ని గమనించండి అంటూ బుద్ధా వెంకన్న తన లేఖలో పేర్కొన్నారు.

# గనులు దోచేసిన సజ్జల



అమరావతి : ఏపీలో ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఓటమి చెందిన విషయం తెలిసిందే. నూతనంగా కొలువుదీరిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం వైసీపీకి వరుస షాక్‌లు ఇస్తుంది. ఇప్పటికే అక్రమంగా నిర్మించిన వైసీపీ కార్యాలయాలకు నోటీసులు పంపింది. ఈ క్రమంలో తాజాగా వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పై సీఐడీకి ఫిర్యాదు అందింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దౌర్జన్యం చేసి గనులు దోచేశారని నెల్లూరు జిల్లాకు చెందిన గనుల యజమాని బద్రీనాథ్ సీఐడీ డిఎస్పి కి ఫిర్యాదు చేశారు. సైదాపురం మండలం జోగుపల్లిలో మాకు 240 ఎకరాలు ఉంది. అక్కడ 8 గనులు ఉన్నాయని బద్రీనాథ్ వెల్లడించారు. అయితే గత రెండేళ్లుగా మా గనులను అక్రమంగా దోచుకున్నారని వాపోయారు. దాని విలువ రూ. వేల కోట్లు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే కేసులు పెడతామని బెదిరించారు అని బద్రీనాథ్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# స్పీకర్ ఎన్నికలో ఎన్డీఏకు వైసీపీ జై

**● లోక్‌సభ స్పీకర్ ఎన్నికల వేళ జాతీయ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు ● తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని వైసీపీని కోరిన బీజేపీ ● సానుకూలంగా స్పందించింది వైసీపీ ● వైసీపీ సభ్యుల సపోర్ట్‌తో 297కు పెరిగిన ఎన్డీఏ బలం**



న్యూఢిల్లీ .... లోక్‌సభ స్పీకర్ ఎన్నికల వేళ జాతీయ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి.. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని కోరింది భారతీయ జనతా పార్టీ.. దీనిపై సానుకూలంగా స్పందించింది వైసీపీ.. అయితే, లోక్‌సభ స్పీకర్ ఎన్నికలో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని వైసీపీ నిర్ణయించడం ఆసక్తికరంగా మారింది.. దీంతో, ఎన్డీఏ అభ్యర్థికి మరింత బలం పెరిగింది.. వైసీపీకి లోక్‌సభలో నలుగురు ఎంపీలు ఉన్నారు.. ఎన్డీఏకు ఇప్పటికే 293 సభ్యుల బలం ఉంది.. వైసీపీ సభ్యుల సపోర్ట్‌తో ఎన్డీఏ బలం 297కు పెరిగినట్టు అయ్యింది. కాగా, అటు ఎన్డీఏ.. ఇటు ఇండియా కూటమిలో లేకుండా తటస్థంగా ఉంది వైసీపీ.. ఇప్పుడు స్పీకర్ ఎన్నిక విషయంలో అనూహ్యంగా ఎన్డీఏకు బయటి నుంచే మద్దతు ఇవ్వాలని నిర్ణయించింది..ఈ పరిణామం.. జాతీయ రాజకీయాల్లోనే కాకుండా.. ఆంధ్రప్రదేశ్ పాలిటిక్స్‌లోనూ ఆసక్తికరంగా ఉంది.. ఎన్డీఏ కూటమిలో బీజేపీ బలం 240 స్థానాలు మాత్రమే.. మ్యాజిక్ ఫిగర్ 272కి 32 స్థానాలు తక్కువగా ఉన్నాయి.. దీంతో.. టీడీపీ 16 సీట్లు, జేడీయూ 12 సీట్లు కలుపుకుంటేనే ఎన్డీఏకు మ్యాజిక్ ఫిగర్ దక్కుతుంది. అయితే, స్పీకర్ ఎన్నికల్లో ఇండియా కూటమి ఎత్తుగడలు వేస్తుండడంతో.. అత్యంత అప్రమత్తం అయ్యింది బీజేపీ.. ఎందుకైనా మంచిది అంటూ.. వైసీపీ లాంటి తటస్థ పార్టీల మద్దతు అడుగుతుంది. స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవం చేయాలన్న సాంప్రదాయంలో భాగంగా అన్ని పార్టీల మద్దతు కోరడం ఆనవాయితీ.. ఇందులో భాగంగానే వైసీపీ మద్దతు అడిగింది బీజేపీ.. అయితే, ఎన్డీఏ కూటమిలో టీడీపీ ఉండడంతో.. వైసీపీ మద్దతు ఎవరికి? అనే సస్పెన్స్ కొనసాగింది.. కానీ, ఆ ఉత్కంఠకు తెరదించిన వైసీపీ.. ఎన్డీఏకు మద్దతు ప్రకటించింది.. స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవం కావాలన్న ఉద్దేశంతోనే వైసీపీ మద్దతు ప్రకటించినట్టుగా తెలుస్తోంది. కాగా, రేపు లోక్‌సభ స్పీకర్ ఎన్నిక జరగనున్న విషయం విదితమే.

# మాజీ మంత్రి అనిల్‌పై పోలీసులకు ఫిర్యాదు



నెల్లూరు: వైకాపాకు చెందిన మాజీ మంత్రి అనిల్‌పై ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన స్థలం కబ్జా చేశారని ఆరోపిస్తూ కౌసర్ జాన్ చిన్నబజార్ సీఐకు ఫిర్యాదు అందజేశారు. నెల్లూరు భగత్‌సింగ్ కాలనీలోని తమ స్థలంలో వైకాపా ఆఫీసు కడుతున్నారని అందులో పేర్కొన్నారు. ఈ విషయంలో న్యాయం చేయాలని ఏడాదిగా పోరాటం చేస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. 2002లో తన భర్త కొన్న స్థలంలో 2.8 ఎకరాలు ఆక్రమించారని తెలిపారు. అధికారులు దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఏపీ టెట్ - 2024 ఫలితాలు విడుదల

**● మొత్తంగా 58.4 శాతం మంది అభ్యర్థుల ఉత్తీర్ణత ● డీఎస్సీలో టెట్ మార్క్‌లకు 20 శాతం వెయిటేజ్ ● బీఈడీ.. డీఈడీ పూర్తి చేసినవారికి త్వరలో మరోసారి టెట్**



అమరావతి : ఏపీ టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్)- 2024 ఫలితాలను విడుదల చేశారు.. టెట్-2024లో మొత్తంగా 58.4 శాతం మంది అభ్యర్థుల ఉత్తీర్ణత సాధించారు.. కాగా, డీఎస్సీలో టెట్ మార్క్‌లకు 20 శాతం వెయిటేజ్ కల్పించనున్న విషయం విదితమే.. అయితే, బీఈడీ, డీఈడీ పూర్తి చేసినవారికి త్వరలో మరోసారి టెట్ నిర్వహించేందుకు ఉన్నత విద్యామండలి ఏర్పాట్లు చేస్తోంది.. కాగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో టెట్ షెడ్యూల్ విడుదల చేశారు.. ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించారు. ఫిబ్రవరి 27 నుంచి మార్చి 6 వరకు టెట్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,67,789 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,35,907 మంది పరీక్షలు రాశారు.. అంటే దరఖాస్తు చేసిన వారిలో 88.90 శాతం మంది టెట్ రాశారు.. వారిలో 1,37,904 మంది ఉత్తీర్ణులయ్యారు. అంటే 58.4 శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇక, టెట్ ఫలితాలు మార్చి 14నే విడుదల కావాల్సి ఉన్నా.. అసెంబ్లీ ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడగా.. ఇప్పుడు ఎన్నికలు పూర్తి కావడం.. కొత్త ప్రభుత్వం కూడా ఏర్పాటు కావడంతో.. ఫలితాలు విడుదల చేశారు.. టెట్-2024 ఫలితాలను పూర్తిస్థాయిలో పరిశీలిస్తే.. పేపర్ 1(ఏ) ఎస్జీటీ రెగ్యులర్ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నవారి సంఖ్య 1,13,296గా ఉంటే.. వారిలో 78,142మంది అంటే 66.32 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఇక, పేపర్ 1(బి) ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షకు 1700 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 790 మంది.. 46.47శాతం ఉత్తీర్ణత సాధించారు. పేపర్ 2(ఏ) స్కూల్ అసిస్టెంట్ రెగ్యులర్ పరీక్షలకు 1,19,500 దరఖాస్తు చేసుకుంటే.. వారిలో 60,846 మంది..

60.93 శాతం అర్హత పొందారు.. పేపర్ 2(బి) స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షకు 1,411మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,125 మంది.. 79.73 శాతం అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. మొత్తంగా పరీక్షలకు హాజరైన వారిలో 58.4 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించారు.. ఇక, ఏపీలో కూటమి ప్రభుత్వం.. ఎన్నికల్లో డీఎస్సీపై హామీ ఇచ్చింది..

అదే విధంగా.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజే.. మెగా డీఎస్సీ నిర్వహణ ఫైల్‌పై సీఎం చంద్రబాబు సంతకం చేశారు..

అంతేకాదు.. తాజాగా జరిగిన కేబినెట్ సమావేశంలోనూ మెగా డీఎస్సీ నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ లభించింది.. దీంతో.. ఇప్పుడు టెట్‌లో అర్హత సాధించినవారు డీఎస్సీ రాసుకునే వీలు కలుగుతుంది.

## ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిలప్రియ
# సన్నిహితురాలు శ్రీదేవి హత్య



నంద్యాల: ఆళ్లగడ్డలో టీడీపీ నేత అట్ల భాస్కర్ రెడ్డి భార్య శ్రీదేవి హత్య గుర్తుతెలియని దుండగులు హత్య చేశారు. కళ్లల్లో కారం చల్లి మరీ బండరాళ్లతో మోది చంపారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎమ్మెల్యే అఖిల ప్రియ కు శ్రీదేవి సన్నిహితురాలు. తాజాగా జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సైతం అఖిల ప్రియకు మద్దతుగా భార్యభర్తలు ప్రచారం చేశారు. పలు కార్యక్రమంలో పాల్గొని అఖిలప్రియకు ఆమె తోడుగా నిలిచారు. శ్రీదేవి హత్యతో ఆళ్లగడ్డలో టెన్షన్ వాతావరణం నెలకొంది. అల్లర్లు చెలరేగే అవకాశం ఉండడంతో పోలీసులు భారీగా మోహరిస్తున్నారు. రాజకీయ కక్షల నేపథ్యంలో హత్య జరిగిందా లేక మరేదైనా కారణమా తెలియాల్సి ఉంది.

# క్రికెటర్ హనుమ విహారికి నారా లోకేష్ అండ

అమరావతి మితిమీరిన రాజకీయ జోక్యం కారణంగా అవమానకర రీతిలో ఆంధ్రా క్రికెట్ జట్టు కెప్టెన్సీని వదులుకున్న టీమిండియా స్టార్ క్రికెటర్, తెలుగు తేజం హనుమ విహారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విశేష గౌరవంతో తిరిగి స్వాగతం పలుకుతోందని ఏపీ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. మంగళవారం నారాలోకేష్‌తో హనుమ విహారీ భేటీ అయ్యారు.క్రీడల్లో రాజకీయ జోక్యం ఉండకూడదు అనే ప్రాథమిక సూత్రాన్ని కూడా మర్చిపోయి ప్రవర్తించిన వారిని ప్రజలు తిరస్కరించారని, ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో నిందితుడైన పి.శరత్ చంద్రారెడ్డిని ఏపీ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియమించుకోవడంతో గత ప్రభుత్వం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ లో రాజకీయ క్రీడ మొదలుపెట్టిందని లోకేష్ అన్నారు.

తమ పార్టీ నాయకుడి కుమారుడు, జట్టులో 17వ ఆటగాడు అయిన కుంట్రపాకం పృథ్వీరాజ్‌ను ప్రోత్సహించినందుకు అసమాన ప్రతిభాపాటవాలు ఉన్న హనుమ విహారి లాంటి క్రికెటర్ ను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తీవ్రంగా వేధించింది, అవమానించిందని ఆరోపించారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రవర్తించిన తీరుతో విసిగిపోయిన హనుమ విహారి కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడని, ఆ విషయం తెలిసిన వెంటనే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు, జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు, తాను స్పందించి, హనుమ విహారికి అండగా ఉన్నామని లోకేష్ గుర్తు చేశారు. క్రికెట్ అభిమానులు ఎందరో హనుమ విహారికి సంఘీభావం తెలిపారని, హనుమ విహారి తన క్రికెట్ అనుభవాన్ని ఇతరులకు నేర్పేందుకు కూడా ఆనాటి వ్యవస్థ అడ్డుపడిందన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల క్రికెట్ జట్టుకు నేతృత్వం వహించేలా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు నిరాకరించారని, రాష్ట్రంలో కూటమి ప్రభంజనం చూసిన తర్వాతే హనుమ విహారికి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చారంటే ఏ స్థాయిలో కక్షపూరితంగా వ్యవహరించారో అర్థం చేసుకోవచ్చన్నారు. రాజకీయాలకు అతీతంగా క్రీడలను ప్రోత్సహించడంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ముందుంటుందని, అన్ని ఆటల్లో క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటాం. క్రికెటర్ హనుమ విహారికి పూర్తి న్యాయం చేసేందుకు మాట ఇచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అందుకు సిద్ధంగా ఉందని నారా లోకేష్ ప్రకటించారు. గతంలో రాజకీయాలకు బలయ్యానని,



వైసీపీ ప్రభుత్వం, ఏపీ క్రికెట్ అసోసియేషన్ ఒత్తిడి చేసి కెప్టెన్ గా రాజీనామా చేయించారని హనుమ విహారి తెలిపారు. మంత్రి లోకేశ్ తనను తిరిగి ఏపీకి రావాలని ఆహ్వానించారనపి క్రికెటర్ హనుమ విహారి చెప్పారు.

## అన్నదాత సుఖీభవగా
# వైఎస్సార్ రైతు భరోసా

అమరావతి: ఎన్టీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు పథకాలకు మార్పులు చేస్తోంది. తాజాగా వైఎస్సార్ రైతు భరోసా పథకం పేరును.. అన్నదాత సుఖీభవ గా మార్చింది. దానికి అనుగుణంగా వెబ్ సైట్‌లో మార్పులు చేపట్టింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అన్నదాత సుఖీభవ పథకం కింద ఇప్పుడు 20,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో కేంద్రం వాటా రూ. 6000 , రూ.14,000 రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందజేస్తుంది. అయితే గత ప్రభుత్వం రైతు భరోసా పేరుతో 13,500 రూపాయల ఆర్థిక సాయం ఇస్తుంది. అందులో కేంద్రం వాటా రూ. 6000 , రూ. 7,500ను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుంది.

# 27న కానూరులో ఈనాడు గ్రూపు సంస్థల అధినేత దివంగత రామోజీరావు సంస్మరణ సభ

27న కానూరులో ఈనాడు గ్రూపు సంస్థల అధినేత దివంగత రామోజీరావు సంస్మరణ సభ అమరావతి,25 జూన్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 27వ తేది గురువారం సాయంత్రం 4గం.ల నుండి రాత్రి 7గం.ల వరకు విజయవాడ సమీపంలోని కానూరు 100 అడుగుల రోడ్డు వద్ద గల ప్రాంతంలో ఈనాడు గ్రూపు సంస్థ అధినేత దివంగత రామోజీరావు సంస్మరణ సభ జరగనుంది. ఈ సంస్మరణ సభ ఏర్పాట్లపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ,ఎక్సైజ్ శాఖామాత్యులు కొల్లు రవీంద్ర,రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖామాత్యులు కె.పార్థసారథి,రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు తోకూడిన మంత్రుల బృందం అధికారులతో సమీక్షించింది. ఈసందర్భంగా వివిధ శాఖల వారీగా చేపడుతున్న ఏర్పాట్లను మంత్రుల బృందం సమీక్షించింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు సహా పలువురు మంత్రివర్గ సభ్యులు,కేంద్ర మంత్రులు,ఇతర ప్రజా ప్రతినిధులు,సినీ,పత్రికా,మీడియా,వ్యాపార,వాణిజ్య, రచయితలు సహా పలు రంగాలకు చెందిన ప్రముఖులు సుమారు 7వేల మందికి పైగా ఈసంస్మరణ సభకు హాజరు కానున్న నేపధ్యంలో ఈకార్యక్రమాన్నివిజయ వంతం చేసేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని మంత్రుల బృందం అధికారులను ఆదేశించింది. ఈ సమావేశంలో కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ,ఎన్టిఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ జి.సంపత్ కుమార్ ఈసంస్మరణ సభకు సంబంధించి చేస్తున్నపలు ఏర్పాట్లను మంత్రులకు వివరించారు. ముఖ్యంగా ప్రధాన వేదిక,దాని ప్రాంగణంలో చేస్తున్న ఏర్పాట్లను,హాజరు కానున్న ప్రముఖులకు సంబంధించి చేస్తున్నవసతి,రవాణా ఇతర ఏర్పాట్లు తదితర అంశాలపై వివరించారు.దివంగత రామోజీరావు జీవిత చరిత్రకు సంబంధించిన పోటో ఎగ్జిబిషన్ తోపాటు, ఆడియో వీడియో ప్రదర్శన వంటివి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈసమావేశంలో సమాచార శాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత,జాయింట్ డైరెక్టర్లు టి.కస్తూరి భాయి,ఎస్.సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వంపై

## ప్రజలు పెట్టుకున్న

# ఆశలు నెరవేరుస్తాం



**● సంక్షేమానికి పెద్దపీట వేసి.. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం ● కొత్త ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు ఉన్నాయి అయినా రాష్ట్రాన్ని నిలబెడతాం ● ఐదేళ్ల వైసీపీ పాలన ఓ పీడకల ఎక్కడ చూసినా అవినీతే ● వైసీపీ పాలనలో దెబ్బతిన్న రంగాలపై త్వరలో శ్వేతపత్రం విడుదల చేస్తాం ● ప్రత్యేక ప్రణాళికతో కుప్పాన్ని దేశంలో మోడల్ నియోజకవర్గం చేస్తా ● కుప్పం బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ● అసంపూర్తిగా ఉన్న హంద్రీనీవా సుజల స్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్ ను పరిశీలించిన సీఎం ● రాజధానికి రూ.4.5 కోట్ల విరాళం అందించిన డ్వాక్రా సంఘాలకు సీఎం అభినందన**

కుప్పం, జూన్ 25: రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో సంక్షేమానికి పెద్దపీట వేసి...అభివృఎద్ధిని పరుగులు పెట్టిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నాటి వైసీపీ ప్రభుత్వం రూ.10 ఇచ్చి ప్రజల నుండి రూ.100 దోచిందని...తమ ప్రభుత్వం రూ.15 ఇచ్చి...రూ.100 సంపాదించే మార్గం చూపుతుందని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా, పేదరికం లేని సమాజం సాధించేలా పాలన అందిదస్తామని ముఖ్యమంత్రి అన్నారు. తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సీఎం మొదటి రోజు శాంతిపురం మండలం, చిన్నారిదొడ్డి వద్ద హంద్రీనీవా సుజల శ్రవంతి కుప్పం బ్రాంచ్ కెనాల్ ను పరిశీలించారు. అనంతరం కుప్పంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నేను 9వ సార్లు ఎమ్మెల్యే అయితే...రూ.8 సార్లు కుప్పం నుండే విజయం సాధించాను. అన్ని ఎన్నికల్లో తిరుగులేని మెజారిటీతో కుప్పం ప్రజలు నన్ను గెలపించారు. నామినేషన్ కు నేను రాకపోయినా మీరే నా తరవున వేశారు. మళ్లీ జన్మంటూ ఉంటే కుప్పం ముద్దు బిడ్డగానే వుడతాను. 164 మంది ఎమ్మెల్యేలతో కూటమి గెలిచింది....వైసీపీని చిత్తుగా ఓడించారు. ప్రజాస్వామ్యంలో విర్రవీగితే వైసీపీకి పట్టిన గతే ఎవరైనా పడుతుంది. చిత్తూరు పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలకు 7 స్థానాలను ప్రజలు గెలిపించారు. 20 పార్లమెంట్లలో 7కు 7 స్థానాలు గెలివడం ఒక చరిత్ర. 21 పార్లమెంట్ స్థానాలు కూటమికి ఇచ్చారు. వైసీపీ ఒక అరాచక పార్టీ. దాన్ని ఇంటికి పంపడానికి టీడీపీ, జనసేన, బీజేపీ జట్టుకట్టాయి. ఈ ఎన్నికల ద్వారా రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తిరిగరాయబోతున్నాం. నేను చేపట్టబోయే ఏ కార్యక్రమాన్ని అయినా ఇక్కడే ప్రయోగించి...ఆ తర్వాత రాష్ట్రంలో అమలు చేస్తా. అని సీఎం అన్నారు.

**వెనకబడిన వర్గాలే నా సామాజికవర్గం :** మొన్నటి ఎన్నికల్లో చదువుకున్న అభ్యర్థులకు ఎమ్మెల్యేలుగా అవకాశం ఇచ్చాం. కేబినెట్ లో 17 మంది కొత్తవారికి అవకాశం ఇచ్చాం. 7 మంది మొదటిసారి గెలిచి...మొదటి సారి మంత్రులు అయ్యారు. యువతకు టీడీపీ ప్రాధాన్యం ఇస్తుంది. బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తుంది. పామాజిక న్యాయానికి పెద్దపీట వేశాం. కుప్పంలో నాకు సామాజికవర్గం లేదు..వెనకబడిన వర్గాలే నా సామాజిక వర్గం లేదు. 8 మంది బీసీలకు మంత్రి పదవులు ఇచ్చాం. నాలుగో సారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేశాను. మొదటి పర్యటనలో భాగంగా పోలవరం ప్రాజెక్టును సందర్శించాను...రెండో పర్యటన రాష్ట్ర భవిష్యత్తు అయిన అమరావతిలో పర్యటించాను. ఆ తర్వాత అసెంబ్లీ, కేబినెట్ సమావేశాలు పెట్టుకున్నాం. నా ప్రత్యక్ష దేవుళ్లు అయిన కుప్పం ప్రజలను కలవడానికి వచ్చాను. ప్రజా క్షేత్రానికి వెళ్లేందుకు ఇక్కడి నుండే శ్రీకారం చుట్టాను. కుప్పం ప్రజలకు రుణపడి ఉన్నా. ఐదేళ్లలో మీ రుణం తీర్చుకుంటా. భగవంతుడు నాకు ఇచ్చిన శక్తినంతా ఉపయోగించి కుప్పంను అన్ని విధాలా అగ్రస్థాతానంలో ఉంచుతా. పేదరికం లేని సమాజం నా లక్ష్యం. 1989లో మొదటి సారి కుప్పం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచాను...అప్పటి నుండి 8 సార్లు వరుసగా గెలిచాను. అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ఐదేళ్ల వైసీపీ పాలన ఓ పీడకల :** 2019 నుండి 2024 వరకు ఒక పీడకల. ఐదేళ్లు అరాచకం సృఎష్టించారు...దౌర్జన్యాలు చేశారు. నా జోలికే వచ్చారు. అన్నాక్యాంటీన్ పెట్టి అన్నం పెట్టాలనుకుంటే వైసీపీ నేతలు దౌర్జన్యం చేశారు. కుప్పంలో గ్రానైట్ మొత్తం తినేసి కేజీఎఫ్ తలపించేలా దోపిడీ చేశారు. నేను కుప్పం వస్తున్నానంటే జీవో–1 ద్వారా మన వాళ్లపై దాడులు చేసి కేసులు పెట్టారు...30 మందిని జైల్లో పెట్టారు. ఇది నేను మర్చిపోతానా.? నాకు ఎవరిపైనా కోపం లేదు...కుప్పం ప్రజలపై ప్రేమ మాత్రమే ఉంది. ఎన్టీఆర్ విగ్రహం సాక్షిగా చెవ్తున్నా...కుప్పంలో రౌడీ యిజం చేస్తే అదే చివరి రోజు. రౌడీ యిజం, గంజాయి కుప్పంలో ఉండటానికి వీలులేదు. కుప్పం మున్సిపాలిటీలో పన్నులు పెంచారు తప్ప అభివృఎద్ధి లేదు. మోడల్ మున్సిపాలిటీగా కుప్పంను మార్చుతాం. ఔటర్ రింగ్ రోడ్ వేస్తా. నాలుగు మండల కేంద్రాలను అభివృఎద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. అని సీఎం చంద్రబాబు అన్నారు.

**కుప్పంలో ప్రతి ఎకరాకు నీళ్లందిస్తాం :** రూ.2 లకే 20 లీటర్ల నీళ్లు ఇస్తే దాన్ని కూడా నాశనం చేశారు. కుళాయి ద్వార ప్రతి ఇంటికి నీళ్లు అందిస్తా. హంద్రీనీవా కాలువను ఎన్టీఆర్ ప్రారంభించారు. నేను వి.కోట వరకు నీళ్లు తెచ్చాను. 5 ఏళ్లలో వైసీపీ హయాంలో 5 కి.మీ మేర కూడా నీళ్ల తీసుకురాలేదు. సినీ సెట్టింగులు పెట్టి ట్యాంకర్లలో నీళ్లు తెచ్చి కాల్వలో పోశారు. వైసీపీకి ఏమాత్రం రైతులపై ప్రేమ లేదు. అన్ని సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యం అయ్యాయి. త్వరలోనే సాగునీటి ప్రాజెక్టుల దుస్థితిపై శ్వేత పత్రం విడుదల చేస్తాను. హంద్రీనీవా ద్వారా అన్ని చెరువులు నింపి కుప్పంలో కరవు అన్నది లేకుండా చేస్తాం. యామిగానిపల్లె, మనమాదన పల్లెలో రెండు చెరువులు నిర్మించి టీఎంసీ మేర నీటిని నింపుతాం. చెక్ డ్యాములు నిర్మించి నీళ్లు నిల్వ చేస్తాం. అవసరమైతే లిఫ్ట్ లు పెట్టి పొలాలకు నీళ్లు ఇస్తాం. సాగునీళ్లు ఇస్తే ఇక్కడి రైతులు బంగారం పండిస్తారు..ఇక్కడ అన్ని రకాల పంటలు పండిస్తారు. కుప్పం పట్టు పరిశ్రమకు కేంద్ర బిందువు. ఇక్కడ విమానశ్రయ నిర్మాణాన్ని చేపడితే దుర్మార్గులు నిలిపేశారు. వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. నాడు నేను ఆవులు పట్టిస్తే ఎగతాళి చేశారు..కానీ ఇప్పుడు అవే జీవనాధారం అయ్యాయి. పాల ఉత్పత్తిని పెంచుతాం...గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహిస్తాం. పేదరిక నిర్మూలన నా జీవిత ఆశయం...పేదరికం లేని కుటుంబం రావాలి. కుప్పం ఏరియా డెవలెప్మెంట్ అథారిటీ మళ్లీ ఏర్పాటు చేస్తాను. మల్లనూరు, రాళ్లమదుగూరును మండలాలుగా చేస్తున్నాం. కృఎష్ణగిరి, కేజీఎఫ్, బెంగళూరు, చెన్నై కుప్పం దగ్గరగా ఉంటుంది...అభివృఎద్ధి చేసుకోవడానికి బ్రహ్మాండంగా ఉంటుంది. అని సీఎం చంద్రబాబు అన్నారు.

**7 అంశాలపై త్వరలో శ్వేత పత్రాలు :** యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది. కుప్పంకు టెక్స్ టైల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, వివిధ రకాల పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు వస్తాయి. ద్రవిడ యూనివర్సిటీపై దృఎష్టి పెట్టి ప్రక్షాళన చేస్తా. యూనివర్సిటీ సిబ్బందికి జీతాలు సరిగా ఇవ్వడం లేదు...జీతాలు కూడా విడుదల చేయిస్తా. ఎడ్యుకేషన్ హబ్ గా కుప్పంను మార్చుతాం. మనం కట్టిన కమ్యూనిటీ భవనాలను గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసింది...వాటిని పూర్తి చేస్తాం. తిరుపతి గంగమ్మ, నల్లప్ప కొండ గేటురాయిస్వామి ఆలయం, కోదండ రామాలయం, ధర్మరాజుల ఆలయాలను అభివృఎద్ధి చేస్తాం. వైసీపీ నేతలు గంజాయిని కూడా పెరట్లో పెంచారు...గంజాయి సరఫరాపై ఉక్కు పాదం మోవుతాం. వైసీపీ అరాచకాలు చూసిన ప్రజలు కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గాజువాక, బీమిలి, మంగళగిరిలో 90 వేలకు పైగా మెజారిటీని ప్రజలు కూటమి అభ్యర్థులకు ఇచ్చారు. పవన్ కళ్యాణ్ కూడా భారీ మెజారిటీతో గెలిచారు.. ప్రజలకు అండగా నిలబడతారన్న నమ్మకంతోనే గెలిపించారు. నా ఇంట్లో ఆడపడుచులు ఎప్పుడూ బయటకు రాలేదు..కానీ మొన్నటి ఎన్నికల సమయంలో రావాల్సి వచ్చింది. వైసీపీ చేసిన అరాచకాలకు మహిళలు కూడా ఇంటి నుండి బయటకు వచ్చి పోరాడారు. వైసీపీ ఐదేళ్ల పాటు చేసిన తప్పులు, అరాచకాలతో నేను మోయలేనన్ని సమస్యలు తెచ్చి పెట్టారు. అప్పులు విపరీతంగా చేశారు. అయినా కష్టాలున్నాయని పారిపోయేవాన్ని కాదు. ఎక్కడెక్కడ అప్పులు తెచ్చారో అంతుబట్టటం లేదు. త్వరలో 7 అంశాలపై శ్వేత పత్రాలు విడుదల చేయబోతున్నాం. అని సీఎం చంద్రబాబు అన్నారు.

**పాసువుస్తకాలపై జగన్ ఫోటో తొలగించి..రాజముద్ర వేస్తాం :** 16,347 పోస్టుల భర్తీకి ఇచ్చిన మాట ప్రకారం సంతకం చేశాం...కేబినెట్ లో కూడా ఆమోదం తెలిపాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి పట్టాదారువుస్తకాలపై బొమ్మలు ముద్రించుకున్నారు. టైటిల్ రిజిస్ట్రేటర్ ను పెట్టుకుని భూములు దోచుకోవాలని చూశారు. అందుకే ఈ నల్ల చట్టాన్ని రద్దు చేసేందుకు కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నాం. పాసువుస్తకాలపై జగన్ ఫోటో తొలగించి..రాజముద్ర వేసి వుస్తకాలు రైతులకు అందిస్తాం. పెన్షన్ ను కూడా రూ.4 వేలకు పెంచాం...మూడు నెలల బకాయి కలిపి జూలైలో రూ.7 వేలు ఇవ్వబోతున్నాం. అన్న క్యాంటీన్లు కూడా 183 ప్రారంభించబోతున్నాం...వాటిని కూడా పెంచుకుంటూ పోతాం. స్కిల్ గణన కూడా చేపట్టి ఎవరికి ఎలాంటి ఉద్యోగాలు ఇవ్వాలో చేస్తాం. సమైక్యరాష్ట్రంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా సంఘాలు బలంగా తయారయ్యాయి. పసువుకుంకుమ కింద ప్రతి డ్వాక్రా మహిళకు గతంలో రూ.10 వేలు అందించాం. వడ్డీలేని రుణాలు అందించాం. డ్వాక్రా సంఘాల మహిళలను లక్షాధికారులను చేస్తాం. డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం తీసుకొస్తాం. సూపర్–6 కూడా అమలు చేస్తాం. అని అన్నారు.

**రాజధాని నిర్మాణానికి విరాళాలు :** అమరావతి రాజధానికి పలువురు విరాళాలు అందించారు. కుప్పం పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబుకు విరాళాలకు సంబంధించిన చెక్కులను అందించారు. చిత్తూరు జిల్లా డ్వాక్రా సంఘాల తరవున రూ.4.5 కోట్లు, రామకుప్పంకు చెందిన టీడీపీ నేత ఆనందరెడ్డి రూ.5 లక్షలు, కుప్పంకు చెందిన ప్రేమ్ కుమార్ రూ.లక్షను విరాళంగా అందించారు. సందర్భంగా వారిని సీఎం చంద్రబాబు అభినందించారు.

### గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు

# ఏఎస్ఎమ్‌ల సేవలు

**రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి**



అమరావతి, జూన్ 25: రాష్ట్ర వ్యాప్తంగా నున్న 554 గిరిజన పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఏఎన్ఎమ్ ల సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు రాష్ట్ర గిరిజన మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. గిరిజన పాఠశాలల్లో అనారోగ్యం, పోషక ఆహార లోపం సమస్యలు తలెత్తకుండా, తద్వారా విద్యార్థుల మరణాలు సంభవించకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. మంగళవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించిన తదుపరి పబ్లిసిటీ సెల్లో పాత్రికేయులతో మాట్లాడుతూ గిరిజనుల సమగ్రాభివృఎద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తొమ్మిది ఐ.టి.డి.ఏ.ల పరిధిలోని 554 గిరిజన పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకై ఏఎన్ఎమ్ లను డివ్యూట్ చేయడమే కాకుండా ప్రతి నెలా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఉండే ఈ విధానాన్ని గత ప్రభుత్వం నిలువుదల చేసిన కారణంగా అనారోగ్యంతో, పోషకాహార లోపంతో పలువురు విద్యార్థులు మరణించడం జరిగిందన్నారు. గిరిజన పాఠశాలల్లో అటు వంటి మరణాలు వునరావృఎతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. గిరిజన పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాదించే లక్ష్యంతో విద్యార్థుల స్టడీ అవర్స్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయుల కొరత లేకుండా ఉండేందుకై త్వరలో నిర్వహించనున్న మెగా డిఎస్సీ ద్వారా 2,024 ఉపాధ్యాయులను గిరిజన పాఠశాలల్లో భర్తీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రత్యేకించి గిరిజన విద్యార్థినులు విద్యనభ్యసించే గిరిజన బాలికల పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుందని, అంటెండర్లుగా కూడా మహిళలనే నియమించడం జరుగుతుందన్నారు. విద్యా భోధన, ఆహారం, భద్రత తదితర అంశాలపై ఫిర్యాదు చేసుకునేందుకు ప్రత్యేకంగా ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేస్తామని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచడమే కాకుండా ఇతర అధికారులతో ఆయా ఫిర్యాదులపై విచారణ జరిపించి తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తల్లీబిడ్డా ఎక్స్ ప్రెస్ సేవలను పునరుద్దరిస్తామని, ప్రసవం అనంతరం తల్లీ, బిడ్డలను క్షేమంగా వారి ఇళ్లకు చేరుస్తామన్నారు. వాహనాల ద్వారా రేషన్ ను ఇంటి వద్దే పంపిణీ చేసే విధానం వల్ల గిరిజనులు ఎన్నో సమస్యలు ఎదుర్కోవడం జరుగుచున్నదని, ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో 962 రేషన్ డిపోలు ఉన్నాయని, ఆ డిపోల ద్వారానే రేషన్ పంపిణీ చేసే విధానాన్ని అనుమతించే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృఎష్టికి తీసుకువెళతామన్నారు. జిసిసి పరిధిలో 16 పెట్రోల్ బంకులు, 12 గ్యాస్ డిపోలు మరియు 12 సూపర్ మార్కెట్లు ఉన్నాయని వాటిని అభివృఎద్ధి పరుస్తామన్నారు. అరుకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉందని, దేశ, విదేశాల్లో అరుకు కాఫీ విక్రయాలను విస్తరింపచేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఆమె తెలిపారు. గంజాయి, డ్రగ్స్ విస్తృఎత వినియోగం పర్యవసాన ఫలితాలను గిరిజన మహిళలు, బాలికలే అనుభవిస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విధంగా రానున్న వందరోజుల్లో గంజాయి, డ్రగ్స్ నిర్మూలకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో ఇప్పటికే ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందనే విషయాన్ని ఆమె గుర్తుచేశారు. ప్రక్క రాష్ట్రాల నుండి ప్రత్యేకించి ఒడిస్సా నుండి ఎటు వంటి మాధక ద్రవ్యాలు రాష్ట్రంలోకి రాకుండా చెక్ పోస్టుల్లో పటిష్టమైన తనిఖీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. మాధక ద్రవ్యాల నిర్మూలన విషయంలో జిసిసి, పోలీస్, విజిలెన్సు వ్యవస్థలను కూడా అప్రమత్తం చేయనున్నట్లు ఆమె తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఎం.పి.డి.ఓ.ల ద్వారా కాకుండా ఐటిడిఏ ల ద్వారానే త్రాగునీటి పథకాల విస్తరణకు తగు చర్యలు చేపడతామన్నారు. పిటీజీలు నివశించే ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా గృఎహాల నిర్మాణానికి తగు చర్యలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు.

### బీసీ, ఆశ్రమ పాఠశాలల భవన నిర్మాణాలను

# త్వరితగతిన పూర్తిచేయాలి

**● రాష్ట్ర బీసీ,ఇడబ్ల్యుఎస్ సంక్షేమ,హ్యాండ్లూమ్స్ టెక్స్ టైల్స్ మంత్రి ఎస్.సవిత**



అమరావతి, జూన్ 25: రాష్ట్రంలో అసంపూర్తిగా నున్న బీసీ భవనాలు, బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర బీసీ,ఇడబ్ల్యుఎస్ సంక్షేమ, హ్యాండ్లూమ్స్ టెక్స్ టైల్స్ మంత్రి ఎస్.సవిత అధికారులను ఆదేశించారు. వసతి గృఎహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు చేపట్టాల్సిన మరామ్మత్తులపై నివేదికను అందజేయాలన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర బీసీ,ఇడబ్ల్యుఎస్ సంక్షేమ శాఖ అధికారులతో ఆమె సమావేశమై శాఖాపరంగా నిర్వహిస్తున్న పలు సంక్షేమ, అభివృఎద్ధి కార్యక్రమాల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్తూరు, శ్రీకాకుళం మరియు కర్నూలు జిల్లాల్లో బి.సి. భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గుండుమల, గుడిబండ, గోనెబావి, రొద్దం, డోన్, బేతంచర్ల మరియు తొండూరు ప్రాంతాల్లో నిర్మాణంలో నున్న బి.సి. రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలను త్వరితగతిని పూర్తి చేసి విద్యార్థులకు సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తేవాలన్నారు.

బీసీ, ఇడబ్ల్యుఎస్ సంక్షేమ శాఖ ద్వారా అమలు చేయబడుచున్న పథకాలను మరింత సమర్థవంతంగా అమలు పర్చేందుకు టోల్ ఫ్రీ నెంబరు ద్వారా ఫిర్యాధులను స్వీకరించాలన్నారు. మెగా డిఎస్సీలో పోటీ పడే అభ్యర్థులకు సమర్థవంతమైన శిక్షణా కార్యక్రమాన్ని బి.సి.స్టడీ సర్కిళ్ల ద్వారా అందజేయాలని ఆదేశించారు. బి.సి. స్టడీ సర్కిళ్లలో శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు క్యాలెండర్ ను రూపొందించాలని ఆదేశించారు. బి.సి. కులవృఎత్తుల వారి పంపిణీకి ఉద్దేశింపబడిన పనిముట్లు, పరికరాలు ఇంకా గోధాముల్లో ఉన్నట్లైతే వాటిపై సమగ్ర నివేదికను అందజేయాలని ఆదేశించారు. శాఖా పరంగా చేపట్టాల్సిన ప్రాధాన్యతా అంశాల అమలుకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు పర్చాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అనంతరామ్, డైరెక్టర్ కృఎష్ణమోహన్, బి.సి.ఫైనాన్సు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేలా పని చేస్తా

**● గత ప్రభుత్వంలో నాశనం అయిన వ్యవస్థలను గాడిలో పెట్టేలా కలిసికట్టుగా పని చేద్దాం ● ఉద్యోగులను చిన్నచూపు చూడను.. వారి నా కుటుంబ సభ్యులుగా పరిగణిస్తాను ● సమస్యలను వినేందుకు, వాటిని సాధ్యమైనంత వేగంగా పరిష్కరిచేందుకు కృషి ● పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులతో సమావేశం అయిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



భారత దేశం మెచ్చేలా, జాతి మొత్తం ఆంధ్ర ప్రదేశ్ వైపు తిరిగి చూసేంత అద్భుతంగా రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేద్దాం... దీనికి నేను కంకణబద్ధుడినై పని చేస్తాను. నా ఒక్కడి వల్లనే ఈ మహా క్రతువు పూర్తి కాదు. ఉద్యోగుల సహకారం, సూచనలు నాకు చాలా అవసరం. దీనికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషిస్తారని బలంగా విశ్వసిస్తున్నాను అని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృఎద్ధిశాఖామాత్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు ఆకాంక్షించారు. గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు పతనం అయ్యాయి అన్నారు. వాటిని తిరిగి గాడిలోపెట్టడం సాధారణ విషయం కాదు.. అయినా ప్రజలకు ఉపయోగపడేలా వ్యవస్థలకు మళ్లీ జీవంపోసేలా బలమైన సంకల్పంతో పని చేస్తానని ఉద్ఘాటించారు. మంగళవారం మంగళగిరిలోని శ్రీ పవన్ కళ్యాణ్ గారి నివాసంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృఎద్ధి శాఖలకు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. శాఖల్లోని సమస్యలు, గత ప్రభుత్వంలో రావాల్సిన బకాయిలు, వారి పదోన్నతులు, ఇతర శాఖాపరమైన అంశాలను పూర్తిస్థాయిలో శ్రీ పవన్ కళ్యాణ్ గారికి నివేదించి, వాటి వివరాలను ప్రత్యేకంగా తెలియజేశారు. వీటిని ఆసాంతం విన్న ఉపముఖ్యమంత్రివర్యులు వాటిని ప్రత్యేకంగా నోట్ చేసుకున్నారు.

: వినతి పత్రాలను స్వీకరించిన అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని ఎంత తీవ్రంగా దెబ్బ తీశారనేది... వ్యవస్థలను ఎంత నాశనం చేశారనే విషయాలను, కీలక శాఖల్లోని వాస్తవాలను ప్రజల ముందుపెట్టేందుకు శాఖల వారీగా శ్వేత పత్రాలు విడుదల చేస్తాము. పంచాయతీరాజ్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి అహర్నిశలు కృఎషి చేస్తాను. ఎంతో ఇష్టంతోనే ఈ కీలకమైన శాఖలను తీసుకున్నాను. వ్యవస్థ మొత్తం అద్భుతంగా పని చేసేలా ముందుకు తీసుకెళ్తాను. సరైన నాయకత్వం లేకపోతే వ్యవస్థలు ఎలా నాశనం అవుతాయో గత ప్రభుత్వ పాలకులు ప్రజలకు స్పష్టంగా తెలియజేశారు. మళ్లీ వ్యవస్థలను గాడిలోపెట్టేందుకు, అవి పూర్తిగా ప్రజల కోసం పని చేసేలా తయారు చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేద్దాం. ఉద్యోగులకు అన్ని విధాలా అండగా నిలుస్తూ, సాధక బాధకాలను అర్థం చేసుకుంటూ వునరుత్తేజం కలిగించేలా పాలన ఉంటుంది.

ఉద్యోగులు ప్రభుత్వంలో భాగం. వారికి నేను ప్రత్యేకంగా గౌరవం ఇస్తాను. నేను ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకునే. మీ సమస్యలన్నీ నాకు తెలుసు. ఒకటో తేదీన జీతం రాకపోతే ఎంత కష్టమో కూడా అర్థం చేసుకోగలను. నేను ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత రాత్రికి రాత్రి అద్భుతాలు చేసేస్తాను అని చెప్పను. ఉద్యోగుల వేదన వింటాను. వారి సూచనలను స్వీకరిస్తాను. మొదట మీ బాధలు ఆసాంతం వినేందుకు ప్రయత్నిస్తాను. అప్పటికప్పుడు పూర్తి చేసే సమస్యలు ఉంటే యుద్ధ ప్రాతిపదికన స్పందిస్తాను. ఓ సగటు సాధారణ మధ్య తరగతి ప్రభుత్వ ఉద్యోగి కుటుంబం నుంచి వచ్చిన స్థాయిని నేను ఎప్పుడు మరిచిపోను. మీ కష్టాలు అన్ని నాకు తెలుసు. ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొనే కష్టాలను నా కుటుంబంలోని కష్టాలుగానే చూస్తాను.

పెను తుపాను తర్వాత మళ్లీ ఇంటిని చక్కదిద్దుకోవాలి. రాష్ట్రానికి అలాంటి సమయం ఇది. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసికట్టుగా పాలకులు, ఉద్యోగులు పని చేసి వ్యవస్థలను నిలబెట్టాలి. ప్రజలకు పూర్తిస్థాయిలో వాటి సేవలు అందాలి. దీనికి ఏం చేద్దాం అనేది మీరు చెప్పండి. ఈ క్రతువులో మీ సమస్యలు ఉంటే వాటిని మాకు తెలియజేయండి. వ్యవస్థలతో పాటు ఉద్యోగుల సమస్యలు తీర్చే బాధ్యత తీసుకుంటాను. ఉద్యోగ సంఘాల నాయకులు సమస్యను వివరించడమే కాదు. దానికి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కూడా సూచించండి. దానిపై తగిన సహేతుకమైన నిర్ణయం మేము తీసుకుంటాం. ప్రభుత్వ వెన్నెముక ఉద్యోగులే. వారిని నిర్లక్ష్యం చేసే వ్యక్తిని కాదు. చిన్న చూవు చూసే వ్యక్తిని అంతకంటే కాదు. మీ సమస్య నా సమస్యగా భావిస్తాను. మీ సమస్యలన్నీ వినగలిగే శక్తి పూర్తిస్థాయిలో ఉన్న వాడిని.

రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయింది. ఇప్పటికీ ఆర్థికంగా వణుకుతూనే ఉంది. ఆర్థికంగా రాష్ట్రం పరిస్థితి గాడిన పడాలి. దీనికి పాలకులు, ప్రభుత్వ ఉద్యోగుల సమన్వయం అవసరం. రాష్ట్రానికి పెట్టుబడులు రావడంతో పాటు బలమైన అభివృఎద్ధి జరిగితేనే రాష్ట్రం మళ్లీ గాడిన పడుతుంది. గత ప్రభుత్వంలో కేంద్రం నుంచి అందే పథకాలకు కనీసం మ్యాచింగ్ గ్రాంట్లు కూడా ఇవ్వకుండా, వాటి ప్రతిఫలాలు ప్రజలకు దక్కకుండా చేశారు. 15వ ఆర్థిక సంఘంకు సంబంధించి దాదావు రూ. 1600 కోట్లు రావాల్సి ఉంది. ఉద్యోగులకు జీతాలు పెంచడం మాట దేవుడెరుగు. ఒకటో తేదీన జీతాలు వస్తే చాలు అనే స్థితికి గత ప్రభుత్వం తీసుకెళ్లింది. అలాంటి పరిస్థితులు మళ్లీ ఉత్పన్నం కాకుండా కూటమి ప్రభుత్వం పాలనను ముందుకు తీసుకెళ్తుంది. దీనికి ఉద్యోగుల అందరి సహాయసహకారాలు కావాలి. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకొని ఉద్యోగులంతా ఐక్యత పనిచేసి పాలనను సమర్థవంతంగా ముందుకు నడిపిస్తారని ఆకాంక్షిస్తున్నాను అన్నారు.

# కాలువల శివారు ప్రతి ఎకరానికి నీరందాలి

**● రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ● రైతాంగానికి మేలు జరిగేలా అత్యవసర పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టండి ● గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం ● జలవనరుల శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం**



అమరావతి, జూన్ 25, 2024: రాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పంట కాలువల శివారు ప్రతి ఎకరానికి నీరు అందేలా అధికారులంతా క్షేత్రస్థాయిలో దృఎష్టి పెట్టాలని రాష్ట్ర జల వనరుల అభివృఎద్ధి శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో ముంవు సమస్య ఎదురు కాకూడదన్నారు. అన్నదాతకు మేలు జరిగేలా కాలువలు, డ్రైన్ల లో అవసరమైన ప్రక్షాళన పనులను యుద్ధ ప్రాతిపదికన పది రోజుల్లో మొదలు పెట్టేలా సమాయత్తం కావాలన్నారు. సచివాలయంలో మంగళవారం మంత్రి తన ఛాంబర్ లో జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సాయి ప్రసాద్, సలహాదారులు శ్రీ ఎం.వెంకటేశ్వర రావు, ఇంజనీర్ ఇన్ చీఫ్ శ్రీ నారాయణ రెడ్డి లతో కలిసి శాఖకు సంబంధించిన ఉన్నత ఇంజనీరింగ్ అధికారులు, అన్ని జిల్లాల ఎస్ ఇ. లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ల ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు, కాలువలు, డ్రైన్లు, ఏటిగట్లు వంటి పనులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి అన్నారు. ఆనాడు శ్రీ ఎన్టీ రామారావు, నేటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నీటిపారుదల శాఖకు అధిక ప్రాధాన్యతనిస్తూ పరిపాలన సాగించా రన్నారు. ఆ ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు రైతాంగానికి మేలు జరగాలనే ఉద్దేశంతో బడ్జెట్ ఇబ్బందులు ఉన్నా ప్రత్యేక నిధులు ఇచ్చేందుకు సుముఖత తెలిపారన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎటువంటి కష్ట నష్టాలు ఎదురుకాకుండా పంట కాలువలు, మురుగు, డ్రైన్ల లో ప్రక్షాళన పనులు పది రోజుల్లోగా చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రధానంగా తూడు, గుర్రవు డెక్క, మట్టి తొలగింపు పనులు చేపట్టాలన్నారు. కాలువలు, డ్రైన్ల లో లాకులు, అవుట్ స్లూయిస్, షట్టర్ తలువుల మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు. ఈ ఏడాది ఈ పనులు చేపట్టా లంటే ఏప్రిల్ నాటికి ప్రతిపాదనలు, మే నెలలో టెండర్లు ఖరారు వంటివి జరిగితే వేసవి లో పనులు జరిగి ఉండేవని, వీటిపై ఎందుకు దృఎష్టి పెట్టలేదని అధికారులను మంత్రి ప్రశ్నించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చిన్నపాటి వర్షానికి వేలాది ఎకరాల పంట పొలాలు ముంవుకు గుర్రై రైతాంగం ఆర్థికంగా నష్టపోయిం దన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో గోదావరి ఏటి గట్ల పటిష్టతకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఏటి గట్లు బలహీన ప్రాంతాల్లో అవసరమైన సామాగ్రిని సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో పోలవరం తోపాటు ఇతర ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన విధ్వంసానికి గురయ్యాయి అన్నారు. ప్రధానంగా అన్నమయ్య, ఫించా, గండ్లకమ్మ, వులిచింతల ప్రాజెక్టులను పట్టించుకోక పోవడంతో అవి ధ్వంసమైన విషయం తెలిసిందే అన్నారు. సాగునీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రాజెక్టుల వద్ద, రిజర్వాయర్ వద్ద మరమ్మతు పనులు చేపట్టాలని మంత్రి సూచించారు. నదుల అనుసంధానం ద్వారా కరువు రహిత రాష్ట్రంగా సస్య శ్యామలమయ్యే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు. ఆనంతరం తన కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించి రైతు శ్రేయస్సు కోసం ప్రభుత్వం తీసుకోబోతున్న చర్యలను మంత్రి పాత్రికేయులకు వివరించారు. రాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పంట కాలువల శివారు వరకు ప్రతి ఎకరానికి నీరు అందేలా అధికారులంతా క్షేత్రస్థాయిలో దృఎష్టి పెట్టాలని మంత్రి అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో ముంవు సమస్య ఎదురు కాకూడదన్నారు. అన్నదాతకు మేలు జరిగేలా కాలువలు, డ్రైన్ల లో అవసరమైన ప్రక్షాళన పనులను యుద్ధ ప్రాతిపదికన పది రోజుల్లో మొదలుపెట్టేలా సమాయత్తం కావాలన్నారు.

DBS

**సేఫ్ డిపాజిట్ లాకర్ - బ్రేక్ ఓపెన్ నోటీసు**

**శ్రీమతి CH శ్రీవల్లి & Mr. CH V S T శంకర్** R/o. D.no: 4-35-1 లక్ష్మీపురం, గణేష్ నగర్, వేపగుంట, విశాఖపట్నం ("**లాకర్ హైరర్**") డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్ **గోపాలపట్నం** బ్రాంచ్‌లో **10 ఆగస్టు 2008**లో ("**బ్యాంక్**") సేఫ్ డిపాజిట్ లాకర్ నెం. **యూనిట్ II - 12** ("**లాకర్**") ని వినియోగిస్తున్నారని సాధారణ ప్రజల సమాచారం కోసం తెలియజేయబడింది. పేర్కొన్న లాకర్ 7 సంవత్సరాల పాటు పనిచేయకుండా ఉంది మరియు పేర్కొన్న లాకర్ పనిచేయకపోవడానికి గల కారణాన్ని తనిఖీ చేయడానికి, బ్యాంక్ పైన పేర్కొన్న చిరునామాపై లాకర్ హైరర్‌కు అనేక నోటీసులు, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ కు ఎస్ఎంఎస్ లతో పాటుగా లాకర్ హైరర్ యొక్క మెయిల్ ఐడి కు ఇమెయిల్ పంపబడింది. ఇప్పటి వరకు, లాకర్ హైరర్ నుండి బ్యాంక్ ఎటువంటి ప్రతిస్పందనను అందుకోలేదు.

సేఫ్ డిపాజిట్ లాకర్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సవరించిన మార్గదర్శకాల ప్రకారం, బ్యాంక్ పేర్కొన్న లాకర్‌ను బ్రేక్ ఓపెన్ చేసే ప్రక్రియను ప్రారంభిస్తోంది. పేర్కొన్న లాకర్‌లోని కంటెంట్‌లలో ఎవరైనా ఏదైనా క్లెయిమ్ కలిగి ఉంటే, దయచేసి క్లెయిమ్ యొక్క చెల్లుబాటు అయిన రుజువుతో పాటు ఈ నోటీసు తేదీ నుండి ముప్పై **(30)** రోజులలోపు మా **గోపాలపట్నం** శాఖను సంప్రదించండి. ఒకవేళ, బ్యాంక్ ఎవరి నుండి అయినా లేదా లాకర్ హైరర్ నుండి అద్దెకు సంబంధించిన బకాయిలను పొందనట్లయితే, ఆ లాకర్ బ్రేక్ ఓపెన్‌తో బ్యాంక్ కొనసాగుతుంది. లాకర్ హైరర్‌లకు లేదా బ్రేక్ ఓపెన్ చేయడానికి మరియు పేర్కొన్న లాకర్‌లోని కంటెంట్లకు బ్యాంక్ బాధ్యత వహించదు.

డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్ కోసం,
అధికారిక సంతకము

ప్రస్తుతం కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అతిసార వ్యాధి ( డయేరియా ) ప్రమాద ఘంటికలు మ్రోగిస్తున్నది అనే మాట మనందరికీ విధితమే. అయితే తాగునీటి పైపుల లీకెజీ, తాగునీటి బావుల ప్రక్కన చెత్త చెదారం పేరుకుపోవడం,తాగునీటిని సరఫరా చేసే ట్యాంకులను సకాలంలో శుభ్రం చేయకపోవడం, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్యం విషయంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు,గ్రామ పంచాయితీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధాశక్తులు కనబరచకపోవడం వంటి ప్రదాన కారణాలు వెరసి ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అతిసార

## ఆదమరిస్తే అతిసారంతో అంతే సంగతులు!

వ్యాధి దాటికి పలువురు మృత్యువాత పడటం,మరి కొంతమంది ఆస్పత్రి పాలు కావడంతో పాటు అతిసార వ్యాధి అనేది ప్రస్తుత పరిస్థితిలో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తుండటం కూడా ఎంతైనా ఆందోళనకరమైన విషయం . అంతేకాకుండా గ్రామాలలోని ప్రజలకు కాచి వడబోసి మరీ తాగునీటిని తాగాలనే విచక్షణ జ్ఞానం, స్పృహ లేకపోవడం,అపరిపక్వత, వారి ఇంటి పరిసరాలను అపరిశుభ్ర వాతావరణానికి నిలయంగా చేసుకోవడం, తాగునీటి లీకేజీల వల్ల డ్రెయినేజీ మురుగు కలవడం ఇలాంటి పలు అంశాలు అన్ని కూడా ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా డయేరియా కేసులు ఇబ్బడి ముబ్బడిగా పెరగడానికి కారణభూతమవుతున్నాయి అనే మాట అక్షర సత్యం. అంతేకాదు ఏజెన్సీ గ్రామాలలోని కొన్ని ప్రాంతాలలో శానిటేషన్ మెరుగుదలకు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు గాని,గ్రామ పంచాయితీ సిబ్బంది గాని యుద్ధ ప్రాతిపదికన ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం వల్ల ఈ అతిసార వ్యాధి అనేది చాప కింద నీరులా విస్తరించడానికి ఓ కారణభూతంగా నిలుస్తున్నది అనే మాట సత్యదూరం కాదు. అదేమాదిరి మన భారతదేశంలో సాంకేతిక టెక్నాలజీ రోజు రోజుకు ఎంతో అభివృద్ధి పథంలో పయనిస్తూ, కొత్త పుంతలు తొక్కుతూ, దిన దినాభివృద్ధి చెందుతున్నప్పటికి పారిశుద్యం, తాగునీటి సరఫరా వ్యవస్థ మాత్రం ఎందుకనో గ్రామాలలో ఆశాజనకమైన రీతిలో అంతగా అభివృద్ధి చెందక,అద్వానస్థితిలో కొట్టుమిటాడుతుండటం వల్ల అతిసార వ్యాధి గ్రామీణ ప్రాంతాల్లో తమ ప్రతాపాన్ని చాలా తీక్షణంగా చూపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడే స్థాయికి చేరుకోవడం ఎంతైనా అత్యంత బాధాకరమైన విషయం.ఏదిఏమైన ' ఆలస్యం అమృతం విషం ' అని మన పెద్దలు తరచుగా అంటూ వుంటారు కదా, ఆ విధంగా ఇప్పటికయినా మన రాష్ట్ర ప్రభుత్వాల వారు ఈ అతిసారవ్యాధిని నియంత్రించే విషయంలో ఏ మాత్రం అలసత్వానికి తావు ఇవ్వకుండా వైద్య, ఆరోగ్య, గ్రామ పంచాయితీ శాఖ అధికారులు అతిసార వ్యాధి మరింతగా ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, వాటి నియంత్రణకు అవలంభించాల్సిన తక్షణ సత్వర చర్యలపై దిశా నిర్దేశం చేసేలా ఓక ప్రత్యేక హుకుం జారీచేయాల్సిన గురుతర బాధ్యత మన రాష్ట్ర ప్రభుత్వం వారిపై ఎంతైనా వుంది. ఏమైనా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు,గ్రామ పంచాయితీ సిబ్బంది ఈ అతిసార వ్యాధి ప్రబలకుండా వారంతా మకుమ్మడిగా అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికి కూడా మన గ్రామాలలోని ప్రజలు సైతం ఈ అతిసార వ్యాధి నివారణకు తమ వంతుగా ఒక చైతన్య పంథాలో ముందుకు వెళ్లి, ఓ అంకితభావం, చిత్తశుద్ధి తో పారిశుద్యం, శుచి - పరిశుభ్రతలకై విశేష కృషి సల్పితేనే చాలా సంతృప్తికరమైన సంపూర్ణ ఫలితాలు మనం అనుకున్నస్థాయిలో చూడగలుగుతాము అనడంలో ఎలాంటి అవాస్తవానికి తావు లేదు.పరిశుభ్రమైన నీరును మనమంతా సేవిద్దాం - అతిసార ( డయేరియా ) వ్యాధిని తరిమి తరిమి కొట్టి మరీ మన ఆరోగ్యాన్ని అత్యంత సురక్షితంగా కాపాడుకోవడమే కాదు,మరో వైపు మనమంతా ఓ రక్షణాత్మకమైన పంథాలో ముందుకు వెళ్తూ మన అమూల్యమైన జీవితాలను మరో పది కాలాల పాటు అత్యంత దిగ్విజయంగా కాపాడుకుందాం. జైహింద్!

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# చిక్కులు, సవాళ్లను దాటుకుంటూ ముందడుగు

- 5 ఏళ్ల నిరంతర పోరాటాలు, ప్రజల్ని చైతన్య పర్చే ఉద్యమాలు
- జగన్ పరాజయానికి వాడవాడలా సంబరాలు
- గత ప్రభుత్వం మితిమీరి చేసిన అప్పులు రాష్ట్ర భవిష్యత్ కు గుది బండ
- విపక్ష హెూదా కూడా ఇవ్వకుండా గూబ గుయ్...
- ఓడినా తనదే పైచెయ్యి అన్న తీరుగా యవ్వారం
- గత పాలకుల అవినీతిని బైటకు తీస్తున్న బాబు సర్కారు





**సి. రామచంద్రయ్య**
**మాజీ శాసనమండలి సభ్యులు**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో జగన్ దారుణ పరాజయానికి, తమ విజయానికి ఎన్డీఏ కూటమికి చెందిన నేతలు, కార్యకర్తలుబీ 61% మంది ఓటర్లు, దేశ విదేశాల్లోని కొందరు తెలుగువారు ఇంకా సంబరాలు జరుపుకొంటూనే ఉన్నారు. ప్రత్యేకించి వైనాట్ 175 అన్న జగన్కు కనీసం ప్రతిపక్ష హెూదా కూడా దక్కకపోవడంతో వారు పట్టలేని సంతోషంతో ఉన్నారు. జగన్ ఓటమితో రాష్ట్ర రాజకీయ వాతావరణం తేలిక పడింది. పంటిబిగువున కొన్నేళ్లుగా భయభయంగా బతుకీడుస్తున్న కొన్ని వర్గాల ప్రజల ముఖాల్లో సంతోష ఛాయలు ప్రస్ఫుటంగా గోచరమవుతున్నాయి. అయితే, ఆశ్చర్యకరంగా.. జగన్ను మట్టి కరిపించి చరిత్రలోనే ఎవ్వరూ అందుకోలేనంత గొప్ప విజయం సాధించిన తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖంలో మాత్రం చిక్కటి గాంభీర్యం కనిపిస్తోంది. చంద్రబాబునాయుడు స్వతహాగా స్థిత ప్రజ్ఞత గలిగిన నాయకుడు. కష్టం ఎదురైతే హైరానా పడటం, విజయం దక్కితే సంబరం చేసుకొనే నైజం ఆయనలో కన్పించదు. అలాగని.. 5 ఏళ్ల నిరంతర పోరాటాలు, ప్రజల్ని చైతన్య పర్చే క్రమంలో సాగించిన ఉద్యమాలు అందించిన అద్భుత ఫలితాన్ని ఆయన ఆస్వాదించడం లేదని కాదు. కానీ, ఇపుడు చంద్రబాబునాయుడుకు అధికారం ఓ పూలపాన్పు కాదు. ముఖ్యమంత్రి పదవి బంగారు కిరీటం కాదు. కారణం గత 5 ఏళ్లల్లో జగన్, అతని బృందం చేసిన నిర్వాకాలతో రాష్ట్రం ఓ మట్టి దిబ్బగా మారిపోయింది. రాష్ట్ర ఖజానా వట్టి పోయింది. మితిమీరి చేసిన అప్పులు రాష్ట్ర భవిష్యత్కు గుది బండగా మారాయి. జీవనాడి అనుకొన్న పోలవరంతో సహా సాగునీటి ప్రాజెక్టులు అన్నీ పడకేశాయి. వ్యవసాయరంగం ఈసురోమంటోంది. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక యువత పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నారు. రాష్ట్రానికి రాజధాని లేదు. వచ్చిన పరిశ్రమలు తరలి పోయాయి. కొన్ని కుంటుతూ నడుస్తున్నాయి. మరోపక్క రాష్ట్ర సంపదకు దోహదం చేసే సహజ వనరుల్ని గత ఐదేళ్లల్లో అధికార పార్టీ నేతలు మహ్మద్ గోరీ కంటే ఘోరంగా ఇష్టానుసారంగా దోచుకొన్నారు, కొల్లగొట్టారు. ఇక, రాష్ట్రంలో శాంతిభద్రతలు వివరించలేనంతగా క్షీణించాయి. నాటి అధికార పార్టీతో అంటకాగుతూ క్రిందిస్థాయి పోలీసులు మొదలుకొని కొందరు ఎస్పీలు సాగించిన అరాచకాలు కంచే చేను మేసిన చందంగా సాగిపోయాయి. బాధితుల్నే నేరస్థులుగా చిత్రీకరించి అక్రమ కేసులు పెట్టిన ఘటనలు ఈ 5 ఏళ్లల్లో కోకొల్లలు. నాసిరకం మద్యం, గంజాయిల చెలామణితో 5 ఏళ్లపాటు ఆంధ్రప్రదేశ్లో నేరాలు పెరిగినట్లు నేషనల్ క్రైమ్బ్యూరో ఆఫ్ రికార్డ్స్ గణాంకాలు వెల్లడించాయి. ఇక, శ్రీకాకుళం మొదలుకొని అనంతపురం వరకు గుంతలు పడి అధ్వాన్నంగా మారిన రోడ్లు.. జగన్ అస్తవ్యస్థ పాలనకు ఆనవాళ్లుగా నిలిచాయి. అధికార పార్టీ నేతలే స్వయంగా భూకబ్జాలకు, దౌర్జన్యాలకు, అక్రమాలకు పాల్పడుతూ ఉంటే.. అందుకు సంబంధించిన నివేదికలు అందినా.. వాటిపై కన్నెత్తి చూడకుండా నీరోచక్రవర్తిలా తాడేపల్లి ప్యాలెస్లో గడిపేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన ద్రోహం చరిత్రలో ఎప్పటికీ మాయని మచ్చలా నిలిచిపోతుంది. ఈ అక్రమాలకు కొందరు ఉన్నతాధికారులు వెన్నుదన్నుగా నిలిచి నాటి అధికార పార్టీ ఆగడాలకు, అవినీతికి కొమ్ముకాసి భాగస్వామ్యం అయ్యారు.

అధికారంలోకి వచ్చాక జగన్ ప్రదర్శించిన విపరీతధోరణిని, నియంతృత్వాన్ని ప్రజలు ప్రత్యక్షంగా చూశారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ.. తన సొంత మనుషులకు పని లేకపోయినా సలహాదార్లుగా నియమించి వారికి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచిపెట్టాడంబీ ప్రాధాన్యతలు విస్మరించి రుషికొండ లాంటి చోట వందల కోట్లతో విడిదికోసం విలాసవంతమైన భవనాలు నిర్మించుకోవడంబీ రాజకీయ ప్రత్యర్థుల్ని శత్రువుల్లా పరిగణించి వారిని వేధించడంబీ పత్రికా స్వేచ్ఛను హరించడం, న్యాయస్థానాల తీర్పులను ఖాతరు చేయకపోవడం, ఎవరి సలహాలు, సూచనలు పాటించకపోవడం, ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థల్ని కుప్పకూల్చడం, పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేయడం, ఎన్నికలలో ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చినా.. ఆత్మపరిశీలన లేకుండా ఓటమికి సాకులు చెప్పడం.. ఇటువంటి లక్షణాలన్నీ నియంతల్లోనే కన్పిస్తాయి. జగన్ ఓ నయా నియంతగా ఐదేళ్లపాటు ఆంధ్రప్రదేశ్లో వెలిగిపోయారు. కానీ, నియంతల పతనం ఎప్పుడూ దారుణంగానే ఉంటుందన్నది చరిత్ర చెప్పే వాస్తవం. ఇందుకు జగన్ అతీతుడు కాదని ప్రజలు తేల్చేశారు. కొంతలోకొంత సంతోషం ఏమిటంటే, జగన్ ధ్వంసరచన ఐదేళ్లకే ముగియడం. ఇందుకు కారణం నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ ఉమ్మడి నాయకత్వం. చివర్లో బీజేపీతో చేతులు కలపడం, ఇవన్నీ కలిసివచ్చాయి. ప్రజాచైతన్యం ఓట్ల రూపంలో వెల్లువెత్తింది. నిజానికి, ప్రజలను నిరంతరం వాస్తవాల ద్వారా చైతన్యపర్చాలన్న దృక్పథం చంద్రబాబులో మొదట్నుంచీ ఉంది. 2019లో అధికారం కోల్పోయిన తర్వాత చంద్రబాబు నిరాశానిస్పృహలకు లోను కాలేదు. తొలి రోజునుంచే ఆశావహ వైఖరితో పార్టీ శ్రేణుల్ని ముందుకు నడిపిస్తూ ప్రజల తరఫున నిలబడ్డారు. జగన్ ప్రభుత్వం చేసిన అక్రమాలు, పాల్పడిన అవినీతికి సంబంధించిన వివరాలతో అన్ని వేదికల ద్వారా అలుపెరుగని పోరాటాలు చేశారు. ఆ క్రమంలో చంద్రబాబు ఎదుర్కొన్న సవాళ్లు, అవమానాలు బహుశ భారతదేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ ఎదుర్కొని ఉండరు. దేశంలో అత్యంత సీనియర్ రాజకీయ నాయకులలో రెండు, మూడు స్థానాలలో నిలిచే చంద్రబాబునాయుడిని అసెంబ్లీ సాక్షిగా బూతులతో తిట్టిపోసి మానసిక ఆనందం పొందే స్థాయికి ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి దిగజారుతాడని ఎవరు మాత్రం అనుకొంటారు? పైగా, ఉన్నత స్థానంలో ఉండే స్పీకర్.. అందుకు వత్తాసు పలకడంబీ గౌరవ మర్యాదలు గలిగిన మహిళల పేర్లను తీసుకొని దుర్భాషలాడటం వంటి ఘోరాలకు రాష్ట్ర అసెంబ్లీని వేదిక చేసిన పాపం నిస్సందేహంగా నాటి సీఎం జగన్, స్పీకర్ తమ్మినేని సీతారాం లదే. చంద్రబాబునాయుడిని అసెంబ్లీలో తమ సభ్యులు అవమానిస్తుంటే.. జగన్, సీతారాంలు చిరునవ్వులు చిందించారు. కానీ, చివరకు ఏం జరిగింది? వారి సంకుచిత ధోరణి బెడిసి కొట్టింది. అసెంబ్లీ లోపల, బయట మృగప్రవృత్తితో ప్రవర్తించిన నేతల గూబలు గుయ్యిమనేలా ప్రజలు తీర్పు చెప్పారు. ఈ ఎన్నికలలో ప్రజలు ప్రదర్శించిన పరిణితిని ఎంత పొగిడినా తక్కువే అవుతుంది. చంద్రబాబునాయుడి పోరాటాలు, ఉద్యమాలు ప్రతి గడపకు చేరాయి. పవన్ కళ్యాణ్ మాటలు, విమర్శలు అందర్నీ ఆలోచింపజేశాయి. ఐదేళ్లపాటు అప్రజాస్వామిక శక్తులతో పోరాడి ఘన విజయం సాధించిన నాయకుడికి మరో రూపంలో సవాళ్లు ఇపుడు స్వాగతం పలుకుతున్నాయి. 11 సీట్లకు పరిమితమైన జగన్ పార్టీ ఇప్పట్లో కోలుకొనే అవకాశమే లేదు. జగన్ చేసిన పాపాలు రాష్ట్రాన్ని ఏ విధంగా అధోగతిపాలు చేశాయో గమనించిన ప్రజలు అతణ్ణి క్షమిస్తారని అనుకోలేము. అదే సమయంలో ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని నిర్మాణాత్మకంగా జగన్ వ్యవహరిస్తారని కూడా భావించలేము. ఓటమికి సాకులు వెతుక్కునే క్రమంలో జగన్ ఈవీఎంలను తప్పు పట్టడం చూస్తే ఆయనలో ఇసుమంతైన మార్పు రాలేదని అర్థం అవుతుంది. 2019 ఎన్నికల ఫలితాల తర్వాత మీడియా ముందుకు వచ్చి ఈవీఎంల సమర్థత గురించి జగన్ చెప్పిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఆయన ద్వంద్వ ప్రవృత్తిని ఎత్తి చూపుతున్నాయి.ఇంతకుముందు మాదిరిగానే జగన్ ప్రజల్నికాక సొంత మీడియాను, సోషల్ మీడియాను నమ్ముకొంటారు. ఇప్పటికే తన మీడియా ద్వారా తమ పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయంటూ కొన్ని స్వల్ప సంఘటనలను చిలవలు పలవలుగా చేసి దుష్ప్రచారం చేస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఈ తరహా గోబెల్స్ ప్రచారం కొనసాగుతుంది. అయితే, ఇపుడు జగన్ పూర్తి ఆత్మరక్షణలో పడిపోయారు. తన మీద సిబిఐ, ఈడీ కేసులు ఉన్నప్పటికీ గత 5 ఏళ్లుగా కోర్టు వాయిదాలకు వెళ్లకుండా అధికార రక్షణ కవచం అడ్డుపెట్టుకొని ఏదోఒక విధంగా నెట్టుకొచ్చారు. కానీ, ఇపుడు ఆయనకు ఆ వెసులుబాటు ఉండదు. అంతేకాదు.. అధికార దుర్వినియోగానికి పాల్పడి ప్రజాధనాన్ని కొల్లగొట్టినందున పాత కేసులతోపాటు కొత్త కేసుల్ని కూడా జగన్ అనివార్యంగా ఎదుర్కోవలసి ఉంటుంది. ఈ నేపథ్యంలో.. అధికార తెలుగుదేశం పార్టీకి జగన్ నుంచి సమస్యలు ఎదురు కావచ్చునేమో గానీ, సవాళ్లు ఉండే అవకాశం లేదు. కానీ, జగన్ చేసిన విధ్వంసం వల్ల ఉత్పన్నమయిన సమస్యలే కొత్త ప్రభుత్వ పురోగతికి ప్రతిబంధకాలుగా, గుదిబండలుగా మారతాయి. అయితే.. సంక్షోభ పరిస్థితులను, అవరోధాలను, ప్రతికూలతలను విజయవంతంగా ఎదుర్కొని వాటిని అనుకూలతలుగా మార్చుకున్న చరిత్ర చంద్రబాబునాయుడి సొంతం కనుక ప్రజలు ఆయన నుంచి ఆచరణాత్మక పరిపాలన ఆశిస్తున్నారు. అనేక చిక్కులు, సవాళ్లను దాటుకుంటూ ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒడివడిగా అడుగులు వేస్తూ ఓ నూతన అధ్యాయాన్ని లిఖించడానికి ముందుకు సాగుతున్నారు.

# రాజకీయ విదూషకుడుగా మారిన మాజీ సిఎం

- తనే అత్యంత నిజాయితీ పరుడైన వ్యక్తిగా భావన
- జనం సొమ్ములు పంచి ఇచ్చినా సొంత ఆస్థి ఇచ్చినట్టు తలంపు
- ఏమాత్రం ఆత్మ పరిశీలన చేసుకోకుండా ప్రజలపై నిందలు
- నిజాలు చెప్పడం మరచి నిత్యం అబద్దాలనే వండివారుస్తున్న తీరు
- గా తనని తాను పొగుడుకుంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శన




**మన్నవ సుబ్బారావు**
**9949777727**

రాజకీయాల్లో విదూషకుల సంఖ్య పెరిగిపోతోంది. గతంలో కేఏ పాల్ లాంటి వాళ్ళు ఒకరిద్దరే కనిపించేవారు. కానీ ఆ కోవకే జగన్ రెడ్డి వస్తారని అతని మాటలను బట్టి రుజువవుతోంది. జగన్ మీరెందుకు మరీ ఇంత నిజాయతీగా ఉంటున్నారని కొందరు ఆయనను అడుగుతున్నట్లుగా ఇటీవల వెల్లడించారు. తనకి తాను నిజాయతీపరుడిగా, సత్యహరిశ్చంద్రుడి వారసుడిలాగా ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. తానెందుకు ఓడిపోయానో అర్థంకావడం లేదని వాపోతున్నారు. తనని తానే నిందించుకుంటూ, ప్రజలను నిందిస్తూ ఏమాత్రం ఆత్మ పరిశీలన చేసుకోకుండా, ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకోకుండా ప్రజలపై నిందలు మోపుతున్నారు. చంద్రబాబులా అబద్దాలు చెబితే మరో పదిశాతం ఓట్లు వచ్చేవి, మనమే అధికారంలోకి వచ్చేవారమని చెప్పుకొచ్చారు. అధికారం కోసం అబద్దాలు చెప్పడం సరికాదని, తాను అబద్దాలు చెప్పక, వాస్తవాలు మాట్లాడటం వల్లే తాను ఓటమి చెందినట్లుగా చెబుతున్నారు.2019లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జగన్మోహన్ రెడ్డి అబద్దాలు చెప్పని రోజంటూ లేదు. ఆయన చెప్పినవన్నీ అబద్దాలు, అసత్యాలు, అర్ధసత్యాలే. నిజాలు చెప్పడం ఎప్పుడో మర్చిపోయి నిత్యం అబద్దాలనే వండివారిస్తూ పాలన కొనసాగించారు. మద్యం నిషేధం అమలుచేస్తేనే ఓట్లు అడుగుతానని, అమలు చేయకుండా ఓట్లడగడంతో ఓటర్లు వాచి కొట్టారు. ప్రత్యేక హెూదా, సిపీఎస్, పోలవరం, అమరావతి వంటి విషయాల్లో మాటతప్పి, మడమతిప్పి సిగ్గూ, ఎగ్గూ లేకుండా 98శాతం అమలుచేశానని ఇప్పటికీ జబ్బలు చరుచుకుంటున్నారు. రాష్ట్రాభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోలేదు. ఒక్క పరిశ్రమ రాకపోగా.. ఉన్న పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమివేశారు. ఏటా జాబ్ కేలండర్ విడుదల చేస్తానని మాటతప్పారు. దీంతో నిరుద్యోగం పెరిగింది. ఉద్యోగ, ఉపాధి కోసం యువత పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లారు.తానేదో మాటపై నిలబడే వ్యక్తిగా తనని తాను పొగుడుకుంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కౌరవ సామ్రాజ్యంలోకి వెళ్తున్నాం, శకునిలా పాచికలు ఆడలేమంటూ పురాణాల్లోని కథలు వల్లెవేస్తున్నారు. గౌరవ సభను కౌరవ సభగా మార్చి, బూతులను అధికార భాషగా చేసి, మంత్రులు, శాసనసభ్యులతో నిత్యం బూతులనే మాట్లాడించారు. కనీస గౌరవం లేకుండా, ప్రతిపక్ష నాయకులు, వారి కుటుంబసభ్యులపై వ్యక్తిగత దూషణలకు దిగారు. వీటన్నింటిని చూస్తూ, సభలో జగన్మోహన్ రెడ్డి ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ పైశాచిక ఆనందం పొందారు. ఎవరు బాగా సంస్కారహీనంగా మాట్లాడారో వారికి పదోన్నతులు కల్పించారు. ఎన్నికలు ముగిసి నెల రోజులు కాలేదు, రెండు రోజుల క్రితమే సభలో సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు, అప్పుడే ఎదురుదాడి మొదలుపెట్టారు. ప్రత్యేక హెూదా తీసుకురాలేదని చెబుతూ శిశుపాలుడు వంద తప్పుల్లో ఒక తప్పు జరిగి పోయిందని చెప్పడం జగన్ రెడ్డి ఉక్రోషానికి అద్దం పడుతోంది. నిన్నటిదాకా వై నాట్ 175 అని, ఇప్పుడు కాస్త కనికరిస్తూ జాలిపడి 2029 నాటికి తెలుగుదేశానికి సింగిల్ డిజిట్ వస్తాయని ఉత్తరకుమార ప్రగల్బాలు పలుకుతున్నారు. విశాఖలో ప్రమాణస్వీకారం చేస్తున్నట్లు, అక్కడున్న హెూటళ్లు, రైళ్లు, బస్సులు అన్ని బుక్కపోయినట్లు పిట్టలదొరను గుర్తుకుతెచ్చారు. ఏపీలో రాబోయే ఎన్నికల పలితాలు చూసి దేశం నివ్వెరపోతుందని జగన్ రెడ్డి చెబుతుంటే.. ఆ పార్టీ శ్రేణులు కూడా నవ్వుకున్నారు. కానీ వచ్చిన ఫలితాలు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. గెలుపుపై భారీ అంచనాలు పెంచుకున్నారు. ఎమ్మెల్యేలపై బాగా వ్యతిరేకత ఉంది, తనపై ఏదో సానుకూలత ఉన్నట్లు, తననేదో ప్రజలు బాగా ఆరాధిస్తున్నట్లు భ్రమల్లో విహరించారు. జగన్ రెడ్డి తనపై ఇంత వ్యతిరేకతను మూటకట్టుకుని, ఎలాంటి వ్యతిరేకత లేనట్లు ఈవీఎంలపైనా, ప్రజలపైనా నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. 164 స్థానాల్లో ఓడిపోతే అందుకు జగన్ రెడ్డీ బాధ్యత వహించాలి కదా?ఇంత ఘోరంగా ఓడిపోయిన తర్వాత కూడా రాష్ట్ర ప్రజల్లో ఏమాత్రం అతనిపట్ల సానుభూతి కనిపించలేదు. రుషికొండ, పార్టీ కార్యాలయాల నిర్మాణ శైలి చూసిన తర్వాత 11 సీట్లు కూడా ఎందుకు గెలిపించామని ప్రజలు భావిస్తున్నారు. సొంత పార్టీ శ్రేణులు సైతం ఇంకా ఈ ఒంటెద్దు పోకడలు మానుకోలేదని, ఓటమిపై తమ మనోగతాన్ని తెలుసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఐదేళ్లు కళ్లు మూసుకోండి.. మళ్లీ మనమే అధికారంలోకి రాబోతున్నామని కేఏ పాల్ ను మించిన హాస్యాన్ని పండిస్తున్నారు. జగన్ రెడ్డిలో ఎలాంటి మార్పు వచ్చినట్లు కనిపించడం లేదు. కనీసం ఓటమిపై ఎలాంటి సమీక్షలు లేవు. ఆయన రోదనలు, వేదనలు హావభావాలు చూస్తుంటే జాలేస్తోంది. రూ.2.70 లక్షల కోట్లు డీబీటీ ద్వారా తను కష్టపడి సంపాదించిన సొమ్మును అక్కచెల్లెళ్లలకు, అవ్వాతాతలకు పంచినట్లుగా తెగ బాధపడ్డారు. అక్కచెల్లెమ్మల ప్రేమలు, అవ్వాతాతల అప్యాయతలు ఏమయ్యాయని రోదిస్తున్నారు. ఇన్నిసార్లు బటన్ నొక్కినా కానీ ప్రజలు తననెందుకు మోసం చేశారని పదేపదే వాపోతున్నారు. రాష్ట్రంలో జరిగింది పాలన కాదు పీడన. మేం పన్నుల రూపంలో చెల్లించిన సొమ్మును తిరిగి మాకే చెల్లించారు. సిద్ధం సిద్ధం అంటూ మాపై యుద్ధం చేశారని ప్రజలు భావించారు. బటన్ నొక్కుడు కంటే బొక్కుడు ఎక్కువైందని ఆలస్యంగా గ్రహించారు.ఓటమిపై ఇప్పటికీ సరైన విశ్లేషణ కానీ, వైసీపీ నేతల నుంచి అభిప్రాయాలు తెలుసుకోకుండా పదేపదే ఆత్మస్తుతి, పరనిందకు పాల్పడుతున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి చేయని దుర్మార్గం లేదు. ప్రజాసమస్యలను పరిష్కరించకుండా ప్రతిపక్ష నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారు. అక్రమ కేసులతో వేధించారు. ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి, మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు తమ విధులను, బాధ్యతలను మర్చిపోయి అజ్ఞానంతో, అహంకారంతో ప్రజలపై స్వారీ చేశారు. దోచుకో దాచుకో అనే నినాదంతో ముందుకు వెళ్లారు. జగన్ రెడ్డి ఐ ప్యాక్ సర్వేలనే పూర్తిగా నమ్మారు. దీని ఆధారంగా ఆయా నియోజకవర్గాల్లో ఇంఛార్జ్ లను మార్చారు. అయినా ప్రజల నమ్మకాన్ని సాధించలేకపోయారు. గత ఎన్నికల్లో వైఎస్ వివేకా హత్యను, కోడికత్తి లాంటి డ్రామాలను సానుభూతి కోసం వాడుకున్నారు. ఈ ఎన్నికల్లో కూడా గులకరాయి డ్రామా ఆడారు. అయినా ప్రజలు విశ్వసించలేదు. సొంత తల్లికి, చెల్లికే న్యాయం చేయని వ్యక్తి ప్రజలకేం న్యాయం చేస్తారని ఓటర్లు భావించారు.ఎంతో పవిత్రమైన అసెంబ్లీలో సైతం జగన్ రెడ్డి ప్రవర్తించిన తీరు, ఆయన హావభావాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉన్నాయి. నూతన శాసనసభ కొలువుదీరిన తొలిరోజు పట్టుమని పది నిమిషాలు కూడా సభలో ఉండలేదు. ప్రధాన ప్రతిపక్ష నేత హెూదా లేనప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు జగన్ రెడ్డి విషయంలో ఎంతో ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రదర్శించారు. ప్రతిపక్ష వైకాపా సభ్యుల గౌరవానికి భంగం కలగకుండా హుందాగా వ్యవహరించారు. ప్రమాణం చేసిన తర్వాత వెంటనే బయటకు వెళ్లారు. దీనిని బట్టి హుందాగా ఓటమిని స్వీకరించలేని స్థితిలో జగన్ రెడ్డి ఉన్నారు.అసెంబ్లీ స్పీకర్ గా చింతకాయల అయ్యన్నపాత్రుడి కార్యక్రమానికి అధికార పక్షంతో పాటు ప్రతిపక్ష నేతలు కూడా హాజరై సభాపతి స్థానంలో కూర్చోబెట్టడం ఆనవాయితీ. జగన్ రెడ్డి కనీసం ఆ సభా సాంప్రదాయాలను కూడా మంటగలుపుతూ సభాపతి ఎన్నికకు గైర్హాజరయ్యారు. పులివెందుల పర్యటనలోనూ సొంత పార్టీ నేతల నుంచి జగన్ రెడ్డికి నిరసన వ్యక్తమైంది. ప్రజల విశ్వాసం కోల్పోయినప్పుడు ఆత్మపరిశీలన చేసుకుని జరిగిన పొరపాట్లను చక్కదిద్దుకోవాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏవో తప్పులు చేస్తారు, తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని ఎదురుచూస్తూ కూర్చోవడం వివేకవంతుల లక్షణం కాదు. పార్టీ యంత్రాంగానికి లేనిపోని ఆశలు కల్పించి వారిని ఆ భ్రమల్లోనే ఉంచాలనుకోవడం సహేతుకం కాదు. ప్రజా సమస్యలపై పోరాడి వాటి పరిష్కారం కోసం పాలకపక్షంపై ఒత్తిడి తీసుకురావాలి. తద్వారా ప్రజల మన్ననలు పొందాలి. ముందుగా తాను చేసిన తప్పులను, వైఫల్యాలను హుందాగా అంగీకరించాలి. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటూ జగన్ రెడ్డి భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే కనీసం ప్రతిపక్ష నేతగా, పార్టీగా ప్రజలు గుర్తిస్తారు.

# అనర్హులకు రేషన్ కార్డులతో ప్రజాధనం వృథా

- అనర్హులకు రేషన్ కార్డులతో ప్రజాధనం వృథా
- ప్రతి స్కీమ్ కు రేషన్ కార్డే 'ట్రంప్ కార్డ్'కొత్తవి జారీ చేస్తే 'కోటి' రేషన్ కార్డులు
- 360 డిగ్రీస్' ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం
- గతంలో రద్దు చేస్తే తీవ్ర విమర్శలు..
- 'బీపీఎల్' ప్రమాణాలను పెంచి రూల్స్ వర్తింపజేయాలి

**-ఫిరోజ్ ఖాన్,**
**9640466464**



అర్హులందరికీ రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. అనర్హులకు రేషన్ కార్డులు తొలగిస్తామని స్పష్టం చేశారు. అయితే ఆ ధైర్యం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేయగలదా? అనే అనుమానం వ్యక్తమవుతున్నది. రాష్ట్రంలో ఇప్పటికే 90 లక్షలకు పైగా రేషన్ కార్డులు ఉన్నాయి. మరో 10 నుంచి 15 లక్షల రేషన్ కార్డుల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. మరోవైపు రేషన్ కార్డులతో ఆధార్ కార్డ్ లింక్ ప్రక్రియ కొనసాగుతున్నది. దీని గడువును కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 30 వరకు పొడిగించింది.ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వాటి అమలుకు కసరత్తు ప్రారంభించింది. 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన పేరిట గ్రామ, పట్టణ, వార్డుల్లో కార్యక్రమాలు నిర్వహించి అభయహస్తం పేరిట దరఖాస్తులను స్వీకరించింది. దీంతోపాటు కొత్త రేషన్ కార్డుల కోసం సైతం దరఖాస్తులను తీసుకున్నది. ఇందులో సుమారు పది లక్షల మంది వరకు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే మరో ఐదు లక్షల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. దీంతో సుమారు 15 లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు తెలుస్తున్నది. కొత్త వాటిని జారీ చేస్తే రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య కోటి దాటే అవకాశముంది.కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలైనా.. లేదా ఆరోగ్యశ్రీ లాంటి ఏ ఇతర సంక్షేమ పథకాలైనా వాటి ద్వారా లబ్ధి పొందాలంటే రేషన్ కార్డ్ తప్పనిసరి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ఆహార భద్రత కార్డులు కేవలం రేషన్ కోసమేనని చాలా సార్లు ప్రకటించిన.. ప్రతి పథకానికీ రేషన్ కార్డునే ప్రామాణికంగా తీసుకున్నది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబమని నిరూపించేందుకు రేషన్ కార్డే ట్రంప్ కార్డ్ గా మారింది. ఇప్పటికే రాష్ట్రంలో అమలు చేస్తున్న గృహజ్యోతి, మహాలక్ష్మిలోని గ్యాస్ సిలిండర్ స్కీమ్స్ కు రేషన్ కార్డు తప్పనిసరిగా మారింది. ఇందిరమ్మ ఇండ్లు, చేయూత వంటి స్కీమ్స్ ప్రయోజనాలు సైతం రేషన్ కార్డు ఉంటేనే అందుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆరోగ్యశ్రీ వైద్య సేవలు కూడా రేషన్కార్డు ఉన్నవారికే అందుతున్నాయి. దీంతోపాటు స్థానిక ధ్రువీకరణ, ఆదాయ ధ్రువపత్రం మంజూరు కూడా అధికారులు రేషన్కార్డు అడుగుతున్నారు. దీంతో రేషన్ కార్డు ఎంత ఇంపార్టెంటో ప్రజలకు అర్థమైంది.రేషన్ కార్డుల కోసం అర్హులను గుర్తించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో కొన్ని మార్గదర్శకాలు విడుదల చేశాయి. అనర్హులు సైతం రేషన్ కార్డు ద్వారా వివిధ ప్రయోజనాలను పొందుతున్నట్లు గుర్తించి.. వారి రేషన్ కార్డులను తొలగించేందుకు కసరత్తు సైతం చేశాయి. కరోనా అనంతరం అనర్హులు తమ రేషన్ కార్డులను స్వచ్ఛందంగా ప్రభుత్వానికి సరెండర్ చేయాలని కేంద్రం స్పష్టం చేసింది. లేకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. వంద చదరపు మీటర్ల కంటే ఎక్కువ నిడివి గల ఇల్లు లేదా ఫ్లాట్, కారు లేదా ట్రాక్టర్, గ్రామంలో రూ.2 లక్షల ఎక్కువ వార్షికాదాయం, నగరాల్లో రూ.3 లక్షల కంటే ఎక్కువ వార్షికాదాయం గల వారు సంబంధిత తహసీల్దార్కు లేదా డీఎస్వో ఆఫీసులో గానీ రేషన్ కార్డు సరెండర్ చేయాలని కేంద్రం పేర్కొన్నది. అంతేకాకుండా ఆరు నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు రేషన్ కార్డు ద్వారా ఆహార ధాన్యాలు సేకరించని వారి రేషన్ కార్డులను సైతం రద్దు చేయవచ్చనే ఆలోచన చేసింది.కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం '360 డిగ్రీస్' అనే సాఫ్ట్ వేర్ ను తయారు చేయించింది. ఎన్ఐసీ, ఐటీ తదితర శాఖలు సంయుక్తంగా రూపొందించిన ఈ సాఫ్ట్ వేర్ లో ఆదాయపు పన్ను చెల్లించే వారు, ఉద్యోగులు.. ఇలా పౌరులకు సంబంధించి వివిధ శాఖల నుంచి సేకరించిన సమాచారాన్ని పొందుపర్చింది. దీని ద్వారా కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను ఆధార్ నంబర్ల ద్వారా జల్లెడ పట్టింది. ఒకవేళ ఈ సాఫ్ట్ వేర్ లో దరఖాస్తుదారుడికి సమాచారం దొరికితే సదరు అప్లికేషన్ ను తిరస్కరించాలని భావించింది. లేకపోతే సదరు దరఖాస్తును సంబంధిత జిల్లా అధికారులకు పంపేందుకు సిద్ధమైంది. అనర్హులకు చెక్ పెట్టేందుకు ఈ సాఫ్ట్ వేర్ ను ఉపయోగిస్తున్నట్లు అప్పట్లో పౌరసరఫరాల శాఖ చెప్పింది. అంతేకాకుండా కొత్త నిబంధనలు సైతం అప్పటి ప్రభుత్వం తయారు చేసినట్లు ప్రచారం జరిగింది. దరఖాస్తుదారుడు తెలంగాణకు చెందిన వాడై ఉండాలని, ప్రభుత్వ ఉద్యోగం, ఇన్ కం ట్యాక్స్ చెల్లించే వారు, కార్లు, బంగ్లాలు ఉన్న వారు, మూడున్నర ఎకరాల కంటే ఎక్కువ భూమికి రైతుకు బంధు తీసుకుంటున్న వారు.. రేషన్ కార్డులకు అనర్హులుగా ప్రకటించాలని గత ప్రభుత్వం భావించినట్లు ప్రచారం జరిగింది. అయితే ఈ 360 డిగ్రీస్ సాఫ్ట్ వేర్ ఫెయిల్ అయినట్లు అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఎంతో మంది అర్హుల దరఖాస్తులు సైతం ఈ సాఫ్ట్ వేర్ వల్ల రిజెక్ట్ అయ్యాయని విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ముందుకు సాగించలేదు.రేషన్ షాపుల్లో సరకుల కోటా చాలా వరకు మిగిలిపోతుండడంతో గత ప్రభుత్వం పరిస్థితి గురించి ఆరా తీసింది. చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేసే సరకులను చాలా మంది తీసుకోవడం లేదని గుర్తించింది. చాలా మంది ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందడానికే మాత్రమే రేషన్ కార్డులను తీసుకున్నారని తేల్చింది. ఈ క్రమంలో ఆదాయపు పన్ను చెల్లించేవారు, కారు కలిగి ఉన్న వారు.. ఇలా పలు రకాలుగా వివరాలను ఆయా శాఖల నుంచి సేకరించింది. ఆ సమాచారం ఆధారంగా కొందరి కార్డులను తొలగించింది. ఆ లెక్కన ఒక్క హైదరాబాద్ జిల్లాలోనే లక్షకు పైగా కార్డులను రద్దు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగానూ చాలా కార్డులు రద్దయ్యాయి. దీంతో అప్పుడు పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.

(మిగతా రేపటి సంచికలో)

# ఏపీలో బ్లాక్ చేసిన న్యూస్ చానళ్లను పునరుద్ధరించండి

- సాక్షి, టీవీ9, ఎన్టీవీ, 10టీవీ చానళ్లకు ఢిల్లీ హైకోర్టు ఊరట
- చానళ్లను పునరుద్ధరించాలని 15 మంది ఎంఎస్ఓలకు ఆదేశాలు
- ఢిల్లీ హైకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన ఎన్ బీఎఫ్, ఎన్ బీడీఏ



న్యూఢిల్లీ... ఏపీలో సాక్షి, టీవీ9, ఎన్టీవీ, 10టీవీ ప్రసారాలను పునరుద్ధరించాలంటూ ఢిల్లీ హైకోర్టు నేడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. భావవ్యక్తీకరణ స్వేచ్ఛను ఎవరూ అడ్డుకోజాలరని న్యాయస్థానం స్పష్టం చేసింది. బ్లాక్ చేసిన చానళ్లను వెంటనే పునరుద్ధరించి, ప్రసారం చేయాలని ఆదేశించింది. ఈ మేరకు 15 మంది ఎంఎస్ఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ హైకోర్టు తీర్పుపై జాతీయ స్థాయి మీడియా సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. న్యూస్ బ్రాడ్ కాస్టర్స్ ఫెడరేషన్ (ఎన్ బీఎఫ్), న్యూస్ బ్రాడ్ కాస్టర్స్ అండ్ డిజిటల్ అథారిటీ (ఎన్ బీడీఏ) ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను స్వాగతించాయి. బ్లాక్ చేసిన న్యూస్ చానళ్లను పునరుద్ధరించాలని ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం అని ఎన్ బీఎఫ్ అభివర్ణించింది. భావ ప్రకటన స్వేచ్ఛ హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం వంటిదని, ఢిల్లీ హైకోర్టు తీర్పుతో ఆ విషయం మరోసారి స్పష్టమైందని వివరించింది. ఆంధ్రప్రదేశ్ లో కొత్త ప్రభుత్వం వచ్చాక కేబుల్ ఆపరేటర్లపై ఒత్తిడి తీసుకువచ్చారని ఆరోపించింది. ఇక, ఎన్ బీడీఏ స్పందిస్తూ... ఏ అంశాలు ప్రసారం చేయాలన్న దానిపై న్యూస్ చానళ్లకు స్వతంత్రత ఉంటుందన్న విషయాన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని హితవు పలికింది. మీడియా స్వేచ్ఛలో ఎలాంటి జోక్యాలు ఉండరాదని స్పష్టం చేసింది.

# స్పీకర్ పదవికి తప్పని పోరు

- ఎన్డీయే, విపక్ష ఇండియా కూటమి మధ్య కుదరని ఏకాభిప్రాయం
- ఓం బిర్లాతో మరోసారి స్పీకర్ గా నామినేషన్
- తన అభ్యర్థిగా రంగంలోకి కాంగ్రెస్ ఎంపీ కొడికున్నిల్ సురేష్ ను దించిన ఇండియా
- కూటమి ఏకపక్షంగా ఎంపిక చేసిందని తృణమూల్ కాంగ్రెస్ అలక
- సాంప్రదాయానికి విరుద్ధంగా అధికార పార్టీ వ్యవహరిస్తోందని విపక్షం ఆగ్రహం
- డిప్యూటీ స్పీకర్ పదవి కూడా ప్రతిపక్షాల తరపు అభ్యర్థి ఖాయమన్న నేతలు





న్యూఢిల్లీ.. 18వ లోక్ సభలో స్పీకర్ పోస్టుపై అధికార ఎన్డీయే, విపక్ష ఇండియా కూటమి మధ్య ఏకాభిప్రాయం కుదిరిందని అంతా భావిస్తున్న తరుణంలో ట్విస్ట్ చోటు చేసుకుంది. తొలుత విపక్షాలకు డిప్యూటీ స్పీకర్ ఇస్తామని, కాబట్టి స్పీకర్ గా తాము నిలబెట్టే అభ్యర్థికి మద్దతివ్వాలని కోరిన అధికార ఎన్డీయే.. చివర్లో ప్లేటు ఫిరాయించింది. స్పీకర్ అభ్యర్థిగా గత లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను మరోసారి నిలబెట్టింది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇండియా కూటమి కాంగ్రెస్ సీనియర్ ఎంపీ కే సురేశ్ తో స్పీకర్ గా నామినేషన్ వేయించింది. ఎన్డీయే కూటమి ఓం బిర్లాతో మరోసారి స్పీకర్ గా నామినేషన్ వేయించిన నేపథ్యంలో.. చివరి నిమిషంలో ఇండియా కూటమి కేరళలోని మావెలిక్కర సీటు నుంచి ఎనిమిదోసారి కాంగ్రెస్ ఎంపీగా గెలిచిన కొడికున్నిల్ సురేశ్ ను రంగంలోకి దింపింది. వాస్తవానికి లోక్ సభలో అత్యంత సీనియర్ ఎంపీ అయిన సురేశ్ ను ప్రొటెం స్పీకర్ గా ఎంపిక చేయాలని విపక్షం కోరినా ఎన్డీయే పట్టించుకోలేదు. చివరికి ఆయన రెగ్యులర్ స్పీకర్ అభ్యర్థిగా ఇవాళ నామినేషన్ వేయాల్సి వచ్చింది. దీంతో ఓం బిర్లా, సురేశ్ మధ్య లోక్ సభ స్పీకర్ ఎన్నిక జరగబోతోంది. వాస్తవానికి లోక్ సభ స్పీకర్ పదవిని గెల్చుకోవడానికి ఎన్డీయే వద్ద తగినంత బలం ఉంది.

అయితే దశాబ్దాలుగా సంప్రదాయంగా వస్తున్న విపక్షాలకు డిప్యూటీ స్పీకర్ పోస్టు విషయంలో ఎన్డీయే తొలుత సరే అని చెప్పి ఇవాళ మౌనంగా ఉండిపోయింది. అలాగే స్పీకర్ గా గత లోక్ సభలో రికార్డు స్థాయిలో 115 మంది విపక్ష ఎంపీలను సస్పెండ్ చేసి చెడ్డపేరు మూటగట్టుకున్న ఓం బిర్లాకు మరోసారి అవకాశం ఇవ్వడంపై ఇండియా కూటమి గుర్రుగా ఉంది. దీంతో చివరి నిమిషంలో చేసేది లేక స్పీకర్ పోస్టుకు విపక్షం అభ్యర్థిని నిలబెట్టింది. తాజా ఎన్నికల్లో మావెలిక్కర ఎంపీ స్థానం నుంచి గెలిచిన సురేశ్.. గతంలో నాలుగు సార్లు ఇదే సీటు నుంచి విజయం సాధించారు. అలాగే అదూర్ నియోజకవర్గం నుండి కూడా నాలుగు సార్లు ప్రాతినిధ్యం వహించారు. తొలిసారి 1989లో లోక్సభకు ఎన్నికైన సురేష్.. 2009 నుండి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని రెండవ యూపీఏ ప్రభుత్వంలో కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రిగా పనిచేసారు. 2021లో కేరళ కాంగ్రెస్ చీఫ్ పదవికి పోటీపడిన సురేష్ ఇప్పుడు పార్టీ అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడుగా, కాంగ్రెస్ కేరళ యూనిట్ వర్కింగ్ ప్రెసిడెంట్గా కూడా ఉన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా కూడా గతంలో పనిచేశారు.

### ఇండియాలో చిచ్చు

లోక్సభ స్పీకర్ పదవికి అభ్యర్థి ఎంపిక ఇండియా కూటమిలో చిచ్చు పెట్టింది. ప్రతిపక్షాల తరపున స్పీకర్ పదవికి కె.సురేష్ను కాంగ్రెస్ ఏకపక్షంగా ఎంపిక చేసిందని తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఆరోపిస్తోంది. స్పీకర్ పదవికి కె.సురేష్ను పోటీపెట్టేముందు తమను సంప్రదించలేదని తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభిషేక్బెనర్జీ పార్లమెంటు బయట మంగళవారం మీడియాకు తెలిపారు. 'మమల్ని ఎవరూ సంప్రదించలేదు. చర్చ జరగలేదు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ ఏకపక్షంగా కె.సురేష్ను స్పీకర్ పదవికి పోటీలో నిలబెట్టింది'అని అభిషేక్ బెనర్జీ మీడియాకు చెప్పారు. ఈ పరిణామంతో తృణమూల్ కాంగ్రెస్ స్పీకర్ ఎన్నికలో పాల్గొంటుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. కాగా, 18వ లోక్సభ స్పీకర్ ఎన్నిక బుధవారం(జూన్26) జరగనుంది. స్పీకర్ ఎన్నికకు సహకరించాల్సిందిగా ప్రతిపక్షాలను బీజేపీ కోరినప్పటికీ అవి అంగీకరించలేదు. సాంప్రదాయానికి విరుద్ధంగా డిప్యూటీ స్పీకర్ పదవి కూడా ప్రతిపక్షానికి ఆఫర్ చేయకపోవడంతో స్పీకర్ పదవికి ప్రతిపక్షాలు అభ్యర్థిని పోటీ పెట్టాయి.

# అయోధ్య రామమందిర గర్భగుడిలోకి వర్షం నీళ్లు



అయోధ్య రామాలయానికి చిల్లులు పడ్డాయి. శనివారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి ఆలయ పైకప్పు నుంచి వర్షం నీరు గర్భగుడిలోకి ప్రవేశించాయి. ఈ విషయాన్నిస్వయంగా ఆలయ ప్రధాని పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ తెలిపారు. ఆలయ నిర్మాణంలో ఇంజనీర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. వర్షం నీరు ఆలయం లోపలికి రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను దాస్ కోరారు. సమాచారం తెలుసుకున్న ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా ఆలయానికి చేరుకుని పరిశీలించారు. పైకప్పునకు మరమ్మతులు చేసి వాటర్ప్రూఫ్గా మార్చాలని ఆదేశాలు జారీ చేశారు. ఆలయ నిర్మాణ పురోగతి గురించి మిశ్రా విలేకరులతో మాట్లాడారు. మొదటి అంతస్తు పనులు కొనసాగుతున్నాయని,
ఈ ఏడాది జూలై నాటికి పూర్తవుతాయని చెప్పారు. డిసెంబర్ నాటికి ఆలయ నిర్మాణం మొత్తం పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఇంత పెద్ద ఇంజినీర్లు ఉన్నా..' ఆచార్య సత్యేంద్ర దాస్ విలేకరులతో మాట్లాడుతూ.. "శనివారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి ఆలయ పైకప్పు నుండి గర్భగుడిలోకి నీళ్లు చేరాయి. రామ్లల్లా విగ్రహం ముందు పూజారి కూర్చునే చోట, దర్శనం కోసం వీఐపీలు కూర్చునే ప్రదేశంలో వర్షం నీళ్లు వచ్చి చేరాయి. దేశం నలుమూలల నుంచి వచ్చిన ఇంజనీర్లు రామమందిరాన్ని నిర్మించారు. వర్షం కురిస్తే పైకప్పు నుంచి లీక్ కావడం ఆశ్చర్యంగా ఉంది. ఇంత పెద్ద ఇంజనీర్ల దగ్గరుండి నిర్మించిన ఆలయంలో ఇలా జరగకూడదు." అని చెప్పారు. వర్షానికి అయోధ్యలోని రాంపథ్ రోడ్డు దాని పరిసరాలు చిత్తడిగా మారాయి. మురుగునీరు ఆలయ సమీపంలోని ఇళ్లలోకి ప్రవేశించాయి. జల్వాన్పురా నుంచి హనుమాన్గర్హి భక్తిపథ్ వరకు మురుగు నీరు ఇళ్లలోకి చేరాయి. 'సిబ్బంది తొలగిస్తున్నారు' రాంపథ్ వీధుల్లో మురుగు నీరు ఇళ్లలోకి చేరడంపై అయోధ్య మేయర్ గిరీష్ పతి త్రిపాఠి స్పందించారు. మున్సిపాలిటీ సిబ్బంది ఇళ్లలోంచి నీటిని తొలగిస్తున్నారని చెప్పారు. వర్షం నీళ్లు గర్భగుడిలోకి ప్రవేశించడాన్ని కాంగ్రెస్ పార్టీ తప్పుబట్టింది. ఆలయ నిర్మాణంలో అధికార భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అవినీతికి పాల్పడిందని ఆరోపించింది. "అది అమరవీరుల శవపేటికలు కావచ్చు లేదా ఆలయమూ కావచ్చు. బిజెపి అవినీతికి అవకాశాలుగా మారాయి." అని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ అజయ్ రాయ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. "కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన రామమందిరం గర్భగుడిలో తొలి వర్షానికే పైకప్పు లీకవుతుంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదని ప్రధాన అర్చకుడు సత్యేంద్ర దాస్ ప్రకటనతో స్పష్టమైంది. ఇది మాత్రమే కాదు..రాంపాత్ రహదారి కూడా దెబ్బతింది. కేవలం ఎన్నికల ప్రయోజనాల కోసమే హడావుడిగా నిర్మాణాలు చేపట్టింది. అయోధ్యను బీజేపీ అవినీతికి కేంద్రంగా మార్చింది. స్థానికులకు సరైన పరిహారం ఇవ్వకుండా అన్యాయం చేశారు. " అని అజయ్ రాయ్ పేర్కొన్నారు.

# నేడు రాజ్యాంగంపై 'ప్రేమ' నాటకాలు

**నాడు ఎమర్జెన్సీ విధించినదెవ్వరు**

**కాంగ్రెస్ పై ప్రధాని మోడీ మరోసారి మండిపాటు**



డిల్లీ: దేశంలో అత్యయిక స్థితి ఏర్పడి మంగళవారం నాటికి 49 ఏళ్లు పూర్తయి 50వ ఏడాదిలోకి అడుగుపెడుతున్నాం. ఈసందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎక్స్ వేదికగా సుదీర్ఘ పోస్టు పెట్టారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు భాజపా ప్రయత్నిస్తోందంటూ కాంగ్రెస్ చేస్తోన్న ఆరోపణలకు ప్రధాని గట్టిగా బదులిచ్చారు. రాజ్యాంగాన్ని తుంగలోకి తొక్కి దేశాన్ని జైల్లో పెట్టింది వారేనంటూ హస్తం పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "ఎమర్జెన్సీని ఎదిరించిన మహనీయులందరికీ నివాళులర్పించే రోజు ఇది. ప్రజల ప్రాథమిక స్వేచ్ఛను కాంగ్రెస్ ఎలా అణగదొక్కిందో.. ప్రతీ భారతీయుడు గౌరవించే దేశ రాజ్యాంగాన్ని ఎలా తుంగలో తొక్కారో నాటి చీకటిరోజులే మనకు గుర్తు చేస్తాయి. కేవలం అధికారాన్ని కాపాడుకోవడం కోసం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విధానాలను విస్మరించి దేశం మొత్తాన్ని జైల్లో పెట్టింది. ఆ పార్టీని వ్యతిరేకించిన వారిని హింసించారు. బడుగు, బలహీన వర్గాలను లక్ష్యంగా చేసుకుని దారుణమైన విధానాలను అమల్లోకి తెచ్చారు" అని మోదీ నాటి పరిస్థితులను గుర్తుచేశారు. "నాడు ఎమర్జెన్సీని విధించిన వారికి (కాంగ్రెస్) ఇప్పుడు రాజ్యాంగంపై ప్రేమను వ్యక్తపరిచే హక్కు లేదు. ప్రతికా స్వేచ్ఛను నాశనం చేయడానికి ఎన్నో బిల్లులు తీసుకొచ్చారు. ఫెడరల్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. రాజ్యాంగంలోని ప్రతీ అంశాన్ని ఉల్లంఘించారు. నాటి సంకుచిత, కుటిల మనస్తత్వం ఆ పార్టీ నేతల్లో ఇంకా సజీవంగానే ఉంది. రాజ్యాంగంపై తమకున్న అయిష్టాన్ని దాచిపెట్టి వారు ఇప్పుడు నటిస్తున్నారు. కానీ చేష్టల్లో వారి ప్రవర్తనను ప్రజలు అర్థం చేసుకున్నారు. అందుకే పదేపదే వారిని తిరస్కరిస్తున్నారు" అంటూ లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమిని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష ఇండియా కూటమి పలుమార్లు రాజ్యాంగం మార్పు అంశాన్ని లేవనెత్తిన సంగతి తెలిసిందే. ఎన్డీయే మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని ఏకపక్షంగా మార్చేస్తారని విపక్ష నేతలు ఆరోపించారు. దీన్ని మోదీ సర్కారు ఎప్పటికప్పుడు కొట్టిపారేసింది. 18వ లోక్సభ తొలి సమావేశాల ప్రారంభ సమయంలోనూ రాజ్యాంగ ప్రతులను పట్టుకుని విపక్షాలు నిరసన వ్యక్తంచేశాయి. అయితే, ఈ సమావేశాలకు ముందు ప్రధాని మాట్లాడుతూ ఎమర్జెన్సీ అంశాన్ని ప్రస్తావించారు. అత్యయిక స్థితి దేశ చరిత్రపై మాయని మచ్చ అని, నాటి పొరపాటు భవిష్యత్తులో మళ్లీ జరగొద్దని అన్నారు.

## జీవన్ రెడ్డిని కోల్పోయేందుకు కాంగ్రెస్ సిద్ధంగా లేదు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జీవన్ రెడ్డిని వదులుకోవడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరికపై తనను సంప్రదించలేదని గురువుగా ఉన్న నేపథ్యంలో ఆయన మంగళవారం జీవన్ రెడ్డిని కలిసి చర్చలు జరిపారు. జీవన్ రెడ్డి మనస్తాపానికి కారణాలను అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్తామన్న భట్టి కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని చక్కదిద్దేందుకు కృషి చేశారని కితాబు ఇచ్చారు. పార్టీ నాయకత్వం జీవన్ రెడ్డితో మాట్లాడుతోందని వెల్లడించారు. జీవన్ రెడ్డిని కోల్పోయేందుకు తమ పార్టీ సిద్ధంగా లేదని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్ర వెల్లడించారు.

## చేతిలో రాజ్యాంగ ప్రతితో రాహుల్ గాంధీ ఎంపీగా ప్రమాణ స్వీకారం



న్యూఢిల్లీ , నేషనల్ బ్యూరో: పార్లమెంట్లో సోమవారం ప్రధాని నరేంద్ర మోడీ, కేబినెట్ మంత్రుల ప్రమాణ స్వీకారం పూర్తవగా, మంగళవారం మిగిలిన ఎంపీల ప్రమాణస్వీకారం జరిగింది. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ కీలకనేత, రాయ్బరేలీ ఎంపీ రాహుల్ గాంధీ ప్రమాణం చేశారు. రాహుల్ గాంధీ ప్రమాణం చేయడానికి పిలిచిన సమయంలో ఇండియా కూటమి సభ్యులంతా బల్లలు చరిచి, భారత్ జోడో నినాదాలు వినిపించారు. రాహుల్ గాంధీ ప్రమాణం చేయడానికి ముందు కొద్దిసేపు చేత్తో భారత రాజ్యాంగం ప్రతిని పట్టుకున్నారు. ప్రమాణం పూర్తయిన తర్వాత జై రాజ్యాంగం అంటూ నినదించారు. అనంతరం ఇండియా కూటమి ఎంపీలందరూ కూడా ఇదే తరహాలో రాజ్యాంగ ప్రతిని చేత్తో పట్టుకుని ప్రమాణం చేయడం విశేషం. కాగా, ఈ ఏడాది లోక్సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్, రాయ్బరేలీ నుంచి పోటీ చేసి భారీ మెజారిటీతో గెలిచిన సంగతి తెలిసిందే. రెండుచోట్లా గెలవడంతో వయనాడ్ స్థానాన్ని వదులుకుని రాయ్బరేలీ నుంచి ఎంపీగా కొనసాగేందుకు ఇటీవల నిర్ణయించారు. వయనాడ్ నియోజకవర్గం నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేయనున్నారు.

# పదవి కాపాడుకునేందుకు ఢిల్లీకి చక్కర్లు

- పడకేసిన ప్రజాపాలన.. శాంతిభద్రతలు గాలికి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యాలను ఎండగట్టిన ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్
- 6 నెలల్లో వరుస కుంభకోణాలు, కుతంత్రాలు, ఫిరాయింపులు తెరపైకి
- కేసీఆర్ కనుసన్నల్లోనే కాంగ్రెస్ లోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..రాజ్యాంగానికి తూట్లు పొడిచి బిజెపిపై దుష్ప్రచారమా..?



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి 6 నెలలు గడిచినా పాలనపై పట్టు సాధించలేకపోయారని డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఎద్దేవా చేశారు. కేవలం పరిపాలనలో పట్టు నిలుపుకోవడం కోసమే మూకుమ్మడిగా ఐఏఎస్, ఐపీఎస్ లను బదిలీలు చేస్తోందన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మాట్లాడారు.
రేవంత్ రెడ్డి పరిపాలనను గాడిలో పెట్టేందుకు కిందామీద పడుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. ఢిల్లీ పెద్దల మెప్పు పొంది, తన సీఎం పదవిని కాపాడుకోవడంపైనే రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారని.. ప్రజాపాలనను గాలికొదిలేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచినా మంత్రివర్గ విస్తరణతో పాటు కార్పొరేషన్ల నియామకాలు చేయలేకపోవడం రేవంత్ రెడ్డి అసమర్థతకు నిదర్శనమన్నారు. మంత్రివర్గ విస్తరణ, కార్పొరేషన్ల నియామకాలు, రాజకీయ ప్రచారం కోసం, పీసీసీ అధ్యక్షుడిని ఎంపిక చేసుకునేందుకే రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. ఈ ప్రయత్నాల్లో భాగంగానే 11 సార్లు ఢిల్లీ వెళ్లారని, రాష్ట్రంలో పరిపాలనపై, ప్రజా సమస్యలపై మాత్రం ఎలాంటి శ్రద్ధ చూపలేదంటూ ఎన్.వి.ఎస్.ఎస్. మండిపడ్డారు. ఇక రేవంత్ రెడ్డి ఢిల్లీలోనే క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకొని అక్కడి నుంచే పాలన చేసుకోవాలంటూ చురకలు అంటించారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మూడు హత్యలు, ఆరు మానభంగాలుగా పాలనాతీరు మారిందని, రాష్ట్రం నేరాలతో విలయతాండవంగా మారిందని నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ప్రభుత్వ పథకాల్లో కుంభకోణాలు రోజుకొకటి వెలుగులోకి వస్తున్నాయని ఎన్వీఎస్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసమర్థతతో కుంభకోణాల్లో పాత్రులైన అధికారులు పలాయనం చిత్తగించారన్నారు. రాష్ట్రంలోని వేలాది ఎంఎస్ఎంఈలకు కోట్లాది రూపాయల బకాయిలను చెల్లించకుండా ఎంఎస్ఎంఈలకు సంబంధించి కొత్త విధానాలు ప్రవేశపెడుతామనడం సిగ్గుచేటని మండిపడ్డారు. కేసీఆర్ కనుసన్నల్లోనే కాంగ్రెస్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికలు జరుగుతున్నాయంటూ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, కుంభకోణాల నుంచి కాపాడుకునేందుకే ఎమ్మెల్యేల ఫిరాయింపుల పర్వాన్ని నడిపిస్తున్నారంటూ ఆరోపించారు. అందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలను కాపాడే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించి, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను తుంగలో తొక్కి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని అన్నారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన కాంగ్రెస్ పార్టీపై బిజెపి నిందలు మోపడం దుర్మార్గమని మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ పదేపదే దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా కాంగ్రెస్ తన వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు.

# కమిషన్‌ను రద్దు చేయండి



హైదరాబాద్... బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మరోసారి హైకోర్టు )ను ఆశ్రయించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో రైల్ రోకోకు పిలుపునిచ్చారంటూ పోలీసులు తనపై నమోదు చేసిన కేసును రద్దు చేయాలంటూ సోమవారం రోజున (జూన్ 24న) హైకోర్టును కేసీఆర్ ఆశ్రయించగా.. ఆ పిటిషన్పై న్యాయస్థానం స్టే విధించింది. కాగా.. జూన్ 25న కేసీఆర్ మరో రిట్ పిటిషన్ దాఖలు చేశారు గులాబీ బాస్. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో విద్యుత్ కొనుగోళ్లపై వస్తున్న ఆరోపణలపై రేవంత్ రెడ్డి సర్కార్ జస్టిస్ నరసింహా రెడ్డి కమిషన్ వేసి విచారణ జరిపిస్తుండగా.. ఆ కమిషన్ను రద్దు చేయాలంటూ హైకోర్టులో గులాబీ బాస్ రిట్ పిటిషన్ వేశారు. జస్టిస్ నరసింహా రెడ్డి కమిషన్ ఏర్పాటు అనేది.. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని పిటిషన్లో కేసీఆర్ పేర్కొన్నారు. నిబంధనల మేరకే విద్యుత్ కొనుగోలు జరిగిందని కేసీఆర్ వివరించారు. పిటిషన్లో ప్రతివాదులుగా కమిషన్, జస్టిస్ నరసింహా రెడ్డిని చేర్చారు. అయితే.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ నరసింహా రెడ్డి కమిషన్.. కేసీఆర్ను విచారణకు రావాలని నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులపై స్పందించిన కేసీఆర్.. కమిషన్కు 12 పేజీల లేఖ రాశారు. ఈ లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. అంతే కాకుండా.. జస్టిస్ నరసింహారెడ్డిని కమిషన్ ఛైర్మన్ బాధ్యతల నుంచి వైదొలగాలంటూ కేసీఆర్ కోరడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ రాసిన లేఖపై కమిషన్ స్పందిస్తూ.. లేఖలో ఆయన ప్రస్తావించిన విషయాలను పరిశీలిస్తున్నామని తెలిపింది. వాస్తవాలకు, కేసీఆర్ చేసిన ఆరోపణలు సరిపోలుతున్నాయా లేదా అనేది లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉందని కమిషన్ పేర్కొంది.

## కేంద్రమంత్రి రాజీవ్ రంజన్‌తో మంత్రి సీతక్క భేటీ..

**పంచాయితీ నిధుల విడుదలపై కీలక చర్చ**



అమరావతి : ఏఐసీసీ పిలుపు మేరకు సీఎం రేవంత్రెడ్డితో పలువురు మంత్రులు ఢిల్లీకి వెళ్లారు. ఈ క్రమం లోనే రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణ ాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఇవాళ ఢిల్లీలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ను మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తండాలతో పాటు అనుబంధ గ్రామాలు ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పడ్డాయి. ఈ క్రమంలోనే చాలా గ్రామాల్లో నేటి వరకు పంచాయతీ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. అయితే, రాష్ట్ర వ్యాప్తంగా 6,176 గ్రామ పంచాయతీలకు భవనాలు లేవని మంత్రి సీతక్క కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్కు తెలిపారు. అద్దె భవనాల్లో ప్రభుత్వ సిబ్బంది స్వేచ్ఛగా పని చేయకపోతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకం ద్వారా పంచాయతీ భవనాల నిర్మాణం కోసం రూ.1,544 కోట్లు మంజూరు చేయాలని మంత్రి సీతక్క వినతిపత్రం అందజేశారు.

**జూలైలో ప్రధాని మోడీ**

# రష్యా పర్యటన

**ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో కీలక పరిణామం..**

**చివరిసారిగా ఎస్సీఓ సమ్మిట్లో ఇరువురు నేతల భేటీ**



న్యూఢిల్లీ : భారత ప్రధాని నరేంద్రమోడీ రష్యా పర్యటనకు వెళ్లబోతున్నట్లు తెలుస్తోంది. జూలై నెలలో ఈ పర్యటన చోటు చేసుకునే అవకాశం ఉందని రష్యన్ మీడియా ఏజెన్సీ ఆర్ఐఏ మంగళవారం నివేదించింది. నిజానికి మే నెలలోనే ప్రధాని మోడీ రష్యా పర్యటనకు వెళ్తానే వార్తలు వచ్చినప్పటికీ, జూలైలో ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మార్చి నెలలో రష్యా ప్రతిష్టాత్మకంగా ప్రధాని నరేంద్రమోడీని తమ దేశంలో పర్యటించాలని ఆహ్వానించింది. జూలైలో జరిగే ప్రధాని పర్యటనలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్తో ఆయన భేటీ అవుతారని తెలుస్తోంది. ఇరు దేశాల మధ్య అనేక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. ఈ ఏడాది మే నెలలో రష్యా అధ్యక్షుడిగా పుతిన్ వరసగా ఐదోసారి ఎన్నికయ్యారు. మరోవైపు భారత ప్రధానిగా మూడోసారి మోడీ ఈ నెలలో ప్రమాణస్వీకారం చేశారు. లోక్సభ ఎన్నికల్లో ఎన్డీయే గెలిచిన తర్వాత పుతిన్ ప్రధానికి అభినందనలు తెలియజేశారు. జూలై నెలలో ప్రధాని మోడీ రష్యాలో పర్యటిస్తే, ఇది 2019 తర్వాత తొలి పర్యటనగా నిలుస్తుంది. చివరిసారిగా 2022లో పుతిన్, మోడీలు ఉజ్బెకిస్తాన్ సమర?ండ్లో జరిగిన షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్(ఎస్సీఓ)లో భేటీ అయ్యారు. ఈ భేటీలో ఉక్రెయిన్ యుద్ధాన్ని చర్చలు, దౌత్యమార్గాల్లో పరిష్కరించుకోవాలని మోడీ సూచించారు.. 2021లో పుతిన్ చివరిసారిగా ఇండియాను సందర్శించారు. వార్షిక ఇండియా-రష్యా సమ్మిట్లో భాగంగా దేశానికి వచ్చారు. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ప్రధాని మోడీ రష్యా పర్యటన కీలకంగా మారే అవకాశం ఉంది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత అమెరికాతో సహా పాశ్చాత్య దేశాలు రష్యాపై తీవ్ర ఆర్థిక ఆంక్షల్ని విధించాయి. అయినప్పటికీ, భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తోంది. దీనిపై పలుమార్లు వెస్టర్న్ మీడియా, దేశాలు భారత్ని విమర్శించాయి.

# కేంద్రమంత్రి జేపీ నడ్డాతో సీఎం

- జాతీయ ఆరోగ్య మిషన్ 2023-24 మూడు.. నాలుగు త్రైమాసికాల నిధులు
- రూ. 323.73 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి
- కేంద్రం నుంచి రావల్సిన నిధులు రాక పోవటంతో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం



హైదరాబాద్... కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్హెచ్ఎం) 2023-24 మూడు, నాలుగు త్రైమాసికాల నిధులు రూ.323.73 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా.. ఎన్హెచ్ఎంలో 2024-25 మొదటి త్రైమాసిక గ్రాంట్ రూ.231.40 కోట్లు మంజురు చేయాలని కోరారు. ఎన్హెచ్ఎంకు సంబంధించి కేంద్రం నుంచి రావల్సిన నిధులు ఆలస్యం కావడంతో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా.. సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రాష్ట్ర వాటాతో పాటు కేంద్రం నుంచి రావల్సిన వాటా మొత్తాన్ని 2023 అక్టోబరు నుంచి తామే విడుదల చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎన్హెచ్ఎం కింద తెలంగాణకు రావల్సిన పెండింగ్ నిధులు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉంటే.. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. సోమవారం కేంద్ర గృహ, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన వాటిని వచ్చేలా సహకరించాలని సీఎం కేంద్ర మంత్రిని కోరారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో బీఎల్సీ మోడల్లో తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. నిరుపేదలకు వారి సొంత స్థలాల్లో 25 లక్షల ఇళ్లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. రాష్ట్రంలో తాము నిర్మించదల్చిన 25 లక్షల ఇళ్లలో 15 లక్షలు ఇళ్లు, పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోకి వస్తాయని, వాటిని లబ్ధిదారు ఆధ్వర్యంలోని వ్యక్తిగత ఇళ్ల నిర్మాణం (బీఎల్సీ) పద్ధతిలో నిర్మించనున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు.

# ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ షెడ్యూల్లో మార్పు

హైదరాబాద్ : తెలంగాణలో ఇంజినీరింగ్ కోర్సుల ప్రవేశాల కౌన్సెలింగ్ షెడ్యూల్ కు సంబంధించి రాష్ట్ర ఉన్నత విద్యామండలి మార్పులు చేసింది. ఈ నెల 27 నుంచి ప్రారంభం కావాల్సిన షెడ్యూల్ ను వాయిదా వేసింది. మూడు విడతలుగా ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ జరగనున్నది. జులై 4 నుంచి ఇంజినీరింగ్ తొలి విడత ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానున్నది. జులై 6 నుంచి 13 వరకు తొలి విడతగా సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయనున్నారు. అదేవిధంగా జులై 8 నుంచి 15 వరకు తొలి విడత వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జులై 19న ఇంజినీరింగ్ తొలి విడత సీట్ల కేటాయింపు ప్రక్రియ జరగనున్నది. జులై 26 నుంచి ఇంజినీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానున్నది. జులై 27న రెండో విడత సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయనున్నారు. జులై 27, 28 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించనున్నారు. జులై 31న రెండో విడత సీట్ల కేటాయింపు, ఆగస్టు 8 నుంచి మూడో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ జరగనున్నది. ఆగస్టు 9న సర్టిఫికేట్ల వెరిఫికేషన్ చేయనున్నారు. ఆగస్టు 9, 10 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. సీట్ల కేటాయింపును ఆగస్టు 13న చేయనున్నారు. అయితే, కన్వీనర్ కోట ఇంటర్నల్ స్లైడింగ్ కు ఆగస్టు 21 నుంచి అవకాశం కల్పించారు. కాగా, కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభానికి ముందే ఎస్ఎస్సీ, ఇంటర్ మార్కుల మెమోలు, టీసీ, ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లు సిద్ధం చేసుకోవాలని ఉన్నత విద్యామండలి సూచించింది. మరింత సమాచారం కోసం వెబ్ సైట్ ను సందర్శించాలని పేర్కొన్నది. ఇదిలా ఉంటే.. ఈ ఏడాది మే 7, 8న ఎంసెట్ అగ్రికల్చర్.. 9, 10, 11న ఎంసెట్ ఇంజినీరింగ్ మరియు ఫార్మసీ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే.



# పోచారం పోతే పోయేదేమీ లేదు

### వాటిని పట్టించుకోవద్దు : కేసీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వైఎస్ హయాంలో ఇలాంటివి ఎన్ని జరిగినా భయపడలేదని వ్యాఖ్య రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయన్న కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని విమర్శ పోచారం శ్రీనివాస్ రెడ్డి లాంటి వారు పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్కు వచ్చిన నష్టమేమీ లేదని అలాంటి వాటిని పట్టించుకోవద్దని ఆ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. మంగళవారం ఆయన ఫామ్ హౌస్లో పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ హయాంలో ఇలాంటివి ఎన్ని జరిగినా భయపడలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు.
భవిష్యత్తులో బీఆర్ఎస్కు మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో తరుచూ సమావేశమవుతానన్నారు. ఈ భేటీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, కేపీ వివేకానంద గౌడ్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్ రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, ఇతర సీనియర్ నేతలు భేటీ అయ్యారు. వారితో కలిసి కేసీఆర్ లంచ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. ఎవరూ తొందరపడొద్దని సూచించారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హౌస్ అరెస్ట్

### మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అవినీతి ఆరోపణలు చేసిన పాడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఫ్లైయాష్ తరలింపులో రూ.100 కోట్ల ముడుపులు స్వీకరించారని ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి ప్రణవ్ ప్రతి విమర్శలకు దిగారు. దీంతో ఇరువర్గాల మధ్య డైలాగ్ వార్ ప్రారంభమైంది. చెల్పూర్ లోని హనుమాన్ టెంపుల్ లో ప్రమాణం చేయాలని సవాల్ చేశారు. ఫ్లైయాష్ తరలింపు విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ రూ. వంద కోట్ల అవినీతికి పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల విమర్శలు ప్రతివిమర్శలు హుజురాబాద్ నియోజకవర్గంలో ఉద్రిక్తతకు దారితీశాయి. ఇరుపార్టీల నేతల సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పై పాడి కౌశిక్ రెడ్డి చేసిన విమర్శలను కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి ప్రణవ్ తోసివుచ్చారు. కౌశిక్ రెడ్డిపై అవినీతి ఆరోపణలు గుప్పిస్తూ చెల్పూర్ హనుమాన్ టెంపుల్లో ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. ఈ సవాల్ ను స్వీకరించిన పాడి.. మంగళవారం ఉదయం వీణవంకలోని తన నివాసం నుంచి చెల్పూర్ బయలుదేరగా పోలీసులు అడ్డుకుని హౌస్ అరెస్ట్ చేశారు. మరోవైపు, ప్రణవ్ కూడా చెల్పూర్ బయలుదేరారు. దీంతో పోలీసులు హనుమాన్ దేవాలయం వద్ద 144 సెక్షన్ ను అమలు చేశారు. హుజురాబాద్, జమ్మికుంట రహదారిలో బారికేడ్లను ఏర్పాటు చేసి కార్యకర్తలను ఎవ్వరినీ అక్కడికి అనుమతించడం లేదు. హనుమాన్ టెంపుల్ చుట్టూ పోలీసులు భారీగా మోహరించారు.

దేవుడి చిత్రపటంపై కౌశిక్ రెడ్డి ప్రమాణం

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. బయటకు వెళ్లనీయకపోవడంతో తాను ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదు అని కౌశిక్ రెడ్డి ఇంట్లోనే ప్రమాణం చేశారు. కాషాయ వస్త్రాలతో తలస్నానం చేసి, తడిబట్టలతోనే దేవుడి చిత్రపటంపై ప్రమాణం చేశారు. ఫ్లైయాష్ తరలింపులో



రూ.100 కోట్ల అవినీతి, ఓవర్ లోడ్ లారీల విషయంలో అవినీతికి పాల్పడలేదని తన మాదిరిగానే ప్రమాణం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఛాలెంజ్ చేశారు. టీటీడీ ఆలయంలో ప్రమాణం చేయడానికీ సిద్ధమని, తానొక్కడినే వస్తానని చెబుతూ.. దమ్ముంటే ప్రమాణం చేసేందుకు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు సవాల్ విసిరారు.

# తెలంగాణ బిడ్డగా... కిషన్ రెడ్డిని సత్కరించాను



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ బిడ్డగా కేంద్ర మంత్రి పదవి లభించినందుకు కిషన్ రెడ్డిని సత్కరించినట్లు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. కేంద్రమంత్రి పదవి చేపట్టినందుకు సత్కరించినట్లు వెల్లడించారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కోమటిరెడ్డి కోరారు.ఆయన సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. తెలంగాణ బిడ్డ కిషన్ రెడ్డి కేంద్రమంత్రి పదవి చేపట్టినందుకు ఆయనను సత్కరించానని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన కిషన్ రెడ్డిని కలిశారు. అనంతరం కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు చెప్పారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. తెలంగాణ బిడ్డగా, కేంద్రమంత్రిగా రాష్ట్రానికి సహకరిస్తానని హామీ ఇచ్చారన్నారు. వేణుగోపాల్ను కలిసిన రేవంత్ రెడ్డి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రేవంత్ రెడ్డి వెంట ఎంపీలు మల్లు రవి, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ ఉన్నారు.

# ఎమర్జెన్సీ చీకటి రోజు


- ఎమర్జెన్సీ పేరుతో ఇందిరా గాంధీ ● ఎంతో మందిని వేధించింది
- సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యేల చేరికపై ఉన్న దృష్టి పాలనపై లేదు ● బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: 1975 జూన్ 25 తారీఖున నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ భారతదేశ పౌరుల హక్కులను కాలరాసేలా ఎమర్జెన్సీ విధించిన రోజు అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాని రుద్రమ అన్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను కాలరాస్తోందన్నారు. ఇందిరాగాంధీ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు లెక్కలేనట్లుగానే భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు, 13 హామీలు.. మొత్తంగా 400 హామీల పేరుతో అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దగాచేసి జనం నెత్తిపై గాడిదగుడ్డు మోపిందన్నారు. గత 6 నెలలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి ఆఫీసు చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. సీఎం రేవంత్ కనీసం అపాయింట్ మెంట్ ఇవ్వడంలేదు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు చెప్పుకునేందుకు కనీసం విద్యాశాఖ మంత్రి కూడా లేని దుస్థితి ఏర్పడింది. విద్యాశాఖను గుప్పిట్లో పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోని పరిస్థితి నెలకొందన్నారు. రేవంత్ రెడ్డి కి పార్టీ ఫిరాయింపుల కోసం ఉన్న సమయం బడిపతుల్ల సమస్యలు తీర్చేందుకు లేదా....? నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్జీటీలుగా నియమింపబడిన వారికి ప్రమోషన్లు ఇవ్వకుండా వేధిస్తోందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 65000 మంది ఎస్ జి టి ల ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ లో సమ న్యాయం చేయండని అన్నారు. గత ప్రభుత్వాలు అవసర నిమిత్తం టిటిసి అర్హత తో నియమించే టీచర్ పోస్టులకు బీఈడీ ఎక్కువ అర్హత ఉన్న వాళ్ళను సైతం నియామకం చేసుకొని అటవీ ప్రాంతానికి సైతం వారిని పంపించింది. ప్రమోషన్స్ విషయం లో మాత్రం వారిని అనర్హులుగా ప్రకటిస్తోంది. ఇదెక్కడి చట్టం...? ఇదేం న్యాయం...? రాజీవ్ గాంధీ ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యా విధానాన్ని తుంగలో తొక్కుతున్న రేవంత్ ప్రభుత్వం. విద్యార్హత , సర్వీస్ రెండింటిని బేస్ చేసుకుని ఇచ్చేది ప్రమోషన్ . కానీ ఉపాధ్యాయుల గొంతు కోస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గత పదేళ్లుగా ప్రమోషన్లకు నోచుకోని ఎస్జీటీల గురించి ఆలోచించే సోయి లేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యాశాఖలో టీచర్ల భర్తీ పూర్తికావాలంటే.. గత పదేళ్లుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలి. ప్రభుత్వ ఉపాధ్యాయులందరికీ సమన్యాయం చేసేలా కొత్త జీవోలను రద్దు చేసి, పాత జీవోలను పారదర్శకంగా అమలయ్యే విధంగా ఒక కమిటీని నియమించి విధివిధానాలను ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. పక్క పార్టీల్లో గెలిచి ఇతర పార్టీల్లో వెళితే వారి అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని 'పాంచ్ న్యాయ్ సూత్రాల్లో పేర్కొన్న కాంగ్రెస్ పార్టీ నేడు ఆ నియమాలనే మరిచిపోయిందన్నారు. నియమాలు, నిబంధనలు, విలువలకు తూట్లు పొడిచి తెలంగాణ రాష్ట్రంలో పక్కపార్టీల్లో గెలిచినవాళ్లను కాంగ్రెస్ పార్టీలోకి . రాష్ట్రంలో ఎస్జీటీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

### లోక్ సభలో ప్రమాణం చివరలో జై పాలస్తీనా అన్న అసదుద్దీన్

# తీవ్ర దుమారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: లోక్ సభలో ఎంపీగా అసదుద్దీన్ ప్రమాణం జై భీమ్, జై మీమ్, జై తెలంగాణతో పాటు జై పాలస్తీనా అని నినాదాలు ఇచ్చారు. నినాదంపై అధికార పక్షం అభ్యంతరం వ్యక్తం చేసింది. తెలుగులో వరంగల్ ఎంపీ కార్యం కావ్య ప్రమాణం చేయగా,ఇంగ్లీష్లో ధర్మపురి అర్వింద్ ప్రమాణం చేశారు. రఘురామిరెడ్డి ప్రమాణం తెలంగాణకు చెందిన ఎంపీలు మంగళవారం లోక్ సభలో ప్రమాణం చేశారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రమాణ స్వీకారం సభలో దుమారం రేపింది. ఆయన ప్రమాణంపై అధికార పక్షం ఆగ్రహం వ్యక్తం చేసింది. అసదుద్దీన్ ప్రమాణం చేసిన తర్వాత చివరలో జై భీమ్, జై మీమ్, జై తెలంగాణ, జై పాలస్తీనా అని నినాదాలు చేశారు. ఈ నినాదాలపై అధికార పక్షం అభ్యంతరం వ్యక్తం చేసింది.వరంగల్ ఎంపీ కడియం కావ్య తెలుగులో ప్రమాణం చేశారు. ప్రమాణం చివరలో కావ్య జై భీమ్, జై భద్రకాళి, సేవ్ కానిస్టిట్యూషన్ అని నానాదాలు చేశారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి ఇంగ్లీష్లో ప్రమాణం చేశారు. చివరలో జై హింద్, జై తెలంగాణ, జై సంవిధాన్ అని నినదించారు. బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఇంగ్లీష్లో ప్రమాణం చేశారు. గోడం నగేశ్, అసదుద్దీన్ ఒవైసీ హిందీలో ప్రమాణం చేశారు. గడ్డం వంశీకృష్ణ, రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇంగ్లీష్లో ప్రమాణం చేశారు. సురేశ్ షెట్కార్, ఈటల రాజేందర్, డీకే అరుణ, మల్లు రవి, కుందూరు రఘువీర్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తెలుగులో ప్రమాణం చేశారు. ఈటల జై సమ్మక్క సారలమ్మ అని నినదించారు.

# నేతన్నల ఆత్మహత్యలపై కేటీఆర్ మొసలి కన్నీరు

### బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నేతన్నల ఆత్మహత్యలపై కేటీఆర్ వ్యాఖ్యలు హత్య చేసిన వాడే సంతాప సభను నిర్వహించిన విధంగా ఉందని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. కేటీఆర్ తాను చేనేత జౌళీ శాఖ మంత్రిగా వ్యవహరించిన సమయంలో 360 మంది నేతన్నలు మృత్యువాత పడగా బాధిత కుటుంబాలను ఏనాడూ కేటీఆర్ కనీసం పరామర్శించిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాము ఆత్మహత్య బాధిత నేతన్నల కుటుంబాలను ఆదుకోవాలని ఇటు హైదరాబాదులో అటు ఢిల్లీ కేంద్రంగా అనేక ఉద్యమాలు, నిరసనలను నిర్వహించి చివరకు బాధిత మహిళలు ముఖ్యమంత్రి నివాసాన్ని ఢిల్లీలో ముట్టడించినా ఫలితం లేకపోయిందన్నారు. తమను ఆదుకోండి మహాప్రభు అంటూ ఆత్మహత్య బాధిత కుటుంబాల వితంతు మహిళలు అనేకమార్లు రోడ్డెక్కినా వారిని దారుణంగా పోలీసులచే ఈడ్చుకెళ్లిన ఘన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ నేతన్నల జీవనాధారమైన చేనేత పరిశ్రమను ఛిద్రం చేసి పక్క రాష్ట్రాల్లోని పవర్లూమ్ లపై నేసిన చీరలను కార్పొరేట్ షాపింగ్ మాల్ లు సినీతారలను ప్రచారాస్త్రాలుగా వాడి వేల కోట్లు సొమ్ముచేసుకుంటుండగా వారికి అండగా నిలబడి ప్రజాధనాన్ని కొల్లగొట్టారన్నారు. ఇటీవలి కాలంలో ఆర్థిక కారణాలతో కొంత మంది నేతన్నలు తనువు చాలించడం బాధాకరమని, ప్రభుత్వం ఇటువంటి ఘటనలు జరుగుతున్న ప్రాంతాల్లో వెంటనే నేతన్నల సంక్షేమం కోసం హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.
గత సర్కార్ హయాంలో మరణించిన 360 మంది చేనేత కార్మికులతో పాటు ఇటీవల మృతి చెందిన నేతన్నల కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా తో పాటు ఒక స్థిర నివాసాన్ని ఆ కుటుంబాలకు ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

# కంటోన్మెంట్ పరిసర ప్రాంతాలను మున్సిపాలిటీలలో విలీనం చేసేందుకు సమావేశం



### పాల్గొన్న రక్షణ శాఖ కార్యదర్శి గిరిధర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కంటోన్మెంట్ ల పరిధిలో ఉన్న సివిల్ ప్రాంతాలను మునిసిపాలిటీలలో విలీనం చేసే విధి విధానాలపై కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి ఎ గిరిధర్ మంగళవారం వివిధ రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. బ్రిటిష్ పాలన నుండి నేటి వరకు భారతదేశంలో కొనసాగుతున్న కంటోన్మెంట్ బోర్డులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నందున కంటోన్మెంట్ ఏరియా లోని సివిల్ ప్రాంతాలను మున్సిపాలిటీలలో విలీనం చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ అధికారులను గిరిధర్ కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని సివిల్ ఏరియాలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలనే కేంద్రప్రభుత్వ ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమ్మతిని తెలిపిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉందని ఆమె తెలియజేశారు.
సివిల్ ఏరియాల తొలగింపు విధివిధానాలను ఖరారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తమ నివేదికను రాష్ట్ర ప్రభుత్వంతో ఇంకా పంచుకోలేదని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, మున్సిపల్, కంటోన్మెంట్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

# హైకోర్టులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఊరట

### నాటి రైల్ రోకో కేసులో కేసీఆర్‌పై విచారణకు హైకోర్టు స్టే



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ వచ్చే నెల 18కి వాయిదా పడింది. తెలంగాణ హైకోర్టులో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు మంగళవారం ఊరట దక్కింది. 2011 నాటి రైల్ రోకో కేసులో కేసీఆర్పై విచారణకు హైకోర్టు స్టే విధించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. అనంతరం విచారణను వచ్చే నెల 18వ తేదీకి వాయిదా వేసింది. తాను నాటి రైల్ రోకో కార్యక్రమంలో పాల్గొనలేదని కేసీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. తనపై అక్రమ కేసు పెట్టారని ఆ పిటిషన్లో పేర్కొన్నారు. దీనిని విచారణకు స్వీకరించిన న్యాయస్థానం కేసీఆర్కు తాత్కాలిక ఊరటను ఇచ్చింది.

# హైకమాండ్ విశ్వాసాన్ని వమ్ము చేయను

- తెలంగాణ ఫిషర్మెన్ కాంగ్రెస్ స్టేట్ కమిటీ సభ్యుడిగా పవన్ కళ్యాణ్
- నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయి కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఫిషర్ మెన్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా తిగుళ్ల పవన్ కళ్యాణ్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఫిషర్మెన్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు.హనుమకొండ జిల్లా దామెర మండలం దమ్మన్నపేట కు చెందిన పవన్ కళ్యాణ్ నియామకం పట్ల అభినందనలు వెల్లువెత్తాయి.పవన్ కళ్యాణ్ ను మెట్టు సాయికుమార్ ప్రత్యేక ంగా ఈ సందర్భంగా అభినందించడం జరిగింది.
ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తమ నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.
అదేవిధంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డికి, మంత్రులు కొండా సురేఖ, సీతక్క, కుడా చైర్మన్ ఏనుగుల వెంకట్రామిరెడ్డికి , రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఫిషరీస్ కమిటీ కార్యదర్శి సొప్పరి రాజేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఫిషర్ మెన్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా నియమితులైన పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై ఎంతో విశ్వాసం ఉంచి ఈ పదవిలో నియమించింది అని పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల కనుగుణంగా నడుచుకుంటానని, పార్టీ పటిష్టత కోసం పని చేస్తానని తెలియజేశారు.
అంకితభావం, నిబద్ధతతో పని చేస్తానని అంటూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# కెసిఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు





తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను మంగళవారం ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ లో కలిశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేలు టి. హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, కేపీ వివేకానంద, అరికెపూడి గాంధీ, మాగంటి గోపీనాథ్, మాధవరం కృష్ణారావు, ముఠా గోపాల్, టి . ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, దండే విఠల్, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న, పార్టీ నాయకులు క్యామ మల్లేష్, రావుల శ్రీధర్ రెడ్డి తదితరులు అధినేత కేసీఆర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# ఎంపీ మల్లు రవికి అభినందనలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన మల్లురవి నీ పలువురు అభినందించారు. పార్లమెంట్ సభ్యునిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి అభినందనలు తెలిపారు. టిపిసిసి వీవర్స్ సెల్ జనరల్ సెక్రటరీ గంజి శ్రీనివాస్ నేత ఆధ్వర్యంలో మల్లు రవి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కేక్ కట్ చేసి కేక్ తినిపించారు. అనంతరం ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. మంగళవారం మధ్యాహ్నం 3:00 గంటలకు డిల్లీ పార్లమెంట్ భవన్ లో ప్రమాణ స్వీకారం చేసిన నాగర్ కర్నూల్ ఎంపి డా.మల్లు రవి. అనంతరం న్యూఢిల్లీ అశోక్ రోడ్ లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ లో పాల్గొని మల్లు రవి కేక్ కట్ చేశారు.
ఈ సందర్భంగా గంజి శ్రీనివాస్ నేత మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసే మల్లు రవి ఇలాంటి పెద్ద నాయకులు పార్లమెంట్ సభ్యునిగా తెలంగాణకు రావలసిన నిధుల విషయంలో పోరాటం చేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మల్లు రవి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కృషి చేస్తారని కొనియాడారు.

# జగిత్యాల ఎమ్మెల్యే పార్టీ మారడం అనైతిక చర్య

- జగిత్యాల ఎమ్మెల్యేపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది
- పార్టీ మార్పుపై రాహుల్ స్పందించాలి
- ఆత్మహత్యలు చేసుకుంటున్న చేనేత కార్మికులు
- పట్టించుకోని ప్రభుత్వం ● ఎమ్మెల్సీ ఎల్ రమణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం అనేది చర్యనే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు. మంగళవారం తెలంగాణ భవన్ లో ఎమ్మెల్సీ ఎల్ .రమణ ,మాజీ మంత్రి రాజేశం గౌడ్, బీ ఆర్ ఎస్ వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ లు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్ .రమణ మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఉన్న డాక్టర్ సంజయ్ ను రాజకీయాలకు పరిచయం చేసింది బీ ఆర్ ఎస్సే నని అన్నారు. రాష్ట్రం లో ఉన్నది రాహుల్ కాంగ్రెస్ యా ?రేవంత్ కాంగ్రెస్ యా? ఓ పార్టీ నుంచి ఎన్నికైన వారు మరో పార్టీ లోకి వెళితే తక్షణం అనర్హుడిగా ప్రకటించాలని కాంగ్రెస్ మేనిఫెస్టో లో రాహుల్ గాంధీ పెడితే ఇక్కడ రేవంత్ కండువాలు కప్పుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలతో ముందుకు వెళ్తోంది, డాక్టర్ సంజయ్ చేసింది నీతి బాహ్యమైన చర్య అని అన్నారు. జగిత్యాల లో ఆయన పై అంతటా నిరసన వ్యక్తం అవుతోందన్నారు. రాహుల్ గాంధీ బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లోకి చేర్చుకోవడం పై స్పందించాలన్నారు. తాము మేనిఫెస్టో లో పెట్టిన అంశాన్ని తామే ఉల్లంఘిస్తున్న తీరు పై రాహుల్ స్పందించాలన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజా కోర్టు లో శిక్ష తప్పదని, రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత 9 మంది నేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల లో ఆరుగురు ,ఖమ్మంలో ఇద్దరు ,కరీం నగర్ లో ఒక్కరు, చొప్పున ఆత్మహత్యలకు పాల్పడ్డారు. కాంగ్రెస్ మాటలకే పరిమితమైంది చేతలు శూన్యం అని, అసెంబ్లీ లో నేత కార్మికుల అంశం పై బీ ఆర్ ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తుందన్నారు. తక్షణమే ఉన్నత స్థాయి సమావేశం ఎర్పాటు చేసి వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించాలన్నారు. టిఆర్ఎస్ పార్టీ డాక్టర్ సంజయ్ కుమార్ కు రెండుసార్లు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గెలిపించిందని అయితే పార్టీని మోసం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లి ప్రజలను మోసం చేయొద్దని ఈ సందర్భంగా ఎల్ రమణ పార్టీలు మారుతున్న వారికి హితవు పలికారు.

### గెజిటెడ్ హెచ్ఎంల జోనల్ స్థాయి

# సవరణ హర్షణీయం : టీపీటిఎఫ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: 317 జి.ఓ. అమలు అనంతరం గిరిజన సంక్షేమ శాఖ లో పని చేస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల జోనల్ స్థాయి సవరించిన (మోడిఫైడ్ )సర్వీస్ రూల్స్ ఫైల్ ను ఆమోదించి జి.ఓ.16 ను తేది 24.06.2024 న విడదల చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి , సర్వీస్ రూల్స్ ఫైల్ విషయమై ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకొని వెళ్ళి సత్వర ఆమోదం కోసం కృషి చేసిన పంచాయితీ రాజ్ మహిళా,సంక్షేమ శాఖమాత్యులు దనసరి అనసూయ( సీతక్క)లకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తరువున ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా బదిలీలు పదోన్నతుల ఫైల్ 103/ టి డబ్ల్యూ/2023 ను ఆర్థిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణారావు ఆమోదం తెలిపారని వారు ఒక ప్రకటనలో తెలిపారు. బదిలీలు పదోన్నతుల ఫైల్ ను కూడా త్వరగా ముఖ్యమంత్రి ఆమోదం తెలువుటకు కృషి చేసి , అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న గిరిజన ఉపాధ్యాయులకు శుభ వార్తను అందించాలని సీతక్క గారికి టిపిటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై. అశోక్ కుమార్ , పి. నాగిరెడ్డి లు కోరినారు. ప్రభుత్వ పంచాయితీ రాజ్ విద్యాశాఖ లలో మాదిరిగానే గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న భాషాపండితులు మరియు పియిటి ల పోస్టులను ఉన్నతీకరించి పదోన్నతులు కల్పించాలని ఓ ప్రకటనలో ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.


# ఎమెర్జెన్సీకి అర్థ శతాబ్దం



**దేశంలో అతిభీకర పరిస్థితిగా చెప్పుకునే ఎమర్జెన్సీ (అత్యవసర పరిస్థితి) విధించి మంగళవారంతో 50 ఏళ్లు పూర్తవుతాయి. దేశంలో ఇప్పటి వరకు 3 సార్లు ఎమర్జెన్సీ విధించగా, అందులో రెండుసార్లు ఇందిరా గాంధీ హయాంలోనే విధించారు. అయితే అంతకు ముందు రెండు ఎమర్జెన్సీలు వేరు కానీ, 1975 జూన్ 25న నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఏకపక్షంగా విధించిన ఎమర్జెన్సీ దేశాన్ని ఓ కుదుపు కుదిపివేసింది. ప్రజల కనీస హక్కులను కాలరాస్తూ 21 నెలల పాటు అప్రకటిత నియంతృత్వం రాజ్యమేలి, 1977 మార్చి ఎన్నికలలో ఇందిర ఘోర పరాజయంతో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగింది. అందుకే జూన్ 25ను భారత ప్రజాస్వామ్యానికి చీకటి రోజుగా అభివర్ణించారు.**



### నస్బందీ ప్రచారానికి సంజయ్ గాంధీ నాయకత్వం



చాల మంది భారతీయ మేధావులు దేశంలో పెరుగుతున్న జనాభా పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎందుకంటే పెరుగుతున్న జనాభా దేశ ఆర్థాకాభివృాఎద్ధిని ప్రభావితం చేస్తుందని వెల్లడించారు. సరిగ్గా 49 ఏళ్ల క్రితం జూన్ 24-25 అర్థరాత్రి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీని ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత 21 నెలల్లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ భారతదేశాన్ని నియంతృాఎత్వ పాలన కొనసాగించారని విమర్శిస్తుంటారు. ఆ సమయంలో అనేక మితిమీరిన చర్యలలో ఇందిరాగాంధీ కుమారుడు సంజయ్ చేత సామూహిక బలవంతంగా స్టెరిలైజేషన్ ప్రచారం జరిగిందని ప్రచారం ఉంది.

### భారీగా జాతీయ కుటుంబ నియంత్రణ కార్యక్రమం

1951వ సంవత్సరంలో భారతదేశంలో సుమారు జనాభా 361 మిలియన్లు ఉందని, ఇది ప్రతీ ఏటా 5,00,000 మేర పెరుగుతుందని ఏస్ డెమోగ్రాఫర్ ఆర్‌ఏ గోపాలస్వామి అంచనా వేశారు. ఈ జనాభా రేటు ప్రకారం మిలియన్ల దిగుమతులు జరుగుతున్నా కూడా దేశం ఆహారం కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని అన్నారు. అయితే 1975 ఎమర్జెన్సీ యుగంలో, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పౌర స్వేచ్ఛను నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ తరుణంలో సంజయ్ గాంధీ పేదరికాన్ని అంతం చేయాలనే ఉద్దేశ్యంతో భీకరమైన ప్రచారం అని పిలువునిచ్చారు. ఈ ప్రచారంలో దాదావు 6.2 మిలియన్ల పురుషులకు స్టెరిలైజేషన్ నిర్వహించారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం 1952లో జాతీయ కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారంలో స్టెరిలైజ్ చేయించుకోవడానికి అవగాహన ప్రచారాలు, ప్రోత్సాహకాలు కూడా ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ఇది ప్రమాదకరమైనదని భావించారు. ఈ సమయంలోనే నస్బందీ అనే పేరుతో స్టెరిలైజేషన్ ను అడ్డుకునేందుకు వేల మంది ప్రజలు నిరసనలు తెలిపారు. 1972లో వర్షాలు లేకపోవడం, ఆ తర్వాత 1973లో ఆహార సంక్షోభం ఏర్పడడంతో జనాభా నియంత్రణ అనేది సవాలుగా మారింది. ఆ సమయంలో సంజయ్ గాంధీకి ఎటువంటి అధికారిక పదవి లేకపోయినా కూడా ప్రభుత్వంలో కీలకమైన వ్యక్తిగా వ్యవహరించారు. ఏది ఏమైనప్పటికీ, 1977లో ఇందిరాగాంధీ ఓటమిలో నస్బందీ ప్రచారం కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా ఉత్తర్రపదేశ్, బీహార్ వంటి ఉత్తరాది రాష్ట్రాలలో, కాంగ్రెస్ ఓట్ షేర్ బాగా పడిపోయింది. దీనికి విరుద్ధంగా, దక్షిణాది రాష్ట్రాలలో మెరుగ్గా పనిచేసింది.

ఆ అర్థరాత్రి దేశంలో జరిగిన స్వైర విహారం సైనిక పాలనలోకి పోతున్నామన్న అనుమానాన్ని కలిగించింది. రక్త సహిత అధికార మార్పిడి ఏదో జరిగిపోతున్నదన్న భయాందోళనలు రాజ్యమేలాయి. ఎమర్జెన్సీ సమయంలో, సంజయ్ గాంధీ తన తల్లికి అన్ని రంగాలలో సలహాలు ఇస్తూ రాజకీయ నాయకుడిగా ప్రాముఖ్యతను పొందారు. ఎటువంటి ఆరోపణలు లేకుండా ప్రజలను నిర్బంధించడం, ఖైదీలు మరియు రాజకీయ ఖైదీలను హింసించడం మరియు పెద్ద ఎత్తున మరియు చట్టవిరుద్ధమైన చట్టాలను రూపొందించడం వంటి ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వంపై తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. మెయింటెనెన్స్ ఆఫ్ ఇంటర్నల్ సెక్యూరిటీ యాక్ట్ () చాలా దుర్వినియోగం చేయబడిన శాసనం.

### ఇందిరా సూచన మేరకు రాష్ట్రపతి ఎమర్జెన్సీ విధించారు



వెంటనే ఇందిరా అప్పటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ మహ్మద్ ను సంప్రదించి ఎమర్జెన్సీ డిక్లరేషన్ మీద సంతకం చేయాలని కోరారు. పార్లమెంట్ ఉభయ సభల్లోనూ కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఉంది. దీంతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 352(1) ప్రకారం 25 రాత్ర జూన్ 1975న దేశంలో ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు ప్రకటించారు. నిజానికి ఇందిరా గాంధీని ప్రధానిగా ఉండేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. కాకపోతే ఆమె లోక్ సభ సభ్యతమే రద్దు చేశారు. కానీ, ఇందిరా తన లోక్ సభ సభ్యత్వం రద్దు కావడాన్ని అత్యంత అవమానంగా భావించారు.

### 21 నెలల పాటు కొనసాగిన ఎమర్జెన్సీ

1975 జూన్ 25న విధించిన ఎమర్జెన్సీని 21 నెలల పాటు అంటే 1977 మార్చి 21 వరకు దేశంపై విధించారు. ఎమర్జెన్సీ ప్రకటనతో పౌరులందరి ప్రాథమిక హక్కులు రద్దు చేశారు. మరీ దారుణం ఏంటంటే.. రాజ్యాంగంలోకి అత్యంత కీలకమైన స్వేచ్ఛగా జీవించే హక్కు ఆర్టికల్ 21 కూడా రద్దు చేశారు. దేశంలో ప్రతిపక్ష నేతల అరెస్టుల పర్వం మొదలైంది. జయప్రకాష్ నారాయణ్, లాల్ కృాఎష్ణ అద్వానీ, అటల్ బిహారీ వాజ్పేయి, జార్జ్ ఫెర్నాండెజ్ వంటి పెద్ద నాయకులు సహా లక్షల మందిని అరెస్టు చేశారు. దేశంలోని జైళ్లన్నీ కిక్కిరిసిపోయాయి. పోలీసుల నుంచి భారీ వేధింపుల కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఎమర్జెన్సీ సమయంలో అనేక రకాల నల్ల చట్టాలు అమలు చేశారు. ఎలాంటి అభియోగాలు లేకుండా ప్రజలను నిర్బంధించారు. మీడియాను సెన్సార్ చేశారు. బలవంతంగా స్టెరిలైజేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



### ఎమర్జెన్సీ ఎందుకు విధించారు?



పాకిస్తాన్-బంగ్లాదేశ్ యుద్ధంలో కలుగజేసుకుని దేశంలో తిరుగులేని నేతగా ఎదిగారు ఇందిరా గాంధీ. ఆ తర్వాత 1971లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 352 సీట్ల గెలుచుకుంది. అపరకాళి, పేదలపెన్నిది, ప్రియతమ నేతగా ఎదగడమే కాకుండా, శక్తివంతమైన నేతగా అవతరించారు. అయితే నాలుగేళ్లకు కథ మారిపోయింది. దేశంలో కరువు, నిరుద్యోగం విపరీతంగా పెరిగింది. అప్పటికే ప్రజలు ప్రభుత్వం మీద రగిలిపోతున్నారను. అదే సమయంలో రాయ్ బరేలి నుంచి ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లదంటూ అలహాబాద్ హైకోర్టు 1975 జూన్ 12న తీర్పునిచ్చింది. ఎన్నికలకు వెళ్దామంటే పరిస్థితి వేరేగా ఉంది. ఇక తన ఎన్నిక రద్దు చేయడం ఇందిరాకు పరువు సమస్యగా మారింది. అలహాబాద్ హైకోర్టు తీర్పు మీద స్టే కోసం సుప్రీం కోర్టుకు వెళ్లాలని ఈ కేసులో ఇందిర తరఫున వాదించిన నానీ ఏ పాల్కీవాలా సలహా ఇచ్చారు. అయితే సుప్రీంకోర్టులో వెకేషనల్ న్యాయమూర్తి జస్టిస్ వీఆర్ కృాఎష్ణయ్యర్ షరతులతో కూడిన స్టే మాత్రమే మంజూరు చేశారు. ఎందుకంటే, ప్రధాని పదవి కాబట్టి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కీలకం కాబట్టి. అంటే ఎంపీగా ఇందిర ఎన్నిక చెల్లదంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. లక్ష ఓట్లతో ఓడిన రాజ్నారాయణ్, కోర్టులో మాత్రం ఘన విజయం సాధించారు. ఇందిర మరో ఆరేళ్ల పాటు ఏ ఎన్నికలలో పోటీ చేయరాదని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది కూడా. వుండు మీద కారం చల్లడం అంటే అక్షరాలా ఇదే. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఇందిర ప్రధానిగా కొనసాగవచ్చు. పార్లమెంట్ ఉభయ సభలలోను పాల్గొనవచ్చు. మాట్లాడవచ్చు. కానీ ఓటు హక్కు ఉండదు. ఈ రెండు తీర్పులను కూడా ఇందిరా గాంధీ గౌరవించలేకపోయారు. ఈ గడ్డు సమస్య నుంచి బయటపడడం ఎలాగో అర్థం కాక ఇబ్బంది పడుతుంటే, ప్రతిపక్షాలు ఇందిర రాజీనామాకు పట్టు పట్టాయి. కేంద్రంలో, అత్యధిక రాష్ట్రాలలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ దేశంలో విపత్కర పరిస్థితులు ఉన్నాయి కాబట్టి అత్యవసర పరిస్థితి విధిస్తున్నట్టు ప్రకటించారామె. రాజ్యాంగంలోని 352 అధికరణం మేరకు దేశంలో కల్లోల పరిస్థితులు ఉన్నాయని రాష్ట్రపతి సంతృాఎప్తి చెందితే సంతకం చేయవచ్చు. ఈ ఆధికరణను వాడుకొని అత్యయిక పరిస్థితి ని ప్రకటించారు.



### ఎమర్జెన్సీ ఫలితం

ఎమర్జెన్సీ అనంతరం 1977లో లోక్ సభ ఎన్నికలు జరిగాయి. స్వప్రయోజనాల కోసం తమ స్వేచ్ఛను హరించి, ఇబ్బందులకు గురి చేసిన నేతలకు ప్రజలకు గట్టిగానే బుద్ధి చెప్పారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దారుణ ఓటమి పాలైంది. జనతాదళ్ కూటమి అధికారంలోకి వచ్చింది. మొదటిసారి కాంగ్రెసేతర వ్యక్తి మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రి అయ్యారు. 50 ఏళ్ల క్రితం జరిగిన పొరపాటు పునరావృాఎతం కాకుండా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షిద్దాం



### 3 సార్లు ఎమర్జెన్సీ



మొదటి ఎమర్జెన్సీ 1962లో భారత్-చైనా యుద్ధం సమయంలో దేశ మొదటి ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ ఎమర్జెన్సీ విధించారు. ఇది 26 అక్టోబర్ 1962 నుంచి 10 జనవరి 1968 వరకు కొనసాగింది. రెండోది భారత్-పాకిస్తాన్ యుద్ధం సమయంలో 1971 డిసెంబర్ 3 నుంచి 7 వరకు ఎమర్జెన్సీని ఇందిరాగాంధీ విధించారు. ఈ రెండు సందర్భాల్లోనూ దేశంలోకి విదేశీ చొరబాట్లను ఆపే ఉద్దేశంతో ఎమర్జెన్సీ విధించారు.

మూడవది దేశంలో అంతర్గత అలజడి పేరుతో 1975 నుంచి 1977 వరకు 21 నెలల పాటు విధించారు. అంతర్గత కారణాలు అని బయటికి చెప్పినా, తన అధికారాన్ని నిలబెట్టుకునేందుకే ఇందిరా ఈ నిర్ణయం తీసుకున్నారని వేరే చెప్పనక్కర్లేదు. ఎమర్జెన్సీ ముగియగానే ప్రజాస్వామ్య విజయంగా సంబరాలు చేసుకున్నారు.

సూర్య
విజయవాడ
బుధవారం
26 జూన్ 2024




## ఐపీఎల్‌పై బట్లర్ వ్యాఖ్యలు.. తప్పుబట్టిన పాక్ మాజీకి మైకెల్ వాన్ గట్టి కౌంటర్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ జరుగుతున్నప్పుడు ఐసీసీ క్యాలెండర్‌లో అంతర్జాతీయ మ్యాచ్‌లు లేకుండా చూడాలని ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ చేసిన వ్యాఖ్యలను పాక్ మాజీ కెప్టెన్ మహమ్మద్ హఫీజ్ తప్పుబట్టాడు. ఓ పాడ్‌కాస్ట్‌లో ఆసీస్ మాజీ వికెట్ కీపర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్, ఇంగ్లాండ్ మాజీ సారథి మైకెల్ వాన్‌తో కలిసి హఫీజ్ పాల్గొన్నాడు. ఈ వరల్డ్ కప్ ముందు బట్లర్ చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ.. తనను షాక్‌కు గురిచేశాయని హఫీజ్ పేర్కొన్నాడు.దేశం కోసం ప్రాతినిధ్యం వహిస్తూ కెప్టెన్‌గా ఉన్న జోస్ బట్లర్ నుంచి ఇలాంటి మాటలు వస్తాయని అనుకోలేదు. ఐపీఎల్ సమయంలో ఎలాంటి అంతర్జాతీయ మ్యాచ్‌లు ఉండకూడదని చెప్పడం విడ్డూరంగా ఉంది. దేశం కోసం ఆడటం ఎప్పుడూ గర్వంగా ఫీల్ కావాలి. ఇలాంటి వ్యాఖ్యలు సరైనవి కావు అని హఫీజ్ వ్యాఖ్యానించగా.. మైకెల్ వాన్ మాత్రం గట్టి కౌంటర్ ఇచ్చాడు. పాకిస్థాన్ సూపర్ లీగ్ కూడా జరుగుతుందని గుర్తు చేశాడు.ఇక్కడ ఆడితే అనుభవం వస్తుంది జోస్ బట్లర్ వ్యాఖ్యలను అంగీకరిస్తున్నా. ఇలాంటి మెగా లీగుల్లో పాల్గొనడం వల్ల ఆటపరంగా ప్రతిఫలం లభిస్తుంది. దేశానికి ప్రాతినిధ్యం వహించడం కంటే ఐపీఎల్‌లో ఆడటం గొప్పగా భావిస్తారా? అని కొందరు ప్రశ్నించొచ్చు. ఇక్కడ ఓ అంశం గుర్తు పెట్టుకోవాలి. ఇప్పుడు ఐపీఎల్ ప్రపంచంలోనే అతిపెద్ద లీగ్. క్రికెట్ బోర్డులు ఏవీ కూడా దానితో పోటీపడలేవు. అందుకే తమ ఆటగాళ్లను ఈ లీగ్‌లో ఆడేందుకు అనుమతి ఇవ్వడమే అందరికీ మంచిది. వచ్చే ఏడాది పాకిస్థాన్ సూపర్ లీగ్ కూడా జరుగుతుంది కదా. ఐపీఎల్, పీఎస్ఎల్ వల్ల ఎక్కువ ప్రభావం ఇంగ్లాండ్ క్రికెటర్ల మీదే ఉంటుంది. అదే సమయంలో (మార్చి, మే) కౌంటీ క్రికెట్ షెడ్యూల్ ఉంటుంది. స్టార్ క్రికెటర్లు మిస్ అవుతారు. అలాగని ఇతర లీగులను తక్కువ చేయడానికి వీల్లేదు అని వాన్ వ్యాఖ్యానించాడు. టీ20 ప్రపంచ కప్‌లో ఇంగ్లాండ్ సెమీస్‌కు దూసుకుపోగా.. పాక్ మాత్రం లీగ్ స్టేజ్‌లోనే ఇంటిముఖం పట్టింది.
ఆ అక్కసునంతా ఇలా ఐపీఎల్‌పై చూపిస్తున్నాడని హఫీజ్‌ను విమర్శిస్తూ నెట్టింట ట్రోలింగ్ మొదలైంది.

## టీ20 వరల్డ్ కప్ 2022 సీన్ 2024లో రిపీట్..

# ఈసారి రివెంజ్ చూస్తామా?



టీ20 ప్రపంచ కప్‌లో మరోసారి పాత ప్రత్యర్థులు తలపడేందుకు సిద్ధమయ్యారు. గత ఎడిషన్ సెమీస్‌లో ఈ జట్లే ఢీకొట్టుకోగా.. ఇప్పుడు మళ్లీ ఎదురుపడటం గమనార్హం.
అది 2022.. సూపర్ - 12 స్టేజ్‌లో అగ్రస్థానంతో భారత్ సెమీస్‌కు చేరుకుంది. రెండు అడుగులు వేస్తే సుదీర్ఘంగా వేచి చూస్తున్న రెండో కప్ నిరీక్షణకు బ్రేక్ పడుతుందని అంతా భావించారు. కానీ, ఇంగ్లాండ్ రూపంలో అవాంతరం ఎదురైంది. ఏకపక్షంగా సాగిన పోరాటంలో ఇంగ్లిష్ జట్టు విజేతగా నిలిచింది.ఇప్పుడు 2024.. లీగ్ స్టేజ్‌లో భారత్‌కు తిరుగు లేదు. సూపర్ - 8లోనూ హవా మనదే. అగ్రస్థానంతో సెమీస్‌కు దూసుకొచ్చింది. ఒక్కసారిగా అభిమానుల ఆలోచనలు రెండేళ్లు వెనక్కి వెళ్లిపోయాయి. అప్పటి సీన్ మళ్లీ రిపీట్ అవుతుందా? భారత్ రివెంజ్ ప్లాన్ చేస్తుందా? ఇప్పుడు ఇదే చర్చ. ఎందుకంటే ఈసారి సెమీస్ ఇంగ్లాండ్‌తోనే!
టీ20 ప్రపంచ కప్ సూపర్-8 పోరు ముగిసింది. రెండు గ్రూప్‌ల నుంచి భారత్, అఫ్గానిస్థాన్, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్ సెమీస్‌కు చేరాయి. గురువారం రాత్రి జరగనున్న రెండో సెమీఫైనల్‌లో భారత్ - ఇంగ్లాండ్ తలపడతాయి. మామూలుగా అయితే ఇది స్టార్స్ వార్‌కి మించింది అని చెప్పాలి. అయితే రెండేళ్ల క్రితం మన జట్టుకు ఎదురైన పరాభవం దృష్ట్యా ఇది రివెంజ్. 2022లో సెమీస్‌లో మన మీద 10 వికెట్ల తేడాతో ఇంగ్లిష్ సేన ఘన విజయం సాధించింది. ఆ ఓటమిని మరచిపోవడం అంత ఈజీ కాదు అని మాజీలు ఇప్పటికీ అంటుంటారు. అయితే అంతకుమించిన రివెంజ్ తీర్చుకునే అవకాశం ఇప్పుడు భారత్‌కి వచ్చింది.

**దూసుకొచ్చిన ఇంగ్లాండ్**

ఈ పొట్టి కప్ లీగ్ స్టేజ్, సూపర్-8లో టీమ్‌ఇండియా పెద్దగా ఒత్తిడికి గురికాకుండానే నాకౌట్‌కు చేరింది. చిన్న టీమ్, పెద్ద టీమ్ అనే తేడా లేకుండా అద్భుతమైన ప్రదర్శనతో సెమీస్‌కి వచ్చింది. కానీ, ఇంగ్లాండ్ అలా కాదు. కష్టాలు పడి వచ్చిన ఆ టీమ్‌ను ఏమాత్రం తక్కువగా అంచనా వేయకూడదు. టీ20 ప్రపంచ కప్ ముందు వరకు ఇంగ్లాండ్ అలవోకగా సెమీస్‌కు వస్తుందని భావించారు. తీరా, టోర్నీ ప్రారంభమయ్యాక ఆ జట్టు పడిన కష్టాలు అన్నీఇన్నీ కావు. లీగ్ స్టేజ్‌ను దాటి సూపర్ 8కి రావడమే గొప్పగా పరిస్థితి మారిందంటే ఆ జట్టు ఆటగాళ్ల ప్రదర్శనను అర్థం చేసుకోవచ్చు. సూపర్-8కి వచ్చాక వాళ్ల బ్రాండ్ ఆటతీరును బయటకు తెచ్చారు. తొలుత ఆతిథ్య విండీస్‌ను అలవోకగా చిత్తు చేసింది. అప్పటివరకు ప్రత్యర్థులను హడలెత్తించిన వెస్టిండీస్ ఇంగ్లాండ్ ముందు పసికూనగా మారిపోయింది. ఇక దక్షిణాఫ్రికాతో స్వల్ప తేడాతో మాత్రమే ఇంగ్లిష్ టీమ్ ఓడింది. ఇక చివరి మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిస్తేనే సెమీస్ అవకాశాలు ఉంటాయని తెలిసిన ఇంగ్లాండ్ ఏమాత్రం బెరుకు చూపించలేదు. యూఎస్ఏపై అమాంతం విరుచుకుపడింది. అప్పటివరకు వరల్డ్ కప్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన అమెరికా బట్లర్ దూకుడుకు కుదేలైంది.

**భారత్‌కు వీరు.. ఇంగ్లాండ్‌లో వారు**

భారత జట్టులోని ప్రతి ఒక్కరూ తమకొచ్చిన అవకాశాలకు న్యాయం చేసేందుకు కష్టపడ్డారు. కెప్టెన్ రోహిత్ ఓపెనర్‌గా దూకుడుగా పరుగులు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఆసీస్‌పై కేవలం 41 బంతుల్లోనే 92 పరుగులు రాబట్టి.. ప్రత్యర్థులకు హెచ్చరికలు పంపాడు. ఎవరూ ఊహించని విధంగా వన్‌డౌన్‌లో వస్తూ రిషభ్ పంత్ అదరగొట్టేస్తుండగా.. నెంబర్ వన్ ర్యాంకర్ సూర్య ఆ ఘనత ఎందుకొచ్చిందో మరోసారి నిరూపిస్తున్నాడు. వరల్డ్ కప్ ముందు వరకు హార్దిక్ ఎందుకు? అన్నవారే.. ఇప్పుడు మన హార్దిక్ అంటున్నారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు.
అయితే విరాట్ కోహ్లి ప్రదర్శనే ఇబ్బంది పెడుతోంది. అంతర్జాతీయ టీ20ల్లో ఫస్ట్ డౌన్ ఇన్నాళ్లూ ఆడిన విరాట్ ఇప్పుడు ఓపెనర్‌గా వచ్చి దారుణంగా విఫలమవుతున్నాడు. అయితే కోహ్లి బ్యాటింగ్ ఆర్డర్ విషయంలో విమర్శలు వస్తున్నా మేనేజ్‌మెంట్ ఇంకా ఓపెనర్‌గానే పంపుతోంది. ఆస్ట్రేలియాతో మ్యాచులోనూ అతను విఫలమైన నేపథ్యంలో సెమీస్‌లో విరాట్ తిరిగి ఫస్ట్ డౌన్‌లోకి పంపిస్తారని వార్తలొస్తున్నాయి. అదే జరిగితే శివమ్ దూబె స్థానంలో యశస్వి జైస్వాల్ తుది జట్టులోకి రావొచ్చు.
జస్‌ప్రీత్ బుమ్రా గురించి ఎంత చెప్పినా సరిపోదు. పరుగులను నియంత్రిస్తూనే 11 వికెట్లు తీశాడు. ప్రతి మ్యాచ్‌లో తనకంటూ స్పెషల్ మార్క్‌ను చూపిస్తున్నాడు. కుల్‌దీప్, అర్ష్‌దీప్ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో మద్దతుగా నిలిచారు. భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ అర్ష్‌దీప్. ఇప్పటివరకు 15 వికెట్లు తీశాడు.
మరోసారి వీరంతా విజృంభిస్తే ఈసారి ఇంగ్లాండ్‌ను చిత్తు చేయడం పెద్ద కష్టమేం కాదు. కాకపోతే ఆ జట్టులో కెప్టెన్ జోస్ బట్లర్, ఫిల్ సాల్ట్, జానీ బెయిర్‌స్టో వంటి హిట్టర్లతో జాగ్రత్తగా ఉండాలని క్రికెట్ విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇక బౌలింగ్ కూడా జొర్డాన్, అదిల్ రషీద్, మొయిన్ అలీ, కరన్, ఆర్చర్‌తో బలంగానే ఉంది. అయినా, ఆసీస్‌పై చూపిన పోరాటం మరోసారి పునరావృతమైతే భారత్ ఫైనల్‌కు చేరడం సుసాధ్యమే.

## అంతర్జాతీయ క్రికెట్‌కు డేవిడ్ వార్నర్ గుడ్‌బై



ప్రముఖ ఆస్ట్రేలియన్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. ప్రముఖ ఆస్ట్రేలియన్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ అంతర్జాతీయ కెరీర్‌కు గుడ్‌బై చెప్పాడు. ఇప్పటికే టెస్టు, వన్డే క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన వార్నర్.. తాజాగా టీ20ల నుంచి కూడా వైదొలుగుతున్నట్లు ప్రకటించాడు. పొట్టి ప్రపంచకప్ టోర్నీ నుంచి ఆసీస్ నిష్క్రమించిన తరుణంలో డేవిడ్ రిటైర్మెంట్ ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ టీ20 ప్రపంచకప్ తన కెరీర్‌లో చివరిది కావొచ్చని డేవిడ్ గతంలోనే చెప్పాడు.
ఇప్పటి వరకు 110 అంతర్జాతీయ టీ20లు ఆడిన వార్నర్ ఒక శతకం, 28 అర్ధశతకాలతో 3277 పరుగులు సాధించాడు. 2019లో పాకిస్థాన్‌పై జరిగిన మ్యాచ్‌లో శతకం బాదాడు. మొత్తం మూడు ఫార్మాట్లలోనూ సెంచరీలు చేసిన మూడో ఆసీస్ ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. డేవిడ్ వార్నర్‌కు ఐపీఎల్ టోర్నీ మంచి పేరు తెచ్చిపెట్టింది. 2021లోనే టీ20 లీగ్స్‌లో 10,000 పరుగులు పూర్తి చేసుకున్న బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు.

## ఈ విజయం అతడికే అంకితం



పొట్టి కప్‌లో మరో సంచలనం నమోదైంది. తొలిసారి అఫ్గానిస్థాన్ సెమీస్‌కు వచ్చింది. సూపర్-8లోని గ్రూప్-1లో భారత్‌తోపాటు అఫ్గాన్ నాకౌట్‌కు చేరింది. టీ20 ప్రపంచకప్‌లో (20 2024) తొలిసారి సెమీస్‌కు చేరి అఫ్గానిస్థాన్ చరిత్ర సృష్టించింది. సూపర్-8 పోరులో ఆస్ట్రేలియాను ఓడించి.. కీలకమైన మ్యాచ్‌లో బంగ్లాను చిత్తు చేసి మరీ అఫ్గాన్ సెమీస్ బెర్తును ఖాయం చేసుకుంది. తమ విజయం వెనక చాలామంది కృషి ఉందని.. ఈ ఘనతను విండీస్ క్రికెట్ దిగ్గజం బ్రియాన్ లారాకు అంకితం చేస్తున్నట్లు అఫ్గాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ వ్యాఖ్యానించాడు.మేం సెమీఫైనల్స్‌కు చేరగలమని నమ్మకం ఉంచిన ఒకేఒక్కరు బ్రియాన్ లారా. మెగా టోర్నీకి ముందు ఓసారి అతడిని కలిసినప్పుడు.. మీ మాటలను వమ్ము చేయమని అప్పుడే చెప్పాం. వరల్డ్ కప్ వంటి మెగా సంగ్రామంలో సెమీస్‌కు చేరడం మా కల. ఇప్పటికి అది నెరవేరింది. న్యూజిలాండ్‌ను ఓడించడంతో మాపై నమ్మకం కలిగింది. మా జట్టు పట్ల గర్వంగా ఉన్నా. ఈ పిచ్ మీద 130 పరుగులు మంచి స్కోరు అని భావించా. కానీ బ్యాటింగ్‌లో 20 పరుగులు వెనకబడ్డాం. అయితే, 115 పరుగుల లక్ష్యాన్ని 12 ఓవర్లలో ఛేదించేందుకు వారు దూకుడుగా ఆడతారని తెలుసు. అదే మాకు అడ్వాంటేజ్‌గా మారింది. స్టంప్స్‌ను లక్ష్యంగా చేసుకుని బౌలింగ్ చేస్తే సత్ఫలితం ఉంటుందని ప్రణాళికలు సిద్ధం చేసుకుని బరిలోకి దిగాం. ప్లాన్స్‌ను సరిగ్గా అమలుచేశాం. వర్షం మన చేతుల్లో ఉండదు. వందశాతం విజయం కోసం శ్రమించి సక్సెస్ అయ్యాం అని రషీద్ తెలిపాడు. అంతర్జాతీయ టీ20ల్లో 4 వికెట్ల ప్రదర్శనను రషీద్ 9 సార్లు సాధించి షకిబ్ (8)ను అధిగమించాడు.

**గత కొన్నేళ్లుగా శ్రమిస్తున్నాం: నవీనుల్ హక్**

సెమీస్‌కు చేరడం చాలా ఆనందంగా ఉంది. గత కొన్నేళ్లుగా మేం చేస్తున్న కష్టానికి ప్రతిఫలం దక్కింది. పవర్ ప్లేలో వికెట్లు తీస్తే మ్యాచ్‌పై పట్టు సాధించేందుకు ఎక్కువ అవకాశం ఉంటుంది. ఇలాంటి పిచ్ మీద భారీ స్కోర్లు నమోదు కావడం చాలా కష్టం. లైన్ అండ్ లెంగ్త్‌తోపాటు వైవిధ్యంగా బంతులేస్తేనే వికెట్లు తీయడం ఈజీ అవుతుంది అని నవీనుల్ హక్ తెలిపాడు. కీలక సమయంలో నాలుగు వికెట్లు తీసిన అతడికే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

## పొట్టికప్‌లో విరాట్‌కు ఏమైంది..? మదనపడుతున్న మాజీలు, ఫ్యాన్స్

కింగ్ కోహ్లి తాజాగా ఆస్ట్రేలియాపై డకౌట్ కావడంతో అతడి ఫామ్‌పై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఓ చెత్త రికార్డును కూడా తన ఖాతాలో వేసుకొన్నాడు. సెమీస్‌కు ముందు అతడి ఫామ్ జట్టు యాజమాన్యంలో కూడా ఆందోళన పెంచుతోంది. తన శైలికి భిన్నంగా ఆడటానికి ప్రయత్నించి విరాట్ మరోసారి డకౌట్ కావడంతో అతడిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కెరీర్‌లో అతితక్కువసార్లు మాత్రమే పరుగులు చేయకుండా అతడు పెవిలియన్ చేరుకొన్నాడు. ఈ క్రమంలో అతడు బ్యాటింగ్‌ను గమనించిన సీనియర్లు ఓ లోపాన్ని గుర్తించారు. రానున్న కీలక మ్యాచుల్లో దానిని అతడు సరి చేసుకోవాలని సూచిస్తున్నారు. మరోవైపు ఓపెనింగ్ అతడికి కలిసిరావడం లేదని ఫ్యాన్స్ భావిస్తున్నారు. తిరిగి నెంబర్ 3 ప్లేస్‌లోకి వెళ్లాలని కోరుతున్నారు.

**ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో మూడుసార్లు..**

విరాట్ కోహ్లి తాజాగా ఆసీస్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా డకౌట్ అయి వెనుదిరిగాడు. అతడు విలువైన ఐదు బంతులను వృథా చేశాడన్న విమర్శలు చెలరేగాయి. కోహ్లి ఈ టోర్నీలో పరుగులు ఏమీ చేయకుండా పెవిలియన్‌కు చేరడం ఇది రెండోసారి కాగా.. గత ఎనిమిది ఇన్నింగ్స్‌లో మూడోసారి. ఇది అభిమానుల్లో ఆందోళన పెంచుతోంది. అంతకుముందు 107 టీ20 ఇన్నింగ్సుల్లో కేవలం నాలుగుసార్లు మాత్రమే డకౌట్ అయ్యాడు. ఈ గణంకాలు చూస్తే పొట్టి ఫార్మాట్‌లో కింగ్ కొంత ఇబ్బందిపడుతున్నట్లు కనిపిస్తోంది. తాజాగా ఆసీస్ మ్యాచ్‌లో హెజిల్ వుడ్ బౌలింగ్‌లో అనవసరమైన పుల్ షాట్‌కు యత్నించి వికెట్ చేజేతులా సమర్పించుకొన్నాడు. ఒకే పొట్టి ప్రపంచకప్‌లో రెండుసార్లు డకౌట్ అయిన ద్వితీయ భారత బ్యాటర్‌గా చెత్త రికార్డును సొంతం చేసుకొన్నాడు. ఈ రికార్డు సాధించిన తొలి ఆటగాడు మాజీ బౌలర్ ఆశీష్ నెహ్రా. ఈ టోర్నీలో విరాట్ స్కోర్లు 1, 4, 0, 24, 37, 0.

**అతడి ఆటలో అదే మిస్సయింది..**

మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ కోహ్లి ఆటతీరును తప్పుపట్టాడు. పిచ్‌పై అతడు కొంత సమయం గడిపితే కుదుటపడతాడని పేర్కొన్నాడు. అతడు బార్బడోస్‌లో ఆడినప్పుడు గమనించడం.. బాల్ బ్యాట్‌కు మధ్యభాగంలో కనెక్ట్ అయ్యింది. అలానే ఆంటిగ్వాలో కూడా. ఐపీఎల్‌లో ఓ టెక్నికల్ విషయాన్ని ఇక్కడ ప్రస్తావిస్తున్నారు. అతడు మైదానంలోకి దిగిన ప్రతిసారీ చాలా కుదురుగా ఆడాడు. ఇక్కడ మాత్రం అంత బ్యాలెన్స్‌గా లేదు అనిపిస్తోంది. అందుకే బంతి అతడిని బీట్ చేసిన ప్రతిసారీ స్టంప్స్ మీదకు వెళుతోంది, లేదా బ్యాట్‌కు సరైన స్థానంలో కనెక్ట్ కావడంలేదు.
అతడు ఔటైన షాట్లను చూడండి. ఆంటిగ్వాలో, బంగ్లాదేశ్‌పై ఆడిన మ్యాచ్‌ల్లో గమనించండి. అతడి బ్యాలెన్స్ సరిగ్గా లేదు. ఆ రెండుచోట్ల అతడు వికెట్ పోగొట్టుకొన్న తీరు చూస్తే ఇదే నిజమనిపిస్తుంది. అతడు బ్యాలెన్స్ సాధిస్తే ఇక ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అతడు ఎంత ఎక్కువసేపు పిచ్‌పై గడిపితే అంత ఆత్మవిశ్వాసం పెరుగుతుంది అని ఓ ఆంగ్ల స్పోర్ట్స్ ఛానల్‌లో గావస్కర్ పేర్కొన్నాడు. బంగ్లాదేశ్ మ్యాచ్‌లో కుదురుకుంటున్నట్లు కనిపించినా.. తన్జీమ్ హసన్ షకీబ్ వేసిన బంతిని ఆడటానికి ప్రయత్నించి విరాట్ వికెట్ పోగొట్టుకొన్నాడు. ఆ బంతిని ఇన్‌సైడ్ ఔట్ షాట్ కొట్టాలనుకున్నాడా ఏంటీ..?



అని గావస్కర్ ప్రశ్నించాడు.

**ఓపెనింగ్ వద్దంటున్న నెటిజన్స్..**

విరాట్ కోహ్లి పొట్టి ప్రపంచకప్‌లో వరుసగా స్వల్ప స్కోర్లు చేస్తుండటంతో ఫ్యాన్స్ కూడా అప్‌సెట్ అయ్యారు. అతడిని ఓపెనింగ్‌కు కాకుండా 3వ స్థానంలోనే బ్యాటింగ్‌కు పంపాలని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. దీనిపై ఇప్పుడు ఇంటర్నెట్‌లో పలు మీమ్స్ వైరల్‌గా మారాయి.

### తాలిబన్లను మెప్పించి.. తలరాతకు ఎదురీది..

# ఆఫ్ఘాన్ క్రికెట్ ప్రయాణం..!



అఫ్గాన్‌లో క్రికెట్ అంటే కష్టమే. కానీ, తాలిబన్ల నుంచి గ్రీన్‌సిగ్నల్ పొందారు. మెల్లగా ఒక్కోమెట్టూ ఎక్కుతూ వచ్చారు. ఇప్పుడు ఏకంగా భారీ జట్లకు షాకిచ్చి టీ20 ప్రపంచకప్ సెమీస్‌కు చేరారు. వారి క్రికెట్ ప్రయాణంలో ఎన్నో ఆసక్తికర ఘటనలు ఉన్నాయి. క్రికెట్ అంటే శరణార్థి శిబిరాల గుడారాల వద్ద ఆడుకొనే ఆటగా వారికి పరిచయమైంది.. మెల్లగా అది వారి మనసు దోచుకొంది. తిరిగి స్వదేశానికి వెళ్లే సమయంలో దానిని కూడా తమతో తీసుకెళ్లారు. అక్కడి మతఛాందస పాలకులను ఒప్పించారు.. పట్టుదలగా ప్రతి ఒక్కటి నేర్చుకొన్నారు.. తరాలు మారే కొద్దీ అక్కడి ఆట తలరాత మారిపోయింది. క్రికెట్ ()లో చిన్న చేపగా భావించిన అఫ్గాన్ జట్టు అనూహ్యంగా పెరిగి పెద్దదై సొరచేపగా మారి.. అగ్రశ్రేణి జట్ల విజయావకాశాలను తినేస్తోంది. ఈ పొట్టి ప్రపంచకప్‌లో ఆసీస్, న్యూజిలాండ్ వంటి మెగా జట్లను ఓడించింది. ఇప్పుడు బంగ్లాదేశ్‌ను మట్టికరిపించి ఆత్మవిశ్వాసంతో సెమీస్‌లోకి అడుగుపెట్టింది. తన విజయాలేవీ అదృష్టంతో వచ్చినవి కాదని నిరూపించింది.

**తాలిబన్లనే మెప్పించి ఒప్పించి..**

1980ల్లో సోవియట్ ఆక్రమణతో అందమైన అఫ్గానిస్థాన్ ఛిన్నాభిన్నమైంది. లక్షల మంది ప్రజలు పొరుగునున్న పాకిస్థాన్‌కు పారిపోయి పెషావర్ వంటి నగర శివార్లలో శరణార్థి శిబిరాల్లో తలదాచుకొన్నారు. అక్కడ వారికి క్రికెట్ () పరిచయం అయింది. యుద్ధం ముగిశాక తాలిబన్ల పాలన మొదలైంది. శరణార్థి శిబిరాల్లో ఉన్నవారు ఆ ఆటను కూడా తమతోపాటు అఫ్గానిస్థాన్‌కు తీసుకెళ్లారు. 1995లో క్రికెట్ బోర్డును ఏర్పాటు చేశారు. తొలుత మిగిలిన ఆటల వలే దీనిపై తాలిబన్లు నిషేధం విధించారు. కానీ, కొన్నాళ్లకు ప్రజల్లో దీనికి ఉన్న ఆదరణ.. అభ్యంతరకరం కాని వస్త్రధారణ ఉండటంతో నిషేధం తొలగించారు. 2001లో తొలిసారి జాతీయ జట్టును తయారు చేశారు. నాటి నుంచి అక్కడ క్రికెట్‌పై ప్రేమ పెరుగుతోందే తప్ప తగ్గలేదు. 2009లో వన్డే హోదా, 2013లో ఐసీసీ అసోసియేట్ సభ్యత్వం, 2017లో టెస్ట్ హోదా లభించాయి. వాస్తవానికి 2019లో తాలిబన్లు తిరిగి రెండోసారి అధికారంలోకి వచ్చే నాటికి ఈ జట్టు అఫ్గాన్ రిపబ్లిక్ గుర్తు, జాతీయ గీతంతో అంతర్జాతీయ క్రికెట్ ఆడేది. దేశంలో తిరుగుబాటు తర్వాత పరిస్థితి మారింది. కానీ, ఈ జట్టు పాత జెండా, జాతీయ గీతంతోనే అంతర్జాతీయ మ్యాచ్ ( )లు ఆడేందుకు తాలిబన్లు అనుమతించారు. తమ జట్టులో ప్రతిభను గమనించి వారు గతేడాది 1.2 మిలియన్ డాలర్ల నగదు సమకూర్చడం విశేషం.
ఇప్పుడు అఫ్గాన్‌లోని 34 ప్రావిన్సుల్లో 5 వేల క్రికెట్ క్లబ్బులున్నాయి. ఒక్క ఖోస్ట్‌లోనే 110 జట్లు తయారయ్యాయి. ఏటా జూన్-అక్టోబర్ వరకు క్లబ్ క్రికెట్ జరుగుతుంది. ఆ తర్వాత గ్రేడ్-2 ఆటకు సెలక్షన్, జనవరి సీజన్‌లో గ్రేడ్-1కు ఎంపికలు ఉంటాయి. మెల్లగా దేశీయంగా శిక్షణ సౌకర్యాలను సమకూర్చుకొంటున్నాయి. అఫ్గానీలు మిగిలిన ఫార్మాట్ల కంటే టీ20నే అత్యధికంగా ఆడతారు. ఆటలోనే ఆనందం వెతుక్కొన్న అఫ్గానీలు..అఫ్గానిస్థాన్ క్రికెటర్లలో నేర్చుకోవాలనే తపన చాలా ఎక్కువగా ఉంటుందని గతంలో కోచ్‌లుగా పనిచేసిన వారు వెల్లడించారు. మైదానంలో 30 నిమిషాలు పరిగెత్తమంటే.. వారు కనీసం గంట సేపు రన్నింగ్ చేస్తారని ఆ జట్టు మాజీ కోచ్ లాల్‌చంద్ రాజ్‌పుత్ ఓ సందర్భంలో గుర్తు చేసుకొన్నారు. శిక్షణ విషయంలో వారు అస్సలు వెనక్కి తగ్గరని పేర్కొన్నాడు. యుద్ధం తీవ్ర స్థాయిలో ఉన్న రోజుల్లో కొన్ని సందర్భాల్లో ఆటగాళ్లు తమ ఆత్మీయుల అంత్యక్రియలకు వెళ్లి కూడా శిక్షణకు వచ్చేవారని అసిస్టెంట్ కోచ్ రయిస్ అహ్మద్‌జాయ్ పేర్కొన్నాడు. జట్టుకు నిధుల కొరత ఉన్నా ఎలాంటి వంకలు పెట్టరు. 2006లో ఇంగ్లాండ్‌లో తొలిసారి ఆరు కౌంటీ మ్యాచ్‌ల్లో విజయం సాధించి జట్టు స్వదేశానికి వస్తే రిసీవ్ చేసుకోవడానికి కూడా ఎవరూ రాలేదు. చాలా మంది ఆటగాళ్ల వద్ద ట్యాక్సీకి డబ్బులు లేకపోవడంతో ఎయిర్ పోర్టు నుంచి ఇళ్లకు నడుచుకొంటూ వెళ్లారంటే వారి కమిట్‌మెంట్ అర్థం చేసుకోవచ్చు.

**ఆవేశం తగ్గించుకొని..**

2001లో జాతీయ జట్టు ఏర్పాటు నాటి నుంచి అఫ్గానిస్థాన్‌లో మంచి బౌలర్లు ఉన్నారు. ప్రత్యర్థులను వీరు ముప్పుతిప్పలు పెట్టేవారు. వారి బ్యాటర్లు కేవలం హార్డ్ హిట్టింగ్‌ను మాత్రమే నమ్మేవారు.. దీంతో బ్యాటింగ్ ఆర్డర్ నిలకడ లోపించింది. 2015లో తొలిసారి ప్రపంచకప్ ( 20 )కు అర్హత సాధించిన ఆ జట్టు కేవలం స్కాట్లాండ్‌పై విజయంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత ప్రపంచకప్‌లో అసలు విజయమే లేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో బ్యాటింగ్ అంటే బౌండరీలు కొట్టడం ఒక్కటే కాదు.. భాగస్వామ్యాలు నిర్మించడం, సింగిల్స్, డబుల్స్ సాధిస్తూ స్ట్రైక్‌ను రొటేట్ చేయడాన్ని మెరుగుపర్చుకొన్నారు.

## నితీశ్ వచ్చేశాడు



దిల్లీ: ఐపీఎల్‌లో అదరగొట్టిన తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్‌రెడ్డి టీమ్‌ఇండియా తలుపు తట్టాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆల్‌రౌండ్ ఆటతో మెరిసిన నితీశ్.. భారత టీ20 జట్టులో చోటు సంపాదించాడు. అయిదు మ్యాచ్‌ల సిరీస్ కోసం జింబాబ్వేలో పర్యటించనున్న భారత జట్టుకు నితీశ్ ఎంపికయ్యాడు. సోమవారం 15 మంది ఆటగాళ్లతో జట్టును ఎంపిక చేసిన బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ.. ఓపెనర్ శుభ్‌మన్ గిల్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించింది. టీ20 ప్రపంచకప్ జట్టులో స్థానం చేజారిన గిల్‌కు ఇప్పుడు భారత్‌కు సారథ్యం వహించే అవకాశం లభించింది. ఐపీఎల్‌లో సత్తాచాటిన రియాన్ పరాగ్, అభిషేక్‌శర్మ ప్రతిభకు గుర్తింపుగా టీమ్‌ఇండియాకు ఎంపికయ్యారు. అస్సాం రాష్ట్రం, ఈశాన్య భారత్ నుంచి జాతీయ జట్టులో చోటు దక్కించుకున్న తొలి ఆటగాడిగా పరాగ్ ఘనత సాధించాడు. టీ20 ప్రపంచకప్‌లో ఆడుతున్న వారిలో శాంసన్ మినహా ఎవరినీ ఎంపిక చేయలేదు. జులై 6న భారత్, జింబాబ్వే మధ్య తొలి టీ20 జరుగుతుంది.

**భారత టీ20 జట్టు:**

గిల్ (కెప్టెన్), జైశ్వాల్, రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్‌శర్మ, రింకూ సింగ్, శాంసన్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), నితీశ్‌కుమార్‌రెడ్డి, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్, ముకేశ్ కుమార్, తుషార్ దేశ్‌పాండే

# కాస్టింగ్ కాల్ అనౌన్స్ చేసిన విజయ్ దేవరకొండ



హీరో విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్, ప్రెస్టీజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ కాంబోలో క్రేజీ ప్రాజెక్ట్ వీడీ 14 ఇటీవలే అనౌన్స్ అయ్యింది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కనుంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. వీడీ 14 నుంచి కాస్టింగ్ కాల్ ప్రకటన చేశారు. ఔత్సాహిక నటీనటులను ఎంపిక చేసి వీడీ 14లో నటించే అవకాశం కల్పించనున్నారు. తిరుపతి, అనంతపురం, కడప, కర్నూల్ లో జూలై 1వ తేదీ నుంచి జూలై 9వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆడిషన్స్ జరగనున్నాయి. ఈ సినిమా షూటింగ్ మొత్తం రాయలసీమలోనే జరగనుంది. నటనలో ప్రతిభ గల కొత్త టాలెంట్‌కు ఇది గొప్ప అవకాశం అని చెప్పుకోవచ్చు. ఒక వీరుడి పోరాటాన్ని చూపిస్తూ 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1978 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు రాహుల్ సంకృత్యన్. 'డియర్ కామ్రేడ్', 'ఖుషి' వంటి సక్సెస్ ఫుల్ సినిమాల తర్వాత మైత్రీ మూవీ మేకర్స్, విజయ్ కలిసి చేస్తున్న మూడో చిత్రమిది. 'టాక్సీవాలా' లాంటి సూపర్ హిట్ తర్వాత విజయ్ దేవరకొండ, రాహుల్ సంకృత్యన్ ఈ సినిమాతో మరోసారి కలిసి పనిచేస్తున్నారు.

### ఆగస్ట్ 15న
## "35-చిన్న కథ కాదు"

60 ఇయర్స్ సక్సెస్ ఫుల్ లెగసీ గల సురేష్ ప్రొడక్షన్స్, 2 ఇయర్స్ లాంగ్ గ్యాప్ తర్వాత వారి కొత్త చిత్రం క్లీన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన న్యూ ఏజ్ ఫ్యామిలీ డ్రామాతో వస్తోంది. సురేష్ ప్రొడక్షన్స్‌తో పాటు ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్ లో రూపొందిన ఈ మూవీలో నివేతా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమని రైటర్, డైరెక్టర్. ఈ మూవీకి "35 – చిన్న కథ కాదు" అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. ప్లజెంట్ గా డిజైన్ చేసిన పోస్టర్ ద్వారా మేకర్స్ టైటిల్ ని





రివిల్ చేశారు. గుడి మెట్లపై కూర్చున్న ఫ్యామిలీని ప్రజెంట్ చేస్తూ క్యారికేచర్‌గా దీన్ని రూపొందించారు. థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా క్లీన్ ఎంటర్ టైన్ మెంట్ తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ సినిమా సిద్ధమైంది. బ్లాక్ బస్టర్ హిట్ కొట్టడం ఖాయమని మేకర్స్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు.

# లంచగొండులపై సేనాపతి స్వైర విహారం
# 'భారతీయుడు 2'



యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. జీరో టాలరెన్స్ ట్యాగ్ లైన్. 'భారతీయుడు 2' మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జూలై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. చిత్ర యూనిట్ ప్రమోషనల్ ప్లానింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలో 'భారతీయుడు 2' ట్రైలర్‌ను తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల చేశారు.. ట్రైలర్‌ను గమనిస్తే... 'ఊరారా ఇది.. చదువుకు తగ్గ జాబ్ లేదు.. జాబ్‌కు తగ్గ జీతం లేదు..కట్టిన ట్యాక్స్ తగ్గినట్లు సౌకర్యాలు లేవు..దొంగలించేవాడు దొంగలిస్తూనే ఉన్నాడు, తప్పు చేస్తున్నవాడు తప్పు చేస్తూనే ఉంటాడు" అని ఓ మహిళ తన ఆవేదనను వ్యక్తం చేస్తుంది.

మరో వైపు హీరో సిద్ధార్థ్ 'మనం ఒక్కొక్కరినీ తప్పు పడుతూనే ఉంటాం. సిస్టమ్ సరిగా లేదు. సరి చేయాలని నోటికొచ్చినట్లు మాట్లాడుతుంటాం. కానీ దాన్ని సరి చేయటానికి కొంచెం కూడా ప్రయత్నించటం లేదు' తన బాధను వ్యక్తం చేస్తాడు. కొంత మంది యువత రోడ్ల పైకి వచ్చి పోరాటం చేస్తుంటే పోలీసులు వారిపై కాల్పులు జరుపుతారు. మనం మొరిగే కుక్కలం మాత్రమే.. అందుకే అరుస్తున్నా అని అందులో ఓ యువకుడు తన ఆక్రోశాన్ని వెల్లగక్కుతాడు. ఇలా దేశమంతా అల్లర్లతో అట్టుడికి పోతుంటుంది. ఆ సమయంలో వీరందరినీ చీల్చి చెండాడే ఓ వేట కుక్క రావాలి అని సిద్ధార్థ్ అంటాడు. అలా ఎవరుంటార్రా అని ప్రియా భవానీ శంకర్ అంటే ఉండేవారు అని సిద్ధార్థ్ సమాధానం చెబుతాడు. ఆయనే మళ్లీ రావాలి. ఓ తప్పు చేస్తే దాన్నుంచి తప్పించుకోలేమనే భయం రావాలి అంటూ సిద్ధార్థ్ చెబుతాడు. అప్పుడు సేనాపతి (కమల్ హాసన్)ని చూపించారు. పార్ట్ వన్ భారతీయుడులో ఆయనేం చేశాడనే దాన్ని సింపుల్‌గా చూపించారు. సేనాపతి తనొక ఫ్రీడమ్ ఫైటర్‌గా తన గురించి చెబుతూ ఇది రెండో స్వాతంత్ర్య పోరాటం. గాంధీజీ మార్గంలో మీరు.. నేతాజీ మార్గంలో నేను అనే పవర్‌ఫుల్, ఎమోషనల్ డైలాగ్స్ 'భారతీయుడు 2' ట్రైలర్‌లో ఉన్నాయి. ఇక ట్రైలర్‌లో సేనాపతి పాత్రలో కమల్ హాసన్ యాక్షన్ సన్నివేశాలు, వాటిని అత్యద్భుతంగా తెరకెక్కించిన శంకర్ మేకింగ్ స్టైల్ నెక్స్ట్ రేంజ్‌లో ఉన్నాయి. సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అనే ఆసక్తిని ట్రైలర్ రేకెత్తిస్తోంది. 'భారతీయుడు 2' ట్రైలర్‌లో సేనాపతి పాత్రతో పాటు డిఫరెంట్ లుక్స్‌లో కమల్ హాసన్ తనదైన అభినయాన్ని ప్రదర్శించారు. ఇక మర్మకళతో విలన్స్ భరతం పట్టడాన్ని కూడా ఈ సినిమాలో మరింత విస్తృతంగా చూపించినట్లు స్పష్టమవుతుంది. రవివర్మన్ సినిమాటోగ్రఫీ, అనిరుద్ సంగీతం, నేపథ్య సంగీతం సన్నివేశాలను మరో లెవల్‌లో ఆవిష్కరించాయి. దీంతో సేనాపతిగా మరోసారి కమల్ హాసన్ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయబోతున్నారంటూ ట్రైలర్ చూస్తుంటేనే అర్థమవుతుంది.

## అల్లు శిరీష్ "బడ్డీ" ట్రైలర్ లాంఛ్

అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ "బడ్డీ". గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా తెరకెక్కింది. జూలై 26న "బడ్డీ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో అల్లు శిరీష్ మాట్లాడుతూ – లాస్ట్ ఇయర్ బడ్డీ పోస్టర్ రిలీజైనప్పుడు మళ్లీ రీమేక్ సినిమా చేస్తున్నావా అని అడిగారు. ఓటీటీలో ఇలాంటి సినిమా ఉందని చెప్పారు. నేను వారికి ఎన్ని చెప్పినా అనేది అనుకుంటారు అని వదిలేశా. బడ్డీ



విషయంలో నాకు కూడా కొంచెం డౌట్ ఉండేది. టెడ్డీ బేర్ తో అడ్వెంచర్ యాక్షన్ మూవీ, ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారు అనుకున్నా. కానీ ఇవాళ బడ్డీ ట్రైలర్ చూశాక నాకు చాలా కాన్ఫిడెన్స్ వచ్చింది. కొత్త తరహా సినిమా ఎప్పుడు వచ్చినా మన ప్రేక్షకులు రిసీవ్ చేసుకుంటారు. ఇది రెగ్యులర్ టైప్ మూవీ కాదు. కొత్తగా ఉంటుంది. శామ్ గారి 100 అనే సినిమా చూసి చాలా బాగా చేశాడే అనుకున్నా. అలాగే శామ్ గారి ట్రిగ్గర్ ట్రైలర్ చూసి ఇంప్రెస్ అయ్యాను. రొమాంటిక్ హీరో ఇమేజ్ ఉన్న అథర్వాతో యాక్షన్ మూవీ చేశాడు అనుకున్నా.

## 'ఎస్ బాస్' టీమ్.. షూటింగ్ పూర్తి

ప్రముఖ నిర్మాత, విద్యావేత్త, కె.ఎల్.యూనివర్సిటీ చైర్మన్ కోనేరు సత్యనారాయణ సినీ రంగంలోనూ రాణిస్తున్నారు. కె స్టూడియోస్ బ్యానర్‌పై 'రాక్షసుడు', 'ఖిలాడి' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను నిర్మించిన ఆయన ఇప్పుడు తన తదుపరి చిత్రం 'ఎస్ బాస్'ను రూపొందిస్తున్నారు. కాంచన కోనేరు సమర్పణలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. మిస్టరీ థ్రిల్లర్ 'సెవన్' తర్వాత డైనమిక్ యాక్టర్ హవీష్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. 'నువ్విలా' చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన హవీష్, 'రామ్ లీల', 'జీనియస్' వంటి చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించిన సంగతి తెలిసిందే. 'భాగమతి' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు అశోక్ 'ఎస్ బాస్' చిత్రాన్ని తెరకెక్కించారు. ఇది పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లా అన్నీ అంశాలతో రూపొందుతోంది. మంగళవారం హవీష్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఎస్ బాస్ చిత్రం నుంచి హవీష్ స్టైలిష్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. సినిమా షూటింగ్ పూర్తయ్యింది. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కతోన్న 'ఎస్ బాస్' చిత్రంలో ఎంటర్‌టైన్‌మెంట్ ప్రధానంగా ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. ప్రముఖ రచయిత ఆకుల శివ ఈ చిత్రాన్ని కథ, మాటలను అందించారు. సీనియర్ స్టార్ కమెడియన్ బ్రహ్మానందం ఈ చిత్రంలో కీలక పాత్రను పోషించారు.



## 'ఆయ్' గ్రాండ్ రిలీజ్

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15న ప్రెస్టీజియస్ బ్యానర్ జీఎ2 పిక్చర్స్, బన్నీవాస్, విద్యా కొప్పినీడి, నార్నే నితిన్, అంజి కె.మణిపుత్ర కాంబినేషన్‌లో రూపొందుతోన్న ఫన్ ఎంటర్‌టైనర్ 'ఆయ్' గ్రాండ్ రిలీజ్ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్టాత్మక సంస్థ జీఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న చిత్రం 'ఆయ్'. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కె.మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. టాలెంటెడ్ యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. డిఫరెంట్ ప్రమోషనల్ కంటెంట్‌తో ఈ సినిమా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'ఆయ్' సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పాటలు సూపర్బ్ రెస్పాన్సను రాబట్టుకున్నాయి. సోషల్ మీడియాలో రీల్స్, షార్ట్స్ రూపంలో తెగ వైరల్ అయ్యాయి. దీంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ ఫన్ ఎంటర్‌టైనర్ ఆయ్ సినిమాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15న విడుదల చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ గ్రాండ్ రిలీజ్ కానుంది.



## ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి




విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్. నందమూరి. తారకరామారావుగారి పేరిట సినిమా రంగంలో అన్ని విభాగాలలో ప్రఖ్యాతి గాంచిన సినీ నటి నటులకు "కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్" 2024, హైదరాబాద్‌లోని హెూటల్ "దసపల్లా"లో నందు అవార్డుల ప్రధానోత్సవం అతిరథమ హారథుల సమక్షంలో జరుగును. "కళావేదిక" (ఆర్.వి..రమణ మూర్తి గారు), "రాఘవి మీడియా" ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహింపబడును. ఈ సందర్భంగా వేడుకకు విశిష్ట అతిథిగా రావాలన్న మా ఆహ్వానాన్ని మన్నించి అంగీకరించినందుకు తెలంగాణ రాష్ట్రా రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీశాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఎన్టీఆర్‌గారి మీద ఉన్న అభిమానంతోనే ఆయన ఈ కార్యక్రమానికి రావడానికి ఒప్పుకున్నారు. కావున ఈ నెల 29 న సినీ ప్రముఖులు, ఎన్టిఆర్ అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందింగా విన్నపం.

## షణ్ముఖి షూటింగ్ పూర్తి

వైవిధ్యమైన చిత్రాలకు, విభిన్నమైన కథలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తుంటారు. ఆ కోవలోనే రూపొందు తున్న డివోషనల్ థ్రిల్లర్ చిత్రం షణ్ముఖ. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల జరిగిన చివరి షెడ్యూల్‌తో ఈ చిత్రం షూటింగ్‌ను పూర్తిచేసుకుంది. ఈ సందర్భంగా దర్శకుడు మట్లాడుతూ ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొం దుతున్న డివోష నల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. ఇటీవల హైదరాబాద్‌లో ఈ చిత్రం కోసం ఎంతో రిచ్‌గా వేసిన ఓ సెట్‌లో చివరి షెడ్యూల్‌ను పూర్తిచేసాం. కేజీఎఫ్, సలార్ చిత్రాలకు తన సంగీతంతో ప్రాణం పోసిన రవి బసూర్ ఈ చిత్రానికి స్టనింగ్ మ్యూజిక్‌ను అందిస్తున్నారు. ప్రస్తుతం అత్యున్నత సాం కేతిక నిపుణులతో నిర్మాణనంతర పనులు మొదలుకానున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ విష యంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఓ వండర్‌ఫుల్ మూవీని ప్రేక్షకుల ముందుకు



## థీమ్ ఆఫ్ కల్కి లిరికల్ వీడియో



భారీ అంచనాల మధ్య మరో రెండు రోజుల్లో కల్కి 2898 ఏడీ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాపై విపరీతమైన బజ్ ఏర్పడింది. దానికి తోడు... ప్రమోషన్ కంటెంట్‌తో చిత్రబృందం ఆ అంచనాల్ని ఎప్పటికప్పుడు రెట్టింపు చేస్తోంది. తాజాగా థీమ్ ఆఫ్ కల్కి లిరికల్ డియోని విడుదల చేశారు. సం తోష్ నారాయణ్ స్వర పరచిన ఈ గీతాన్ని కాలభైరవ రాగ యుక్తంగా, భావోద్వేగంగా ఆలపిం చారు. ఆస్కార్ విజేత చంద్రబోస్ తన అద్భుతమైన సాహిత్యాన్ని అందించారు. కల్కి 2898 ఏడ చిత్ర సారాంశం, పాత్రల తాలుకూ నేపథ్యం, వాటి సంఘర్షణ ఇవన్నీ... చంద్రబోస్ తన సాహిత్యంలో పొందుపరిచిన విధానం శ్రోతలను అబ్బుర పరుస్తోంది. ఇటీవల ఈ పాటని మధురలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే.

## చీరకట్టు... ముక్కుపుడక



మంచు మనోజ్‌తో కలిసి ఝుమ్మంది నాదం సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచ యం అయిన ముద్దుగుమ్మ తాప్సి. టాలీవుడ్ లో కెరీర్ ఆరంభించిన ఈ అమ్మడు ప్రస్తుతం బాలీవుడ్‌లో మోస్ట్ బిజీ హీరోయిన్‌గా వరుస సినిమాలు చేస్తున్న విషయం తెల్సిందే. బాలీవుడ్ సూపర్ స్టార్, బాద్ షా షారుఖ్ ఖాన్ తో కలిసి ఈ అమ్మడు చేసిన సినిమా డుంకీ మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో కమర్షియల్‌గా ఈ అమ్మడు మరింత బిజీగా సినిమాలు చేయబోతుంది. ఇంతకు ముందు లేడీ ఓరియం టెడ్ సినిమాలు మాత్రమే చేసిన ఈ అమ్మడు ఇప్పుడు అన్ని సినిమాలు చేస్తుంది. సోషల్ మీడియాలో ఈ అమ్మడి అందాల ఆర బోత ఫోటోలు రెగ్యులర్‌గా వైరల్ అవ్వడం మనం చూస్తూనే ఉం టాం. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన చీర కట్టు ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సాధార ణంగా చీర కట్టు లో నడుము నాభి అందం చూపిస్తే వైరల్ అవు తాయి. ఈ ఫోటోల్లో పెద్దగా స్కిన్ షో చేయ కున్నా కూడా భలే ఉందే అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ముక్కు పుడక పెట్టు కుని, చీర కట్టుకుని ఈ అమ్మడు కెమెరాకి ఇచ్చిన ఫోజులు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-